ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 11 పేజీలు: 12 వెల: 6.50

హైడ్రోజన్ రైలు ట్రయల్ రన్‌కు సిద్ధం

మహారాష్ట్రలో పెరిగిన జిబిఎస్ వైరస్ కేసులు

9లో

# వాట్సాప్ సేవలు సక్సెస్

## ● త్వరలో 500 చేసే అవకాశం ● అన్ని ప్రభుత్వ సేవలు ఇక వాట్సాప్‌లోనే ● కేవలం వారం రోజుల్లో 2,64,555 లావాదేవీలు ● అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, సమస్యల గురించి అధికారులు, సిబ్బంది ఓపిగ్గా వినాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సచివాలయంలో ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులతో సిఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో తొలి, మలి దశలుగా సమీక్షలు జరిగాయి, పబ్లిక్ పెర్‌సెప్షన్‌పై సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపైన సిఎం స్పందిస్తూ ప్రభుత్వంలో కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో ప్రవర్తించే తీరు వల్ల చెడ్డ పేరు వస్తోందన్నారు. పింఛన్ల పంపిణీకి మనం రెండు రోజులు సమయం పెట్టుకున్నామని, అయితే పింఛన్ల పంపిణీలో కొంతమంది లబ్ధిదారులతో దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటి ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని, దీనివల్ల మనం మంచి చేస్తున్నా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశముందన్నారు. ముందు మన ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. మనందరం ప్రజలకు జావాబుదారీ అనేది గుర్తుంచుకోవాలని తెలిపారు.

మనం ప్రజలకు సేవ చేయడానికున్నామనే భావన మనలో ఉన్నప్పుడు ప్రజలతో మనం ప్రవర్తించే తీరు ఒకలా ఉంటుందని, అలా కాకుండా ఇక్కడ నాదే పెత్తనం అనే ధోరణితో ఉంటే మన ప్రవర్తన, సమస్యల పరిష్కరించే తీరే భిన్నంగా ఉంటుందన్నారు. మన వద్దకు వచ్చిన వారు తెచ్చిన సమస్యల్లో కొన్ని మనం పరిష్కరించేవి ఉంటాయి, కొన్ని మనం పరిష్కరించలేనివి కూడా ఉంటాయి, అయితే వాటిన్నిటికంటే ముందు ముందు ప్రజలు మన వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, వారి సమస్యలను ఓపిగ్గా వినడం ప్రధానమన్నారు. అధికారుల పనితీరు అంచనా వేయడంలో వారి ప్రవర్తన కూడా చాలా కీలకంగా ఉంటుందని, దీన్ని గుర్తుంచుకుని అందరూ పనిచేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజల్లో ఉన్న సంతృప్తిని మదింపు వేయడానికి ఒక వినూత్న పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో బిగ్ డేటా వచ్చాక ఏ ఫంక్షనరీ ఏ విధంగా పని చేస్తున్నారని, లోపాలు ఎక్కడున్నాయనేది మనకు ఒక అంచనా వస్తుందన్నారు. మనందరం ప్రజలకు జవాబుదారి అనేది గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా, ప్రభుత్వ సేవలన్నీ కూడా వాట్సాప్‌లోనే అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ దిశగా అన్ని శాఖలు తమ బ్యాక్ ఎండ్ మెకానిజం సమర్థవంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

మంత్రులు, కార్యదర్శుల సదస్సులో వాట్సాప్ గవర్నెన్స్‌పై ఇచ్చిన ప్రజెంటేషన్‌పైన సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు మార్గదర్శకాలు చేశారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం ఇస్తున్న సేవల సంఖ్య పెంచాలన్నారు. ప్రస్తుతం 161 సేవలిస్తున్నామని, రాబోయే 45 రోజుల్లో 500 సేవలు కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని, అలాగే రాబోయే మూడు లేదా ఆరు నెలల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని >>2



# భారత్‌లో ఇక ఎఐ విప్లవం

## డిజిటల్ రంగంలో మరింత ముందడుగు

### ఎఐతో కొలువుల నష్టం అపోహ మాత్రమే
### నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ
### ప్యారిస్ ఎఐ సదస్సులో ప్రధాని మోడీ

**ప్యారిస్, ఫిబ్రవరి 11:** మానవాళి నిత్యజీవితంలో ఇపుడు కృత్రిమమేధ (ఎఐ) కీలకభూమిక పోషిస్తోందని ఎఐతో ఉన్న ప్రయోజనాలు అనేకమని, గ్లోబల్‌సౌత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింతగాప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రధానిమోడీ అన్నారు. ప్యారిస్‌లో జరిగిన కృత్రిమమేధ అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. అయితే ఎఐ ద్వారా కొలువుల నష్టం ఎక్కువ ఉన్నదన్న ఆరోపణలపైనా ఆయన స్పందిస్తూ ఈ సమస్యకు కూడా సత్వర పరిష్కారాలుచూపించాలని అన్నారు. మన వనరులను ఏకీకృతంచేసి ప్రతిభ, అభివృద్ధి, ఓపెన్‌సోర్స్ వ్యవస్థలను మరింత ప్రోత్సహించి నమ్మకం, పారదర్శకతను పెంపొందించాలని, నాణ్యతా ప్రమాణాలతో డేటా బేస్‌లను ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. అలాగేభద్రత, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్‌లను సమూలంగా కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రపంచదేశాలు ఈదిశగా ముమ్మర కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. కృత్రిమమేధతో మిలియన్లకొద్దీ జనాభా జీవనశైలిని ఎలా మార్చగలమో అన్న విధానాలతో ముందుకుపోవాలని, ప్రత్యేకించి హెల్త్‌కేర్, విద్య, వ్యవసాయం, సైన్స్ రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం మరింతపెరగాలన్నారు. దీనివల్ల సుస్థిర లక్ష్యాల సాధనకు మరింత సులువవుతుందని మోడీ అన్నారు.

మానవాళికి సాంకేతికత మరింత ప్రభావవంతంగాను, వినియోగించేదిగా ఉండాలని స్థానిక వాతావరణానికి అనుగుణంగా సాంకేతికత అభివృద్ధిచెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇపుడు ఎఐద్వారా కొలువలకు గండం అన్న భయాలను పారద్రోలాల్సిన అవసరం ఎంతో ఉందని, అయితే టెక్నాలజీ వచ్చిందని మాన్యువల్ పని విదానం ఎప్పుడూ అదశ్యంఅవుతుందని ఎప్పుడూ చరిత్రలో చెప్పలేదన్నారు. సమయానుకూలంగా ఉపాధి దోరణులు మారతాయని కొత్త వైవిధ్యభరితమైన ఉపాధి కనిపిస్తుందని అన్నారు.

ఉద్యోగాలకు గండిపడుతుందన్నఅపోహలపై మనం ఇపుడు దృష్టిసారించాలని, ఇందుకోసం నైపుణ్యాల పెంపుపై భారీగా పెట్టుబడులు పెట్టాలని ఉద్యోగుల్లో నైపుణ్యసామర్థ్యాలను పెంచేవిధంగా కృత్రిమ మేధ ఆధారిత సాంకేతికతను వారిలో అభివృద్ధి చేయాలన్నారు. మానవ మేధస్సు కవిత్వంనుంచి సంక్లిష్టమైన గణితాన్ని కూడా నైపుణ్యం సాయంతో వెంటనే పరిష్కరించగలుగుతుందని అన్నారు. ఇపుడు భారత్‌లో ఎఐ >>2

# 'ఏరోస్పేస్'లో భారీ పెట్టుబడులు

## నాలుగు ప్రముఖ కంపెనీలతో కుదిరిన ఎంఒయు
## 8వేలకు పైగా ఉపాధి అవకాశాలు
## మంత్రి టిజి భరత్ సమక్షంలో ఒప్పందాలు



నాలుగు ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఎపి ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటున్న దృశ్యం

**విజయవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తప్రతినిధి:** 2025 ఏరోఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లే అనిచెప్పారు. ఈ ఒప్పందాలు సమిష్టిగా రూ.2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయన్నారు. అంతేకాకుండా 8వేలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాల్లోకి ప్రవేశించే కంపెనీలలో సముద్ర రక్షణ మరియు మానవరహిత ఉపరితల వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రక్షణ తయారీలో కీలకమైన హెచ్‌ఎఫ్‌సిఎల్, స్పేస్ టెక్నాలజీ కాంపోనెంట్స్‌లో ప్రత్యేకత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత బెంగుళూరులో పరిశ్రమలు వాణిజ్యం >>2

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దారుణ హత్య

## పెళ్లిచూపులకు వచ్చి బలైపోయిన యువకుడు

## తెర్లాం మండలంలో విషాదం



కొనారి ప్రసాద్ (ఫైల్)

**తెర్లాం (ఉమ్మడి విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఉమ్మడి విజయనగరం జిల్లా తెర్లాం మండలంలోని నెమలాం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొనారి ప్రసాద్ (28) సోమవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన కేవలం మండలంలోనే కాకుండా జిల్లా అంతా సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ప్రసాద్ బెంగుళూరులో బి.బి.ఎం కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. పెళ్ళి చూపులు నిమిత్తం ప్రసాద్ ఈనెల 7వ తేదీన స్వగ్రామం వచ్చాడు. సోమవారం తన మామయ్య ఊరైన బూరిపేట వెళ్లి వస్తుండగా దుండగులు కర్రలతో కొట్టి, రోడ్డు పక్కన ఉన్న పిల్ల కాలువలో రాయికి తలను బలంగా మోది చంపేశారు. శవాన్ని ఎస్.బూర్జవలస నెమలాం రోడ్డులో పడేశారు. సమాచారం తెలుసుకున్న డిఎస్పీ భవ్య రెడ్డి, సీఐ నారాయణ >>2



# పసిడి మరింత పైపైకి

## 10 గ్రా. రూ. 80,600; కిలో వెండి లక్షపైనే

**ముంబయి, ఫిబ్రవరి 11:** ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తర్వాత ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగాపెరిగాయి. ముఖ్యంగా భారత్‌లో గోల్డ్‌రేట్ రికార్డుస్థాయికి చేరింది. బంగారం ధరల్లో పెరుగుదల ఇప్పటికీ ఆగడంలేదు. ముందురోజు 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములుపై రూ.350 పెరిగితే మంగళవారం రూ.800లు పెరిగింది. అదే సమయంలో 24 క్యారెట్ల పదిగ్రాముల బంగారంపై వరుసగా ముందురోజు రూ.390, మంగళవారం రూ.870 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల పదిగ్రాముల బంగారం ధరలు రూ.80,600గా నిలిచింది. 24 క్యారెట్ల పదిగ్రాముల >>2



సాయి మనోజ్ఞ గుత్తికొండ (ఆంధ్రప్రదేశ్)



బని బ్రతా మజీ (తెలంగాణ)



ఆయుష్ సింఘాల్ (రాజస్థాన్)



ఓం ప్రకాశ్ బెహెరా (రాజస్థాన్)

# జెఇఇ మెయిన్ టాప్-14లో ఇద్దరు తెలుగు విద్యార్థులు

## మొదటి విడత ఫలితాలు ప్రకటించిన ఎన్‌టిఎ
## 14 మందికి 100 పర్సంటైల్
## ఏప్రిల్ 1 నుంచి రెండోవిడత ఫలితాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్‌ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2025 మొదటి విడత ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తాచాటారు. మంగళవారం ప్రకటించిన మొదటి విడత జెఇఇ మెయిన్ ఫలితాల్లో తెలంగాణ నుంచి ఒక విద్యార్థి, ఆంధ్రప్రదేశ్ నుంచి విద్యార్థిని 100 పర్సంటైల్‌ను సాధించారు. మొత్తం 14 మంది 100 పర్సంటైల్ సాధించగా.. వారిలో ఇద్దరు తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నారు. తెలంగాణ నుంచి బనీ బ్రత మజీ 100 పర్సంటైల్ సాధించగా ఏపీ నుంచి గుత్తికొండ సాయి మనోజ్ఞ 100 పర్సంటైల్ సాధించారు. 100 పర్సంటైల్ సాధించిన వారిలో 5 మంది రాజస్థాన్ విద్యార్థులు ఉండగా.. ఇద్దరు ఉత్తర్ ప్రదేశ్, మరో ఇద్దరు ఢిల్లీకి చెందిన వారు ఉన్నారు. దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ 1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షలకి 13,11,544 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 12,58,136 మంది (95.93శాతం) పరీక్షలకు హాజరైనట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాలను ఎన్‌టీఏ మంగళవారం విడుదల చేసింది.

దేశంలోని ఎన్‌ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ (మెయిన్) -2025) తొలి సెషన్ ఫలితాల్లో 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోర్‌తో సత్తా చాటారు. దేశవ్యాప్తంగా 13,11,544 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 4,43,622 బాలికలు కాగా.. 8,67,920 మంది బాలురు, ఇద్దరు థర్డ్ జెండర్ విద్యార్థులున్నారు. మొత్తం 12,58,136 మంది పరీక్షలకు హాజరుకాగా.. వారిలో బాలికలు 4,24,810 మంది, బాలురు >>2

# అన్ని ధ్రువపత్రాలు వాట్సాప్‌లోనే..

## ఇక క్యూఆర్ కోడ్ సహిత రేషన్ కార్డులు: మంత్రి లోకేష్

**సచివాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్నిరకాల దృవపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటి, ఆర్టీజీ శాఖమంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రజలకు సీమ్‌లెస్ సర్వీసులు అందజేయాలన్నదే తమ ఆశయమన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ గురించి మాట్లాడారు. వాట్సాప్ గవర్నెన్స్ అనేది ప్రజలకు మనం కల్పిస్తున్న ఒక మంచి వేదికఅని దాన్ని మరింత ప్రజోపయోగంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. సర్టిఫికేట్ల వెరిఫికేషన్ చాలా కీలక ప్రక్రియ అన్నారు. అధికారులు తమ శాఖల్లో ఈ దిశగా సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంలో అన్నిసేవలు ఆన్‌లైన్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. రేషన్‌కార్డులు మొదలు అన్నీకూడా ప్రజలకు చాలా సులభంగా ఆన్‌లైన్‌లోనే అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పౌరులకు డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని తద్వారా పౌరులు క్యూఆర్ కోడ్‌తోనే రేషన్ పొందే సదుపాయం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని, ప్రజల సంతృప్తి శాతాలను కూడా వాట్సాప్ ద్వారానే మదింపు వేసే అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సాప్‌లోనే ఆలయంలో దర్శనం, ఆర్జితసేవలు పొందడం, వసతి పొందడం, ట్రాన్స్‌పోర్టేషన్ అన్నీ కూడా వాట్సాప్‌లో అనుసంధానమవ్వాలన్నారు. ఇవన్నీ చేయాలంటే ఆయాశాఖలు తమ ఐటివిభాగాలను సాంకేతికంగా మెరుగుపరచుకొని తమకు తగిన సహకారం అందివ్వాలని సూచించారు.

# 1/70 చట్టాన్ని తొలగించే ప్రసక్తి లేదు

## గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి11,ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని మేము బలంగా నమ్ముతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గిరిజనులందరికి ప్రభుత్వం అన్ని విషయాల్లో అండగా ఉంటుందన్నారు,.ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లో ఆయన గిరిజనుల >>2

# 'అన్నమయ్య'కు ఏదీ మోక్షం!

## గత ప్రభుత్వ హయాంలో రూ. 787 కోట్లతో ప్రాజెక్టు టెండర్లు.. పెండింగ్

## ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి మూడేళ్లు దాటింది..

## సిఎం, డిప్యూటీ సిఎం హామీలిచ్చినా లేని చలనం

## కొత్త బడ్జెట్‌లోనైనా నిధుల కేటాయింపు జరిగేనా?



వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ ఎర్త్ డ్యాం

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది. తమ పాలనలో పాలకులు ప్రాధాన్యత పనులపైనే దృష్టి పెడుతున్నారు. పాలకుల ప్రాధాన్యాలను ప్రత్యక్షంగా చూస్తున్న అధికారులు ప్రజల గొంతుకను వారు పడుతున్న కష్టాలను చెప్పేందుకు జంకుతున్నారు. అలాంటి కొవకు చెందినదేనేమో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం అని అనిపిస్తోంది.

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలో బాదనగడ్డ వద్ద నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్ట్ ఎర్త్ డ్యాం(మట్టి కట్ట) 19.11.2021న చెయ్యేరు నది(బాహుదా)కి భారీ వరదలు రావడంతో కొట్టుకుపోయింది. ఎర్త్ డ్యాం కొట్టుకు పోయిన ఘటనలో 40మంది జలసమాధికూడ అయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వరద బాధిత గ్రామాలను పరిశీలించేందుకు >>2

12-02pg2exHMNWJQEP.qxd:12-02pg2exHMNWJQEP.qxd 01/01/01 10:24 AM Page 1





మంగళవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం ప్రాంతానికి కోట్ల సంఖ్యలో పోటెత్తిన భక్తులు

# వాట్సప్ సేవలు సక్సెస్

>> సేవలు కూడా వాట్సాప్‌లోనే ప్రజలు పొందేలా యంత్రాంగం సన్నదం కావాలన్నారు. దీన్ని ఏ స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం నుంచి ఏదైనా ఒక బిల్లు రాలేదంటే ప్రజలు దాన్ని స్కాన్ చేసి లేదా దాని వివరాలను వాట్సాప్‌లో పొందుపరిస్తే దాన్ని పరిశీలించి మనం క్లియర్ చేసేంత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ప్రజలు తమకు ప్రభుత్వం నుంచి ఏ పని కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పద్ధతికి స్వప్తి పలికి, అసలు వాళ్ల ఏ కార్యాలయానికి రావాల్సిన అవసరమే లేకుండా కేవలం వాళ్ల చేతిలోని సెల్‌ఫోన్ ద్వారానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కావాల్సిన సేవలు పొందేలా చేయడమే తమ ఆశయమన్నారు. దీనికి అనుగుణంగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు జీపీఎస్ ట్రాకింగ్ కూడా తమ వాట్సాప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ సేవలను కూడా తీసుకువస్తామని చెప్పారు. ఇవే కాకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వే టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పిస్తామన్నారు. సినిమా టికెట్లు కూడా వాట్సాప్ ద్వారా పొందే సదుపాయం కల్పించే అంశం కూడా పరిశీలించాలన్నారు. కేవలం ఇవే కాకుండా ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను మనం విస్తృతంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో కొంతమంది కావాలని విమర్శలు చేసేవారుంటారని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి శాఖ కూడా సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఐటీ శాఖ దీనిపైన ప్రత్యేకంగా పనిచేయాలన్నారు. వాట్సాప్‌లో క్యూ ఆర్ కోడ్, లేదా పౌరుల ఆధార్ అథంటికేషన్ కోరే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ నుంచి కేవలం వారం రోజుల్లోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి. ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలు అయ్యాయి. అత్యధికంగా విద్యాశాఖలో 82,938 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్స్ విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వర్ స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సిఇఒ కె. దినేష్ కుమార్ కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు నిరంతర శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, మిషన్ కర్మయోగి చొరవను ముఖ్యమంత్రి వివరించారు. ఎపి నాలెడ్జ్ సొసైటీతో కలిసి పనిచేయడానికి సిబిసితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. కర్మ పాయింట్ సిస్టమ్ పనితీరు మూల్యాంకనానికి అనుసంధానించబడుతుంది మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ జ్ఞాన మార్పిడి కేంద్రంగా పనిచేస్తుంది. భవిష్యత్ రోడ్‌మ్యాప్‌లో శిక్షణా కార్యక్రమాల విస్తరణ మరియు డిజిటల్ లెర్నింగ్ చొరవలు ఉన్నాయి. భారత ప్రభుత్వం శిక్షణ కోసం బాహ్య వనరులను అందించడంతో పాటు, బాగా నిర్మాణాత్మకమైన దార్శనిక పత్రం మరియు కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. పరీక్ష ఆధారిత మూల్యాంకనాల కోసం ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు మరియు అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. తెలుగు ప్రజలను భారతదేశంలో అత్యంత ధనవంతులుగా చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం దినచర్యగా కాకుండా వినూత్నంగా ఉండాలి మరియు అన్ని విభాగాలు దాని అమలుకు అనుగుణంగా ఉండాలన్నారు. ఇక ఈ కార్యదర్శుల సమావేశంలో భూగర్భ గనుల శాఖపై శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జూన్ నెల నుంచి రాష్ట్రంలో అమలు చెస్తుండగా పూర్తి స్థాయిలో సెప్టెంబర్ నెల నుంచి అమలు చేస్తున్న తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.

కొత్త రీచ్‌లను కూడా అందుబాటులోకి తెస్తున్నామని రీచ్ లలో కొత్తగా 15 శాతం రిజర్వేషన్లను వడ్డెర కులస్తులకు కేటాయించామని అన్నారు. రీచ్‌ల వద్ద సిసి కెమేరాలు ద్వారా పర్యవేక్షణతో పాటు గోదావరి, ఎన్టిఆర్ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు రాత్రి పూటి తనిఖీలు కూడా చేస్తున్నారన్నారు. వాట్సప్ ద్వారా సమీక్ష తోపాటు కృత్రిమ మేధను కూడా ఉపయోగించు కుంటున్నామని అన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు డ్రోన్ల ద్వారా సర్వేలు చేస్తున్నట్లు వివరించారు. 4 పాలసీ ద్వారా ఐటీ రంగాన్ని తీర్చిదిద్దుతున్నాం. విద్యార్థులకు 10వేల మందికి సాంకేతికతంగా శిక్షణ ఇప్పించాలని గమ్యంగా పెట్టుకున్నామని ఐసి కార్యదర్శి డా ఎన్ యువరాజ్ అన్నారు. డిజిటల్ భారత్ నిధి పథకం కింద 4జీ టవర్లను ఏర్పాటు చర్యలు తీసుకున్నామని, హెడిఎఫ్‌సీతో అంకుర పరిశ్రమలకు ఎంవోయు చేసుకున్నామని, 4 0 పాలసీ ద్వారా 2024-29 నాటికి 40వేల కోట్లు, లక్షల మంది ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలను రూపొందించుకున్నాం. ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు.

# మరింత పైపైకి

>> బంగారం రూ.97,930గా కొనసాగింది. అలాగే బులియన్ మార్కెట్‌లో వెండిధరలు కూడా భారీగానే ఉన్నాయి. కిలో వెండిధర లక్షరూపాయలు దాటేసింది. ఢిల్లీ, ముంబయి, బెంగళూరుల్లో మాత్రం 99,500గా ముందు రోజు కొనసాగింది. ప్రాంతాలవారీగా వెండి ధరల్లో మార్పులుంటున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధరలు పదిగ్రాములు హైదరాబాద్, విజయవాడల్లో 80,600 నమోదయింది. ముంబయి, బెంగళూరు, కోల్‌కత్తా, కేరళ, చెన్నైలలో కూడా ఇదేధరలు కొనసాగాయి. ఇక కిలో వెండిధరలు హైదరాబాద్‌లోమంగళవారం రూ.1,07,000కు చేరాయి. విజయవాడలో కూడా అవేధరలు కొనసాగాయి. చెన్నై, కేరళల్లో కూడా ఇవేధరలు కొనసాగాయి. అయితే బెంగళూరు, కోల్‌కత్తా, ఢిల్లీ, ముంబయిలలో మాత్రం 99,500గా నమోదయింది.


# దారుణ హత్య

>> రావు, స్థానిక ఎస్.ఐ సాగర్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. విజయనగరం నుంచి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తెప్పించి దర్యాప్తును వేగవంతం చేశారు. కానీ మంగళవారం సాయంత్రం వరకూ ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఈ సంఘటనపై సిఐ. నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాడంగి సిహెచ్‌సికి తరలించారు. కాగా మృతుడికి తల్లి అప్పమ్మ, తండ్రి సన్యాసి, తమ్ముడు అచ్యుతరావు ఉన్నారు.

# ప్రసక్తి లేదు

>> సంక్షేమానికి సంబంధించి ఆయన పలు అంశాలు వెల్లడించారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచ డానికి మేము నిరంతరం పనిచేస్తున్నాం. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించాము.

ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యింది. దాని పునరుద్ధర ణకు మేము కృషి చేస్తాము. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కుండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అనవసరమైన అపోహలతో ఆందోళన చెంద వద్దని గిరిజన సోదరులను కోరుతున్నా. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తున్నామన్నారు.



విదేశాంగమంత్రి జైశంకర్ మంగళవారం ప్యారిస్‌లో ఫ్రాన్స్ విదేశాంగమంత్రి జీన్ నోయెల్ బారట్‌తో భేటీ దృశ్యం

# విఐపిల భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం

## 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ ఆదేశం

**విజయవాడ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 10 టయోటా ఫార్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# భారత్‌లో ఎఐ విప్లవం

>> విప్లవం సాగుతున్నదన్నారు. ఇప్పటికే భారత్‌లో డిజిటల్ మౌలికవనరులనుపూర్తిస్థాయిలో ఏర్పాటుచేసామని, 140 కోట్ల ప్రజానీకానికి అతితక్కువ వ్యయంతోనే ఈ డిజిటల్ సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. బహిరంగంగాను, సులువుగా యాక్సెస్ అయ్యే నెట్‌వర్క్‌తో అందిస్తున్నట్లు తెలిపారు. మా ఆర్థికవ్యవస్థ, పాలనా సంస్కరణలు, ప్రజల జీవనశైలిలో పరివర్తనం వంటివి ఇపుడు సులువుగా అమలుచేయగలుగుతున్నామన్నారు. డిజిటల్ కామర్స్ నెట్‌వర్క్‌ను అన్ని వర్గాలకు చేరువచేయగలిగామని, ఇండియా నేషనల్ ఎఐ మిషన్ సాయంతో ఈకలలు సాకారంచేస్తున్నట్లు తెలిపారు. భారత్‌లో ఎఐ మిషన్ మంచికోసమే పనిచేస్తుందని భారత్‌లో ఇపుడు ఎఐ ఆధారిత టెక్నో లీగల్ పరిష్కారాలు, డేటా భద్రత వంటివాటినికూడా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత్‌లో కొత్తగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యమోడల్‌ను ఎఐలో తీసుకువస్తున్నట్లు మోడీ తెలిపారు. భారత్‌లో కృత్రిమమేధ ప్రతి ఒక్కరికీ అనుసంధానం అయ్యేటట్లుగా ఎఐను పూర్తిస్థాయిలో అమలుకు కృషిచేస్తున్నామనిమోడీ చెప్పారు. ప్రధానిమోడీ ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు ఈ సదస్సుకు ఇరువురూ అధ్యక్షత వహించారు. వివిధ ప్రభుత్వాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులు, చిన్న పెద్ద టెక్ కంపెనీల సిఇఒలు, విద్యారంగంలోని మేధావులు, స్వచ్ఛందసంఘాలు, కళాకారులు, పౌరసమాజం ప్రతినిధులు అనేక మంది హాజరు అయ్యారు.

# ప్రతి జిల్లా కేంద్రంలో బిసి భవన్‌లు

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో బిసి భవన్‌లు కట్టాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం ఇప్పటికే శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలో భవన నిర్మాణాలు జరిగాయి. ఇక అన్ని జిల్లాల్లో బిసి భవన్లు కట్టాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. ఈ భవన నిర్మాణాలకు అవసరమైన భూమి ఇతర సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే 240 కోట్ల రూపాలయ నిధులు అవసరం అవుతాయని అంచనా వేసింది. ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో నిర్మించే బిసి భవన్లలో బిసి సంఘాల సమావేశాలు డ్వాక్రా సంఘాల సమావేశాలు. ఇతర కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోందట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాగా బిసిలకు తమ ప్రభుత్వంలో సరైన అవకాశాలు సరైన న్యాయం జరుగుతుందని కూటమి నేతలు పలు సందర్భాల్లో వెల్లడించారు. దానికి అనుగుణంగా అన్ని జిల్లాల్లో బిసి భవనాలు నిర్మించాలనే నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది.

# భారీ పెట్టుబడులు

>>మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ సమక్షంలో అవగాహన ఒప్పందాలు అధికారికంగా జరిగాయి. ఈ వివరాలను ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ నేడు మీడియాకు విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో డా. వి యువరాజ్, ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ, ఐటిఇ సి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, మరియు భాగస్వామ్య సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పెట్టుబడి భారతదేశంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ తయారీకి ప్రధాన గమ్యస్థానంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను బలపరుస్తుంది. పెట్టుబడిదారులస్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు వ్యూహాత్మక స్థానంతో, రాష్ట్రం ప్రపంచ మరియు దేశీయ పరిశ్రమ నాయకులను ఆకర్షిస్తూనే ఉంది. ఈ సహకారాలు సాంకేతిక పురోగతులను మరింత ముందుకు తీసుకువెళతాయి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి మరియు బలమైన పారిశ్రామిక స్థావరాన్ని ఏర్పరుస్తాయి, భారతదేశం యొక్క ఏరోస్పేస్ మరియు రక్షణ వృద్ధి కథనంలో ఆంధ్రప్రదేశ్‌ను కీలకంగా ఉంచుతుంది. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఏరో ఇండియా 2025లో ఆంధ్రప్రదేశ్ భారీ రక్షణ పెట్టుబడులను పొందిందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ప్రాజెక్టులు స్వదేశీ రక్షణ తయారీని పెంచుతాయన్నారు.

# ఇద్దరు తెలుగు విద్యార్థులు

>> 8,33,325 మంది థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు.

100 పర్సంటైల్ సాధించిన 14 మంది విద్యార్థుల వివరాలు..

1. ఆయుష్ సింఘాల్ (రాజస్థాన్)
2. కుశగ్ర గుప్త (కర్ణాటక)
3. దక్ష్ (ఢిల్లీ)
4. హర్ష్ ఝా (ఢిల్లీ)
5. రజిత్ గుప్తా (రాజస్థాన్)
6. శ్రేయస్ లోహియా (ఉత్తర ప్రదేశ్)
7. సాక్షం జిందాల్ (రాజస్థాన్)
8. సౌరవ్ (ఉత్తర ప్రదేశ్)
9. విశాద్ జైన్ (మహారాష్ట్ర)
10. అర్ణవ్ సింగ్ (రాజస్థాన్)
11. శివన్ వికాస్ తోష్నివాల్ (గుజరాత్)
12. సాయి మనోజ్ఞ గుత్తికొండ (ఆంధ్రప్రదేశ్)
13. ఓం ప్రకాశ్ బెహెరా (రాజస్థాన్)
14. బని బ్రతా మజీ (తెలంగాణ)

**ఏప్రిల్ 1 నుంచి 8 వరకు రెండో సెషన్..**

జేఈఈ మెయిన్-2025 మొదటి విడత పరీక్షలను జనవరి 22 నుంచి 29 వరకు పేపర్-1, జనవరి 30న పేపర్-2 పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే.

రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 8 వరకు జరగనున్నాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలకు హాజరవుతారు. రెండు విడతల్లో సాధించిన ఉత్తమ స్కోర్ పరిగణలోకి తీసుకుని విద్యార్థులకు ఫైనల్ జేఈఈ మెయిన్ ర్యాంకులను కేటాయిస్తారు.

ఇప్పటికే జెఇఇ మెయిన్ రెండో విడతకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది.

# 'అన్నమయ్య'కు ఏదీ మోక్షం!

>> వచ్చినప్పుడు రెండేళ్లలో ప్రాజెక్టును పునర్నిర్మిస్తామని హామి ఇచ్చి వెళ్లారు. ఆ హామీ కూడ పరిశీలనకే రెండేళ్లు గడిచిపోయింది. గతంలో ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవడం ఇతర దుర్ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించింది. ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం నిపుణుల కమిటీని నియమించింది. నిపుణుల కమిటీ సిఫారసులతో గత అనుభవాలు, దుర్ఘటనలను పరిగణలోకి తీసుకున్న ప్రాజెక్టు అధికారులు పలు డిజైన్లను రూపొందించారు. ఎర్త్ డ్యాం కొట్టుకుపోయే నాటికి ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం 1.80లక్షల క్యూసెక్కులు. గత కొన్ని సీజన్లలో వచ్చిన వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకోని 5.60లక్షల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యంతో కాంక్రీట్ డ్యాం నిర్మించాలని డిజైన్ రూపొందించారు. అయితే ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత పలు మార్లు వచ్చిన వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం 8.23లక్షల క్యూసెక్కులతో డిజైన్ చేయాలని కేంద్ర జల సంఘం సీడబ్ల్యూసి ఆదేశించింది. ఈ మేరకు అధికారులు అంచనాలు రూపొందించారు. ప్రస్తుతం ఉన్న 5గేట్లకు తోడు మరో 16గేట్లు నిర్మించి మరో స్పిల్ వే ఏర్పాటుచేసి చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు టెండర్లు పిలిచి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారు. 2024మార్చిలో జరిగిన టెండర్లలో అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులను హైదరాబాద్‌కు చెందిన రాఘవ ఇన్‌ఫ్రా సంస్థ కైవసం చేసుకుంది. అగ్రిమెంట్ తదితర ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇన్వెస్టిగేషన్ కొన్ని పనులను చేపట్టారు. ప్రాజెక్టు పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించేందుకు గుత్తేదారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జగన్ సర్కార్ కూడ ప్రాజెక్టు పునర్నిర్మాణం పట్ల ఆసక్తి చూపలేదు. ఇంతలోపే ఎన్నికలు వచ్చే సరికి ప్రాజెక్టు పునర్నిర్మాణ ప్రక్రియ అడుగు పడకుండానే నిలిచిపోయింది. ఫలితంగా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం పనులు ప్రారంభం కాకుండానే నిలిచిపోయాయి. ఎన్నికల సమయంలో రాజంపేట పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి సంబంధించి ప్రాజెక్టు అధికారులు రెండు డిజైన్ లను ఖరారు చేసి ఎంపిక కోసం ప్రభుత్వానికి పంపారు. అంతే కాకుండా ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ముందే టెక్నికల్ అడ్వైజరీ కమిటిని ఏర్పాటు చేయాలని జల వనరుల శాఖ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ నివేదికపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని తెలుస్తోంది. ఎందుకంటే ప్రభుత్వం స్పందించి ఉంటే కమిటీ ఏర్పాటుచేసి ఉండేది. ఇంతలోపే కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా జల వనరుల శాఖలో చేపట్టిన పనులు 25శాతం లోపు జరక్కుండా ఉండే వాటిని రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జీఓ కూడ జారీ అయింది. ఈ జీఓ పరిధిలోనే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కూడ ఉంది. ఎందుకంటే ఒక శాతం పని కూడ జరగకపోవడమే ఇందుకు కారణం. 25శాతం లోపు పనులు జరగని ప్రాజెక్టులను కూడ ఇంకా రద్దు చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలోనే ఉన్నట్లు సమాచారం. అందుకే ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీన్ని జలవనరుల శాఖ అధికారిక వర్గాలు కూడ ధృవీకరించాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 4వ వారంలో రాష్ట్ర జలవనరు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కడప జిల్లా పర్యటనకు వచ్చారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం, జనసేన నాయకులు కలిసి అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులను ఎప్పుడు చేపడతారని మంత్రిని అడిగారు. దీనిపై స్పందించిన మంత్రి రామానాయుడు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తి అయ్యే సరికి 4, 5 ఏళ్లు తక్కువ పట్టదని అంతవరకు రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా లోతట్టు ప్రాంత రైతాంగాన్ని కూడ దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా అన్నమయ్య ప్రాజెక్టును గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగిందని మరలా ఆ అవకాశం ఉంటుందా లేదా అనే విషయాన్ని కూడ పరిశీలిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులపైను దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. వీటిన్నింటిని పరిశీలిస్తే కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై పునరాలోచనలో పడిందా అన్న అనుమానాలు కూడ వ్యక్తం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం ప్రయత్నించాలన్న ఆలోచన ప్రభుత్వం యోచిస్తోందా అన్న అభిప్రాయం కూడ వ్యక్తం అవుతోంది. ఏదిఏమైనా ఒక ప్రాజెక్టు కొట్టుకుపోతే మూడేళ్లు పూర్తి అయినా చలనం లేదంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి. 22500ఎకరాల ఆయకట్టుకు నీరందించే ఒక ప్రాజెక్టు దీనావస్థ ఇది. కూటమి ప్రభుత్వం ఇకనైనా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మిస్తుందా లేదా అనేది స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రాజెక్టును పునర్నిర్మిస్తారనే ప్రజలు ఎంతో ఆశగా చూస్తున్నారు. ముఖ్యంగా 2025-26 బడ్జెట్‌లో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోతే ప్రాజెక్టు నిర్మాణం ఆటకెక్కినట్లేనని అనుమానాలు రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిలో కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై ఎలాంటి స్పష్టత ఇస్తుందో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

తేది : 12-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.7.23
ఆశ్లేష రా.7.34
వర్జ్యం : ఉ.8.20-ఉ.10.02
దు.ఉ.12.07-12.53
శుభసమయం : ఉ.9.30-10.30,
సా.5.30-7.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటా బయటా అనుకూలం.

**వృషభం :** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. బంధువుల నుండి ఆహ్వానాలు.

**మిథునం:** సంఘంలో గౌరవం పొందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు,

**కర్కాటకం :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**సింహం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త చాలా అవసరం. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో నిరాశ పరుస్తాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరిగి సమర్థ వంతంగా నిర్వహిస్తారు. ధనలాభం.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక బదిలీలు.

**మకరం:** ముఖ్యమైన పనులలో ఇబ్బందులు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.

**కుంభం:** బంధువర్గం నుండి కీలక సమాచారం అందుకొంటారు. వాహన సౌఖ్యం.

**మీనం:** సంఘంలో గౌరవం పొందు తారు. పనులు వేగంగా పూర్తి చేస్తారు. బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## జెఇఇ మెయిన్స్ ఫలితాలలో

# 'తిరుమల' విద్యార్థుల ప్రభంజనం

## ఇడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా టాపర్ సాత్విక్

## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జెఇఇ మెయిన్స్ సెషన్1 ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ లోని కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థి కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ జనరల్ ఈడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచాడని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అకాడమీలోని నలుగురు విద్యార్థులు కోడూరి యశ్వంత్ రాజా, కోటిపల్లి యశ్వంత్ సాత్విక్, పాబోలు శరత్ సంతోష్, దువ్వ ఆశిష్ సాయి శ్రీకర్‌లకు 99.99 పర్సంటైల్ సాధించారన్నారు. నవులూరి ఆశ్రిత్ సాయి కంచుమర్తి ప్రణీత్, ఎన్ ఉదయ్ పవన్ 99.98 పర్సంటైల్ సాధించారని తెలిపారు. సుమారు 1000 మంది పైన విద్యార్థులు తమ పర్సంటైల్ స్కోర్లతో ఎన్ఐటి లేదా ఐఐటీలలో సీట్లు సాధించగలరని ఆయన తెలిపారు. అత్యుత్తమ స్కోర్లు సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహరి లతో కలిసి ఆయన అభినందించారు.

# రాష్ట్రంలో గ్రీనరీని అభివృద్ధి చేయాలి

## అటవీ మార్గంలో శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దు

### అటవీ శాఖ స్పెషల్ సిఎస్‌ను ఆదేశించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** అటవీమార్గం ద్వారా శ్రీశైలక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతు కూడా అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహ కరించాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాల యంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా అటవీ శాఖ ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి,మిగిలిన రెండు మాసాల్లో అమలు పరచాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఆశాఖ స్పెషల్ సిఎస్ జి.అనంత రాము ప్రజెంటేషన్ ఇచ్చారు. శైవ క్షేత్రాలు ఎక్కువగా అటవీ ప్రాంత పరిధిలోనే ఉన్నాయని, అటవీ మార్గం ద్వారా ఆ దేవాలయాలకు వెళ్లే భక్తులను అటవీ శాఖ అధికారులు ఇబ్బంది కలిగిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు రాగా ఈ విషయంలో ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. భక్తులు ఎవరికీ ఇబ్బంది కలిగించడానికి వీలులేదని, అందుకు తగ్గట్టుగా తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కాలుష్యరహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తగిన స్థాయిలో గ్రీనరీని పెంచాలని అటవీశాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని పలు నగరాలను, పట్టణాలను కాలుష్య రహితంగా తీర్చిదిద్దే విషయంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగా దేశం లోని పలు రాష్ట్రాలు కాలుష్య నియంత్రణకు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్లను పరిగణలోకి తీసుకొని లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలన్నారు. అటవీ ప్రాంతాల్లో కాంటూర్ ట్రెంచెలను పెద్ద ఎత్తున నిర్మించేందుకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులను వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రం లో కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఏనుగుల బెడదను నివారించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్ణాటక నుండి ఏనుగులను తీసుకొచ్చేందుకు ప్రత్యేకత చొరవ చూపుతు న్నారన్నారు. ఆ ప్రక్రియను వేగవంతం చేసే అంశంపై అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసులో మలుపు

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కృష్ణా జిల్లా గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో సోమవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఫిర్యాదుదారుడైన సత్వర్ధన్ అనే వ్యక్తి విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదంటూ అఫిడవిట్ సమర్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తెదేపా కార్యాలయంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు ఆధారంగా గన్నవరం పోలీసులు దాడి విషయమై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే వంశీ సహా 88 మందిని నిందితులుగా చేర్చారు. ఇప్పటికే 45 మంది వరకు అరెస్టయ్యారు. వంశీ సహా మరికొందరు బెయిల్ కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లగా కిందికోర్టునే ఆశ్రయించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. దీంతో వారంతా ఇక్కడ పిటీషన్ల దాఖలు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసుల న్యాయస్థానంలో సోమవారం వాటిపై వాదనలు ప్రారంభమయ్యాయి. ఇంతలో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్ కోర్టుకు వచ్చి ,ఈ కేసుతో తనకు సంబంధం లేదని, ఆ సంఘటన జరిగిన సమయంలో తాను అక్కడ లేనని న్యాయాధికారి హిమబిందుకు వివరించారు. పోలీసులు బలవంతం చేశారని సాక్షిగా పిలిచి సంతకం చేయించుకున్నారని చెప్పారు. పోలీసుల నుంచి తనకు రక్షణ కల్పించాలని తాను కేసును ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. తన స్టేట్‌మెంట్‌ను వీడియో రికార్డు చేసి తీసుకొచ్చిన సీడీతోపాటు అపిడవిట్ కోర్టులో సమర్పించారు.

# తిరుమల సమాచారం



## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టీస్ విజయసేనరెడ్డి, ఎమ్మెల్యే సునీతరెడ్డి, ఏపి సలహాదారుడు ఆర్‌పి ఠాకూరు, సినీనటుడు కార్తీక్, సినీనటి భువనేశ్వరి మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రజాప్రతినిధులు దురుసు ప్రవర్తన విడనాడాలి: మంత్రి పార్థసారథి

## మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా వాయిస్ ఎనేబుల్డ్ సేవలు

### బెస్ట్ లాజిస్టిక్ హాబ్‌గా రాష్ట్రం అభివృద్ధి



**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 కు సంబంధించి అన్ని శాఖల పనితీరు మెరుగుపర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. ప్రజల పట్ల ప్రజాప్రతినిధులు దురుసు ప్రవర్తనతో ఉండకూడదని ఫిర్యాదుల వ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడాలని సీఎం సూచించినట్లు చెప్పారు. మున్సిపల్ హోం, రెవెన్యూల్లో సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. పింఛను పంపిణీ, అన్న క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ గ్రూప్ ద్వారా కేంద్రం చేస్తున్నట్లు రాష్ట్రం కూడా 50 ప్రాజెక్టులను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. మనమిత్ర వాట్సప్ సేవలను మరింత విస్తృతం చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని శాఖల సేవలు వాట్సప్ ద్వారా అందించే యోచన చేయాలని సూచించారు. ఈ క్రమంలోనే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా వాయిస్ ఎనేబుల్డ్ సేవలను కూడా ప్రారంభిస్తున్నాం అని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి 'స్వర్ణ ఆంధ్ర 2047' విజన్‌ను అనుసరించి 15 వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమధనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలనిసూచించారన్నారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని,కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల సత్వర అమలుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పీఎంజీ (ప్రాజెక్ట్ మానిటరింగ్‌గ్రూప్ ) విధానాన్ని రాష్ట్రంలోని అన్నిశాఖలు ఈనెలఖారులోగా అవలంబించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# ఆర్టీసీ బస్సులో తండేల్ చిత్ర ప్రదర్శన

## విచారణకు ఆదేశించిన సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో తండేల్ చిత్ర పైరసీ వీడియో ప్రదర్శన జరిగినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.ఈ అంశంపై విచారణ జరిపాలని, పైరసీ వీడియో అందించిన వారి మూలాలు గుర్తించి చర్యలు తీసుకోవాలని చలనచిత్ర నిర్మాతలు ప్రభుత్వానికి తెలిపారు. దీంతో ఆ సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా దీనిపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తండేల్ చిత్రం రిలీజ్ అయిన రెండు రోజుల్లోనే ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో దీన్ని ప్రదర్శించడం చర్చనీయాంశమైంది. నిర్మాత బన్నీ వాసు స్పందిస్తూ ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఆ సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా దీనిపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తమ చిత్ర పైరసీని ఆర్టీసీ బస్సుల్లో ప్రదర్శించడం తీవ్రంగా బాధించిందని నిర్మాత అల్లూ అరవింద్ వాపోయారు. ఈ విషయాన్ని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. కేబుల్ ఆపరేటర్లను కూడా హెచ్చరిస్తున్నామని తెలిపారు. తండేల్ సినిమా క్లిప్ ఒక్కటి ప్లే చేసినా కేసు పెడతామని హెచ్చరించారు. తండేల్‌ను పైరసీ చేస్తే 95732 25069 నంబర్‌కు మెసేజ్ చేయండని వివరించారు. సాక్ష్యాలుంటే కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని సూచించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఎపి స్కాం పది రెట్లు పెద్దది

## పార్లమెంట్‌లో ప్రస్తావించిన అనకాపల్లి ఎంపి డాక్టర్ సి.ఎం రమేష్

**అనకాపల్లి , ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కాంకంటే ఆంధ్ర ప్రదేశ్‌లో జరి గిన స్కాం పదిరెట్లు పెద్దదని, దీనిపై విచారణ జరపాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కోరారు. మంగళవారం లోకసభ జీరో అవర్లో ఆంధ్ర ప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాం లో జరిగిన లిక్కర్ స్కాం అంశాన్ని పార్ల మెంట్ లో అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సీఎం రమేష్ ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్లో 2019 వైయస్ ఆర్సీ పీ ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత మద్యం దుకాణాలు ప్రైవేట్ నుండి ప్రభుత్వ మద్యం దుకాణాలుగా మార్చి వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్ప డ్డారని తెలిపారు. మద్యం దుకాణాల్లో వైయస్ ఆర్సీపీ హయాంలో కాంట్రా క్ట్ పద్ధతుల్లో ఉద్యో గస్తులను నియమించి ఐదేళ్ల కాలంలో దాదాపు ఒక లక్ష కోట్లు అమ్మకాలు జరిగితే మొత్తం నగదు రూపంలో తీసుకు న్నారని ఒక్క రూపాయి కూడా డిజిటల్‌గా తీసుకోలేదు అన్నారు. ఢిల్లీలో జరిగిన లిక్కర్‌స్కామ్ కంటే ఆంధ్రప్రదేశ్‌లో 10 రెట్ల పెద్ద స్కామ్ అని దాదాపు ముప్పై వేల కోట్ల రూపా యలు స్కామ్ జరి గిం దని ఆరోపిం చారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణలులో మద్యం అమ్మకాలు కేవలం నగదు రూపంలోనే మాత్రమే జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

FORM NO.14 [See Regulation 33(2)]
**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services,
Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street,
Dabagardens, Visakhapatnam-530 020.

**DEMAND NOTICE**

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/141/2022** **14-08-2024**

Bank of Baroda, Patnam Bazar Branch, Guntur District
Versus
M/s. Kanakadurga Tobaccos & another

To:
(CD -1) **M/s. Kanakadurga Tobaccos, Rep.by it's Prop: Sri Mandala Pamula Reddy,** D.No.116/F, Chowdavaram Village, Guntur District - 522019.
(CD -2) **Sri Narasani Rami Reddy,** S/o. Sri Rama Mohan Reddy, D.No.9-186/1, Jangamguntlapalem, Guntur District - 522438.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/216/2019** an amount of **Rs.1,43,77,828.61 Ps** (Rupees One Crore Forty Three Lakhs Seventy Seven Thousand Eight Hundred Twenty Eight and Paise Sixty One Only) along with pendentellite and future interest **@13.85%** p.a. compounded with monthly rests from **15.03.2019** till realization/date of payment and the costs become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **12/02/2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
**16(1)** Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him expect with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any proces against such property in execution of a decree for the payment of money.
**16(2)** Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

**(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 14th August 2024)**

(AVASARALA ANIL)
RECOVERY OFFICER
Debts Recovery Tribunal, Visakhapatnam

# కేంద్ర పథకాలతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి

## మంత్రి కందుల దుర్గేష్



మంగళవారం సచివాలయం నుండి కేంద్రమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

**సచివాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్,స్వదేశీ దర్శన్ 2.0,శాస్కి స్కీమ్‌ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.మంగళవారం సచివాలయంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేం ద్రసింగ్ షెకావత్‌తో వీడియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు 60శాతం పూర్తయ్యాయని ,అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్ళు పనులు నిలిచిపోయాయని వివరించారు.స్వదేశ్ దర్శన్ 2.0క్రింద బొర్రా గుహలు-లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని, గండికోట ఫోర్ట్‌కు సంబంధించిన టెండర్లు స్వీకరించామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని,స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయదలచిన నాగార్జునసాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపిఆర్‌లను త్వరితగతిన ఆమోదించమని కేంద్రమంత్రిని అభ్యర్థించగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తొలి విడత మంజూరైన నిధులను వినియోగించామని 2,3వ విడత నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.19సెప్టెంబర్ 2024న నెల్లూరు వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించాలని, మంగళగిరి,అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్రమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

# కొత్త బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

## ఐఐటీ అభివృద్ధికి అదనపు నిధులు: రాజ్యసభలో



### వైఎస్సార్సీ ఎంపి మేడా రఘునాథరెడ్డి డిమాండ్

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** వైజాగ్ కేంద్రంగా ఏర్పాటు అయిన ఈస్ట్ కోస్ట్ రైల్వే లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతిలో నూతనంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని వైసిపి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనివల్ల రాయలసీమ ప్రాంతంలో రైల్వేకు భద్రత ఏర్పడిందని పేర్కొన్నారు. రాజ్యసభలో బడ్జెట్ పై జరిగిన సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లో బాగా దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొత్త ఐఐటీల్లో తిరుపతి కూడా ఒకటి ఉందని దక్షిణాది రాష్ట్రాలకు ఇది ఎంతో కీలకమన్నారు. తిరుపతి ఐఐటిని అభివృద్ధి చేసేందుకు అదనంగా నిధులు కేటా యించాలని డిమాండ్ చేశారు. ఐఐటీలో మౌలిక సదు పాయాలు కల్పిం చాలని కోరారు. రీసెర్చ్ అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గరీబ్, యువ, అన్నదాత మన ల్ని వికసిత్ భార త్ వైపు నడిపిస్తుం ద న్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధిగా దేశం యొక్క అభివృద్ధి, పురోగతిని జరుపుకుంటు న్నప్పటికీ, ప్రజాలపై ఆదాయపు పన్ను సంస్కరణలు, అద్దె సంక్షోభం తీవ్రమైందన్నారు. నేడు, భారతదేశం అద్దె సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అదనపు సెక్యూరిటీ డిపాజిట్‌తో చాలా మందికి ఆర్థిక ఇబ్బంది గురుగుతున్నారని వివరిం చారు. దేశంలో అద్దెలు ప్రతి సంవత్సరం 1215 పెరుగుతు న్నాయన్నారు. అందువల్ల సరసమైన గృహాల ను కనుగొనడం మధ్యతరగతి ప్రజలకు కష్టంగా మారు తోందన్నారు. మన నగరాలు, మన రాష్ట్రం మినహాయింపు కాదన్నారు. అందువల్ల హౌసింగ్ యూనిట్ల మరింత నిర్మాణాన్ని అనుమతించడం, విస్తరించడం ద్వారా అద్దె ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

FORM NO.14 [See Regulation 33(2)]
**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services,
Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street,
Dabagardens, Visakhapatnam-530 020.

**DEMAND NOTICE**

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/377/2020** **21-10-2024**

Bank of Baroda (e-Dena Bank), Patnam Bazar Branch, Guntur District
Versus
M/s. Gayatri Cotton Traders & others

To:
(CD -1) **M/s. Gayatri Cotton Traders, Rep.by it's Prop: Sri Nalluri Someswara Rao,** S/o. Sri Venkateswarlu, C/o. Vijaya Durga Cotton Traders, Mahalakshmipuram, Etukuru Road, Guntur District - 522003.
(CD -2) **Sri Nalluri Someswara Rao,** S/o. Venkateswarlu, C/o. Bathula Sivaiah, D.No.24-19-116, Nalla Cheruvu, 6th Line, Workers Colony, Guntur District - 522003.
(CD -3) **Sri Gude Munuswamy,** S/o. Narayana, D.No.20-18-184, 10th Line, D.S. Nagar, Guntur District - 522003.
(CD -4) **Smt. Nalluri Ramanamma,** W/o. Sri Nalluri Someswara Rao, C/o. Bathula Sivaiah, D.No.24-19-116, Nalla Cheruvu, 6th Line, Workers Colony, Guntur District - 522003.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/73/2019** an amount of **Rs.47,68,381.12 Ps** (Rupees Forty Seven Lakhs Sixty Eight Thousand Three Hundred Eighty One and Paise Twelve Only) along with pendentellite and future interest **@13.55%** p.a. compounded with monthly rests from the date of application i.e. **25.04.2019** till realization/date of payment and the costs become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **12/02/2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
**16(1)** Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him expect with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any proces against such property in execution of a decree for the payment of money.
**16(2)** Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

**(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 21st October 2024)**

(AVASARALA ANIL)
RECOVERY OFFICER
Debts Recovery Tribunal, Visakhapatnam

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
**1.** మెస్సర్స్ విజయ కాటన్ ట్రేడర్స్, ఫ్లాట్ నెం.101, 44-182-2, వికాస్ ఎన్క్లేవ్, 8వ లేను, చంద్రమౌళి నగర్, గుంటూరు. **2వ చిరునామా:** డి నెం 392డి, ఎమ్ వి ఆర్ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, వింజనంపాడు, గుంటూరు-522017, ఆంధ్రప్రదేశ్. **3వ చిరునామా:** డి.నెం. 213/డి, చింతలపాడు రోడ్డు, కుర్నూతల గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు-522017, ఆంధ్రప్రదేశ్ **2. శ్రీమతి. మన్నవ శివ కుమారి, భర్త: ఉమామహేశ్వరరావు,** చౌడవరం పోస్టు, జూనం చుండూరు గ్రామం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522019. **3. శ్రీ. మన్నవ హరనాథ్ బాబు, తండ్రి: ఉమామహేశ్వరరావు,** శ్రీ గణేష్ నిలయం, ఎఫ్4 4 5 26 51 1, నవభారత్‌నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005. **4. శ్రీ మన్నవ ఉమామహేశ్వరరావు, తండ్రి: శ్రీ భారతయ్య,** జూనం చుండూరు గ్రామం, చౌడవరం, గుంటూరు-522019. **5. శ్రీమతి మన్నవ లక్ష్మి తిరుపతమ్మ (మరణించినారు),** భర్త: మన్నవ హరనాథ్ బాబు, ఫ్లాట్ నెం 4, 1వ లైన్, 2వ క్రాస్, నవ భరత్ నగర్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. **6. శ్రీమతి మన్నవ తేజస్వి (చట్టబద్ధమైన వారసుడు),** సంరక్షకుడు: మన్నవ హరనాథ్ బాబు, 4/5/26/51/1 శ్రీ గణేష్ నిలయం, ఫ్లాట్ నెం 4, 1వ లైన్, 2వ క్రాస్, నవ భరత్ నగర్, గుంటూరు-522 006, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

**ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ విజయ కాటన్ ట్రేడర్స్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు)** వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 4,34,40,000 (అక్షరాల నాలుగు కోట్ల ముప్పై నాలుగు లక్షల నలభై వేలు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 25.08.2022 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 15-05-2023**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ప్రజాశక్తి** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.21.05.2023న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **06.02.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.7,48,26,910.08 (అక్షరాల ఏడు కోట్ల నలభై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల పది రూపాయలు మరియు ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

**ఐటెం నెం-1:** గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డివిజన్, గుంటూరు మునిసిపల్ ఏరియా, చౌడవరం గ్రామం, డి.నెం: 13/1, సేల్ డీడ్ నెం. 9434/2015 తేది: 12.11.2015 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. **1.94 1/2 సెంట్లు లేదా 0.778 హెక్టార్లు భూమి.**
**ఐటెం నెం-2:** గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డివిజన్, గుంటూరు మునిసిపల్ ఏరియా, చౌడవరం గ్రామం, డి.నెం: 13/1, సేల్ డీడ్ నెం. 4197/2017 తేది: 25.09.2017 ప్రకారం శ్రీ మన్నవ హరినాథ్ బాబు పేరునగల ఎ. **0.45 సెంట్లు లేదా 0.18 హెక్టార్లు భూమి.** హద్దులు డీడ్ ప్రకారం.
**గమనిక: మౌలిక సదుపాయాల కోసం 33% తీసివేసిన తర్వాత పరిగణించబడే నికర విస్తీర్ణం 7765.50 చ॥గ॥.**

**తేది: 06.02.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
**(1). మెస్సర్స్ ఆవె మరియు ఎంటర్‌ప్రైజెస్,** ప్రొప్రయిటర్: ఇనగంటి అనిత, డి నెం. 2-19, చామల్లమూడి గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు-522003. **(2). శ్రీ షేక్ జాన్ సాహెబ్,** తండ్రి: పెద్ద లాల్ సాహెబ్, డి నెం. 2-1, చామల్లమూడి, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు-522002. **(3). శ్రీ ఇనగంటి లాల్ సాహెబ్,** తండ్రి: చాలు సాహెబ్, డి నెం. 2-19, చామల్లమూడి గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు-522002. **(4). శ్రీమతి షేక్ సైదా బీ,** భర్త: జాన్ సాహెబ్, డి నెం. 2-1, చామల్లమూడి, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు-522002. **(5). శ్రీమతి ఇనగంటి అనిత,** భర్త: ఇనగంటి లాల్ సాహెబ్, డి నెం. 2-19, చామల్లమూడి గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు-522006.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

**ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ ఆవె మరియు ఎంటర్‌ప్రైజెస్ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు)** వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.2,06,96,496.60 (అక్షరాల రెండు కోట్ల ఆరు లక్షల తొంభై ఆరు వేల నాలుగు వందల తొంభై ఆరు రూపాయలు మరియు అరవై పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 04.05.2021 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 30-07-2021**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **06.02.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.3,81,70,764.02 (అక్షరాల మూడు కోట్ల ఎనభై ఒక్క లక్షల డబ్బై వేల ఏడు వందల అరవై నాలుగు రూపాయలు మరియు రెండు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం.1:** గుంటూరు జిల్లా, గుంటూరు, వట్టిచెరుకూరు మండలం, చమ్మల్లమూడి గ్రామం & గ్రామపంచాయతీ, చమ్మల్లమూడి, డి. నెం: 255, డోర్ నెం.2-1, చమ్మల్లమూడి మెయిన్ రోడ్డు దగ్గర, **దాక్యుమెంట్ నెం. 5736/1981, తేది 29-05-1981 ప్రకారం 172.00 చ॥గ॥ విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ షేక్ జాన్ సాహెబ్, తండ్రి: పెద్ద లాల్ సాహెబ్.**
**ఆస్తి నెం.2:** ఫిరంగిపురం సబ్-జిల్లా, ఎడ్లపాడు మండలం, చెంఘీజ్‌ఖాన్ పేట గ్రామ పంచాయతీ, విశ్వమందిర్ రోడ్డు వెనుక, జెవెలెడిఎమ్ గార్డెన్స్, కొండవీడు శివారు, చెంఘీజ్‌ఖాన్ పేట, సర్వే నెంలు. 672/2 & 668, **ప్లాట్ నెం: 3 లోని 266.66 చ॥గ॥ ఖాళీ స్థలం. డాక్యుమెంట్ నెం. 2160/2013, తేది 18-11-2013. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ ఇనగంటి లాల్ సాహెబ్, తండ్రి: చాలు సాహెబ్.**
**ఆస్తి నెం.3:** ఫిరంగిపురం సబ్-జిల్లా, ఎడ్లపాడు మండలం, చెంఘీజ్‌ఖాన్ పేట గ్రామ పంచాయతీ, విశ్వమందిర్ రోడ్డు వెనుక, జెవెలెడిఎమ్ గార్డెన్స్, కొండవీడు శివారు, చెంఘీజ్‌ఖాన్ పేట, సర్వే నెంలు. 672/2 & 668, **ప్లాట్ నెం: 4 లోని 360.00 చ॥గ॥ ఖాళీ స్థలం. డాక్యుమెంట్ నెం. 2159/2013, తేది 18-11-2013. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ ఇనగంటి లాల్ సాహెబ్, తండ్రి: చాలు సాహెబ్.**
**ఆస్తి నెం.4:** గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, వట్టిచెరుకూరు మండలం, కట్రపాడు పంచాయతీ పరిధి, కట్రపాడు గ్రామం,డి. నెం.177/C నందు మొత్తం ఎ. 0.42 సెంట్లలోనున్న **239.00 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ షేక్ జాన్ సాహెబ్, తండ్రి: షేక్ పెద్ద లాల్ సాహెబ్.**
**ఆస్తి నెం.5:** గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, వట్టిచెరుకూరు మండలం, కట్రపాడు పంచాయతీ పరిధి, కట్రపాడు గ్రామం, డి. నెం.177/C నందు మొత్తం ఎ. 0.42 సెంట్లలోనున్న **1399.70 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ ఇనగంటి లాల్ సాహెబ్, తండ్రి: చాలు సాహెబ్.**

**తేది: 06.02.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

వార్త


పరాజయం నుంచి గుణపాఠం నేర్చుకోవాలి, విజయాల నుంచి వినయం అలవర్చుకోవాలి.

-దిజ్రేలి

# సంక్షోభంలో యువజనం!

మేధస్సును పంచేవాడు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగాఎంతో కష్టపడి చదువుకున్న చదువులు జీవనోపాధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో పాలకపెద్దలు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు.వారిలోఉత్సాహాన్ని నింపి జీవితం మీద ఆసక్తిని రేకెత్తించింది. కార్యోన్ముఖులను చేసేందుకు చర్యలు తీసుకోవాలనే విషయం పెద్దలకు తెలియంది కాదు. కానీ ఆవైపు అడుగులు పడడంలేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయేఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్తు గురించి మదనపడుతుంటారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతోశాస్త్ర, సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాళంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని మననేతలు ఎప్పుడూ వక్కాణిస్తూనే ఉంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్రబాధ్యత యువజన భుజస్కంధాలపైఉందని, సమాజాన్ని ముందుకునడిపేది, కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదంచేసేది యువజనులేనన్న విషయాన్ని పదేపదే పెద్దలు సెలవిస్తుంటారు. కాగితాలపై కలాల విన్యాసంతో అవి సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్దిఆర్థికంగా, సామాజికంగా సాంస్కృతికంగా యువజనులందరూ కలిసికట్టుగా కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పదేపదే చెబుతుంటారు. అందుకోసం ప్రధానంగా యువజనుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో సమగ్రమైన సత్వరచర్యలు చేపట్టలేకపోతున్నారు. దేశంలో ఒకరిద్దరు కాదు, కోట్లాది మంది విషయంలో చదువే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థులు ఎందరో పోలీసు,హోంగార్డు ఉద్యోగాలకు ప్రైవేట్‌వ్యాపార సంస్థల్లో క్లర్కులుగా చేరిపోతున్నారు. ఈ ఉద్యోగాలకోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడు తున్నారంటే అర్థం చేసుకోవచ్చు.ఈ ఆశల ఆరాటంలో దళారుల చేతుల్లో మోసపోయినవారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగమనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక సెక్యూరిటీతోపాటు అన్ని సౌకర్యాలు లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. పోటీ తట్టుకోలేనంతగా విస్తరించింది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు కొట్టుమిట్టాడుతున్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీకూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఈపోటీ పరీక్షలకోసం నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనంగడుపుతూ చదువే జీవన్మరణసమస్యగా పోరాటం చేస్తున్న యువతీయువ కులుపడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏఆధారం లేక నిరుత్సాహం అర్ధాకలితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడంలేదు. ఇప్పటివరకు మెడికల్,ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరిక్లాంటి యువతీయువకులు విదేశీబాటపట్టేవారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమవిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలుఅందించడానికి ఆరాటపడు తున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు అక్కడ పరిస్థితులు కూడా సానుకూలంగా లేవు. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాదాపు వలసవాదులపై యుద్ధమే ప్రకటించారు. వందమందికిపైగా అక్రమ వలసదారులంటూయువకులను సంకెళ్లు వేసిమరీ భారత్‌కు సైనికవిమానంలో పంపారు.ఇప్పుడు తాజాగా నిన్నటినుంచిబ్రిటన్‌లో కూడాఅలాంటి కార్యక్రమమే చేపట్టారు. ముఖ్యంగా ఒక పక్క చదువుకుంటూ ఖర్చుల కోసం పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్న అనేక మంది యువతీయువకుల పరిస్థితి అక్కడ ఆందోళనకరంగా ఉంది. ఇకప్రభుత్వం కల్పిస్తున్నస్వయం ఉపాధి కల్పన ఏ మేరకు అర్హులకు చేరుతున్నాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి.అటు ఉద్యోగాలురాక, విదేశాల్లో అవకాశాలు మూసుకుపోయి స్వయం ఉపాధిపథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకుపాల్పడుతున్న వారుకూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.

ఇతరులలో మీరు ఎత్తిచూపే లోపాన్ని, మీలో కూడా లేకుండా చేసుకోవాలి. ఇతరుల లోపాలే మంచి గురువులు.



సిసిరో

నిస్వార్థత ఎంత అధికంగా ఉంటుందో, విజయం అంత అధికంగా లభిస్తుంది.



రోజర్

# ప్రజావాక్కు



## రుణయాప్‌లతో పెరుగుతున్న ఆత్మహత్యలు

తెలుగురాష్ట్రాలలో సులభలోన్ యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ,ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో ఋణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈయాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంలోయువత మరీతొందరపాటు ప్రదర్శిస్తున్నారు. దీనినిఅలుసుగా చేసుకొని,ఋణాలను మంజూరు చేశాక, అసలువడ్డీ విధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీనీ సకాలంలో చెల్లించకపోతే, ఫోన్లుచేసిఅసభ్యకర, విచక్షణా రహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## కఠిన చర్యలు తీసుకోవాలి!

మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములను ఆక్రమించిన వైనంపై విజిలెన్స్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోవాలని నివేదిక ఇచ్చారు. ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మందిఅటవీ,ప్రభుత్వ భూములను ఆక్రమించారు. ప్రభుత్వం వద్ద అన్ని వివరాలున్నాయి. ఇంకా పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. ఉదాహరణకు పల్నాడు జిల్లాలో సరస్వతీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అటవీ భూములను కైంకర్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు.అలాగే తీర ప్రాంతంలో, కొల్లేరు సరస్సులో భూములను ఆక్రమించి చేపల చెరువులుగా మార్చిన వైనాలు వెలుగు చూస్తున్నాయి.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## బస్సులు నడపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ బార్డర్ జిల్లాలో ఉన్న బస్సులను నడపాలి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాల నుంచి హైదరాబాద్‌కు బస్సులు నడుపుతున్నారు. బార్డర్ జిల్లాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని పలు పట్టణాలతో వైద్యసేవలు, ఇతర కార్యకలాపాలకొరకు ఆధారపడాల్సి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ వారు బస్సులు నడిపితే చాలా బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## దద్దరిల్లిన దండకారణ్యం

దద్దరిల్లిన దండకారణ్యంమరో దహనకాండగా మారి31 మంది మావోయిస్టులు హతమయ్యారనే వార్త హృదయాన్ని కలచివేసింది.వీరు అడవుల బాటపట్టి తుపాకులను చేతబట్టి సాధించేదేమిటి. వారనుకుంటున్న రాజ్యం రాదు. దశాబ్దాలుగా వారు పోరాటంలో అసువులుబాస్తున్నారు. కొత్తవారు చేరుతున్నారు. ఎదురుదాడిలో చనిపోతున్నారు.దీనికి అంతం లేకుండా పోతున్నది. గడిచిన నలభైరోజులలో సుమారు80మంది మావోయిస్టులు మరణించారన్న వార్తకన్నవారికి కడుపుకోతగా మిగిలిపోతుంది.ఎన్కౌంటర్లలోరక్షకభటులుకూడా హతులవుతున్నారు. నక్సలైట్లనబడే మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి రమ్మని ప్రభుత్వాలు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా వచ్చేదెంతమంది? వయసు మీదపడినవారో,అనారోగ్యం పాలైన వారో వచ్చి లొంగిపోతున్నారు. మావోయిస్టులు కూడా మనలాంటి మానవులే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## వారిని చూసైనా నేర్చుకోండి

తెలంగాణలో ఏదైనా పథకానికి అంకురార్పణ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నోటనుండి ఒక మాటరావడం బీఆర్ఎస్, బిజెపి నాయకులు రేవంత్‌రెడ్డిపై ఒంటికాలుపై లేవటం జరుగుతోంది. ప్రభుత్వం పని చేయడం, పథకాలు ప్రారంభించడమే తప్పు అన్నట్టుగా వారు మాట్లాడుతున్నారు. అసలు పథకం ఏమిటి? ఎలా ఉంది? ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అని ఆలోచించకుండా విమర్శిస్తున్నారు. అలాఅని అందరు ఇలా లేరు. బిజెపి సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి విద్యాసాగర్‌రావు హైడ్రా ఏర్పాటు, మూసీ ప్రక్షాళన కోసం చర్యలు చేపట్టడం మంచిదేనని ముఖ్యమంత్రి ప్రశంసించారు.ఎవరైనాగాని మంచి పనులు చేస్తుంటే మెచ్చుకోవటం, ప్రోత్సహించడం ఉత్తమ సంస్కారం అనిపించుకుంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఆప్ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలి

ఆప్ ఓటమికి కారణాలు ఏమిటి?చీపురు పట్టి అవినీతిని ఊడ్చేస్తాం అని ప్రకటించినప్పుడు సామాన్య మధ్యతరగతి ప్రజలు నమ్మినారు. వారు కొంత ఆశాభావాన్ని వ్యక్తం చేసినారు. కానీ కాలం గడుస్తున్నా కొద్దీవ్యక్తి కేంద్ర రాజకీయాలు పెరిగిపోవడం స్వయంగా కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో చిక్కుకోవడం స్వాతి మాలివాల్ ఉదంతం తో ఆప్ ప్రతిష్ట దిగజారిపోయింది. ఆప్ పార్టీగాఅస్తిత్వంను నిలబెట్టుకోవడానికిప్రయత్నం చేయాలి.

-భారత అవినాష్,జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పాలకులూ, ప్రతిపక్షాలూ ధోరణి మార్చుకోవాలి

*దేశంలో సమస్యల మాట అటుంచి సామరస్య ధోరణి కూడా కొరవడటం దురదృష్టకరం. గ్రామాలలో రచ్చబండలు ఎందుకంటే గ్రామపెద్దలు అక్కడ సమావేశమై సమస్యల అవగాహనతో అనునయ వాతావరణంలో సాధ్యమైనంతవరకూ గ్రామ ప్రజల హితవు కోసం ఏకపక్ష ధోరణితో కాకుండా, ఏకగ్రీవంగా పరిష్కారాలు సాధించటానికే! అదే ధోరణి ప్రజల వాణిని ప్రతిబింబించే పార్లమెంటులో ఎందుకు అవలంబించకూడదు. వ్యక్తులు, పార్టీల మధ్య ఉన్న రాజకీయ శత్రుత్వాలకు ప్రజలను బలిచేయకూడదు. ప్రగతిని దూరం చేసుకోకూడదు. ఎన్నికలు ఆయుధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను 76 యేళ్ల నుంచి విజయవంతంగా ఏర్పాటు చేసుకుంటున్న మనం, మన రాజకీయ నాయకులు ఈ చిన్న సత్యాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. పట్టువిడుపుల ధోరణి ఎందుకు ప్రదర్శించలేకపోతున్నారు. అందుకే రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాల్సిన అవసరం పార్టీలకూ పాలకులకూ ఏర్పడింది.*



రావులపాటి సీతారాంరావు

ఢిల్లీలో ఎన్‌డిఏ కూటమి మ్రోగించిన విజయదుందుభితో ఆమ్ ఆద్మీపార్టీ ఊడ్చిపెట్టుకొని పోయింది. ప్రస్తుత ముఖ్యమంత్రి తప్ప హైప్రొఫైల్ కేజ్రీవాల్‌తోసహా అంతా మట్టికరవడం పోల్‌స్టర్స్ ఊహించి సర్వేలలో ప్రకటించినా, సర్వేలు ఎప్పుడు నిజమవుతాయో, ఎప్పుడు నవ్వులపాలవుతాయో తెలియని పరిస్థితి వల్ల, ఫలితాలు వెలువడే దాకా, నిజానికి ఎన్.డి.ఏ కూడా సందిగ్ధంలోనే ఉంది. బీహార్ ఎన్నికలలో కూడా ఎన్.డి.ఏ అధికారాన్ని జారిపోనివ్వదన్న అంచనాలతోనే ఉన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామాతో ప్రసిడెంట్ పాలన తథ్యమనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలోని పాలకులు మరింత ఉదారంగా ఉంటే బాగుంటుందని రాజకీయ పరిశీలకులు తలపండిన మేధావులు ఆశిస్తున్నారు. గెలుపు గుర్రాలు చేరాల్సిన చోటుకే చేరుకున్నాయి. కొన్నాళ్లు రాజకీయాలనూ గెలుపు గుర్రాలనూ కట్టేసి ఎన్నికలే ధ్యేయంగా భావించని రీతిలో దేశంలో సామరస్య ధోరణి నెలకొల్పటం అవసరం అని ప్రజలు భావిస్తున్నారు. లోక్‌సభలో, రాజ్యసభలో అంటే పార్లమెంటులో జరుగుతున్న డిబేట్లలో ముష్టి యుద్ధాలే ముఖ్యస్థానాన్ని ఆక్రమించుకుంటున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల వాణిని ప్రతిబింబించే ప్రతినిధుల పాత్ర తృప్తికరంగా ఉంటేనే వారిని ఎన్నుకున్న ప్రజలు సంతోషపడి ఆ ప్రతినిధులను గుర్తించి మరోసారి పార్లమెంట్‌కు పంపటమో, లేని పక్షంలో కాదని వేరే ప్రతినిధులని ఎన్నుకోవటమో చేయగలరు. ఆ అవకాశాన్ని ఇటు పాలకవర్గం అటు ప్రతిపక్షాలూ ఏమాత్రం గుర్తించకుండా వీధిపోరాటాలను, నల్లాల దగ్గర తగాదాలను రెండు సభలలోనూ జ్ఞప్తికి తెచ్చే విధంగా డిబేట్లు నడుపుతున్నారేమో అన్న అనుమానం చాలా మంది విజ్ఞులకు కలుగుతున్నది. పార్లమెంటు సభ్యులుగా ఉన్న పాలకవర్గాన్ని, ప్రతిపక్షాలనూ ఎవర్నీ తప్పుపట్టలేము. రాజకీయ సంస్కృతి ఆ విధంగా రూపుదిద్దుకున్నప్పుడు విజ్ఞత ఉన్న కొద్దిమంది పార్లమెంట్ సభ్యులు మాత్రం ఏం చేయగలరు? 2014లో ప్రధాన మంత్రిగా అధికారంలోకి వచ్చిన మోడీ కొన్ని అద్భుతాలు చేయబట్టే ఇప్పటికీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. రాష్ట్రాలలో ఎన్.డి.ఏను అసెంబ్లీ ఎన్నికలలో గెలిపిస్తున్నారు. అంతర్జాతీయంగా భారతదేశాన్ని ఒక శక్తిగా ఆవిర్భవింపచేసే ప్రయత్నంలో అహర్నిశలూ కృషి చేస్తూనే ఉన్నారు. అయితే వారి శ్రమ అంతా ఏకాభిప్రాయం దిశగా సాగకుండా, తమ కూటమి అధికారంలో ఎల్లకాలమూ ఉండాలన్న రీతిలో సాగుతున్నదా అన్న విమర్శను తిప్పికొట్టే ప్రయత్నాలు చేయకపోవడంవల్ల రాజకీయ పార్టీలు అసహనానికి గురి అవుతున్నాయి. ఇలాంటి సందర్భాలలోనే గడిచిన కాలంలోని ప్రధాన మంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, వాజ్‌పాయ్, పివి నర్సింహారావు లాంటి వారు ఎప్పటికప్పుడు పార్లమెంటులో అవకాశం దొరికినప్పుడల్లా అన్ని సమస్యలను సాకల్యంగా చర్చించడానికి సమయం తీసుకొనేవారు. తమ పార్టీకి తిరుగులేని బలంఉన్నా, చిన్నాచితకా ప్రతిపక్షాలనూ, ప్రధాన ప్రతిపక్షాన్ని, సంఖ్యతో, బలంతో నిమిత్తం లేకుండా సద్విమర్శలను, సహేతుకతను, స్వీకరించటమేకాకుండా కావల్సిన నివారణలు అడిగినా, అడగకపోయినా ఇస్తూ అధికారం అంతా ప్రజల కోసం, పాలకులు ఉన్నది ప్రజలను సమదృష్టితో చూస్తూ వారి ప్రగతికి పాటుపడటం కోసమే అన్న స్పష్టమైన సంకేతాలన్నీ, సందేశాన్ని, పార్లమెంటును వేదికగా చేసుకొని ఇచ్చేవారు. కొన్ని సందర్భాలలో ఖండితంగా ఉండటమే కాకుండా ప్రతిపక్షాలను అవసరమైనప్పుడు ఎండకట్టడానికి ఎన్నడూ వెనుకాడకపోయేవారు! అలాంటి వాతావరణం ఇప్పుడు ప్రధానపార్టీ, అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ఎందుకు కల్పించలేకపోతున్నది అన్న ప్రశ్నకు మేధావులూ,



విజ్ఞులు, ప్రజల్లో కూడా జవాబుదొరకక, చర్చల్లో ఎడతెగని రీతిలో నలుగుతున్నది. ఎన్.డి.ఏ ప్రభుత్వం, నాయకులు సబ్‌కావికాస్ లాంటి స్లోగన్లు సమయం దొరికినప్పుడల్లా వినిపిస్తున్నారు. కానీ ఆచరణలో ఆ దృక్పథంతో ముందుకు సాగటం లేదా అన్న అనుమానాన్ని కలిగిస్తున్నారు. అడ్డంగా పెరుగుతున్న ఆ మబ్బుతెరను తొలగించాల్సిన బాధ్యత నిస్సందేహంగా పాలకులదే. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలులేవనెత్తుతున్న విషయాలు, చేస్తున్న సద్విమర్శలకు సహేతుకంగా సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!చాలా కీలకమైన సంఘటనలు భారతదేశపు వలసదారులను సంకెళ్లతో అమెరికా బహిష్కరించి వారిని సంకెళ్లతో ఆర్మీ విమానాల్లో త్రిప్పి పంపటం ఎంతోమంది భారతీయుల హృదయాలను కలచివేసింది. వారి దేశంలో అది చట్టంకావచ్చు కానీ ఇతర దేశాలతో సరైన సంబంధాలు కొనసాగించడానికి మోడీని ముఖ్య స్నేహితుడిగా భావించే అధ్యక్షుడు ట్రంప్ కొంత సంయమనంతో కనీసం మనదేశంలో వారిని వదిలిపెట్టేటప్పుడయినా సంకెళ్లు లేకుండా చేర్చాల్సిందిపోయి కొత్తగా పదవిలోకి వచ్చానన్న అహంకారంతో అలాంటి రీతిలో ప్రవర్తించినప్పుడు ఆ సమస్య ప్రతిపక్షాలు లేవనెత్తినప్పుడు ఆ సమస్యకు సూటిగా సమాధానం ఇవ్వకుండా దాట వేయడం ఎంతవరకు సబబు? ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో జరిగిన ఘోరమైన తొక్కిసలాట దుర్ఘటనలో ఏదీ సరైన అవగాహనతో కూడిన సమాధానం? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన చర్చలో మనదేశం సాధిస్తున్న పురోగతి వివరాలు ఎక్కడ? ప్రభుత్వం బాధ్యత తీసుకున్న విధానం ఈ విషయాల్లో దేవాలయం లాంటి పార్లమెంటులో ప్రస్ఫుటంగా ప్రతిబింబించకపోవడం చాలా మందికి అసంతృప్తిని కలిగించిన మాట నిజం! రామ మోహన్ నాయుడు లాంటి కేంద్రమంత్రి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే తీరు డిబేట్లలో ప్రదర్శించే సంయమనం ముఖ్యంగా కొట్టొచ్చేట్లు కనపడే విషయ పరిజ్ఞానం పోల్చకూడదు కానీ చాలా మంది కేంద్రమంత్రుల్లో కనపడకపోవటం పార్లమెంటు ప్రొసీడింగ్స్ నిశితంగా పరిశీలించే వారికి అసంతృప్తినే మిగులుస్తున్నది. ప్రధాన మంత్రి ఏంచెప్పినా ప్రతిపక్షాలపై విమర్శలు చేసినా, ఘాటుదనం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే పైచేయి సాధించగలుగుతున్నారు. అయితే కొత్తగా ఎన్నికయిన ప్రియాంక గాంధీ, రాజకీయాల్లోని లోతును అనుభవంలోకి తెచ్చుకుంటున్న రాహుల్ గాంధీ, సుస్తీతో కాలం వెళ్లబుచ్చుతున్న తల్లి సోనియాల మీద వారువేస్తున్న విసుర్లు చాలా మందికి నచ్చకపోవచ్చు. కానీ లోక్‌సభ నాయకుడిగా డిబేట్లలో ఆధిపత్యాన్ని ప్రదర్శించే విధానాన్ని మాత్రం తప్పుపట్టలేదు. సీరియస్‌నెస్‌ను ఆయుధంగా కాకుండా హాస్యాన్ని మాటల్లో జోడిస్తే మరింత రంజుకట్టే అవకాశం ఉంటుందేమో! ప్రతిపక్షాల మీద చేసే విమర్శలు, మాట విరుపులు, అర్థవంతంగా రూపుదిద్దుకొని మరింత గౌరవాన్ని పాలకవర్గానికి దక్కిస్తాయి. అయితే పార్లమెంట్ డిబేట్లల్లో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్మును లాగటం ప్రతిపక్షాలతోసహా ఎవరికీ శ్రేయస్కరం కానేకాదు! అన్నిటినీ మించి విదేశాంగ విధానం ఇంకా సమగ్ర స్పష్టత సమకూర్చుకున్నట్లు లేదు. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్-అమెరికా వలసవాదుల సమస్య పట్ల అవలంబించిన పద్ధతులు మన విదేశాంగ విధానాన్ని సరైనరీతిలో స్పష్టపరచటం లేదని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. ఆ లోటుపాట్ల విమర్శ ఎంతవరకు సమంజసమో పూర్తి అవగాహన లేకుండా అంచనా వేయటం తగదు కానీ మన విదేశాంగ శాఖ విధానాల రూపకల్పనపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకతను ఎవరూ కాదనలేరు. దేశంలో సమస్యల మాట అటుంచి సామరస్య ధోరణి కూడా కొరవడటం దురదృష్టకరం.గ్రామాలలో రచ్చబండలు ఎందుకంటే గ్రామపెద్దలు అక్కడ సమావేశమై సమస్యల అవగాహనతో అనునయ వాతావరణంలో సాధ్యమైనంతవరకూ గ్రామ ప్రజల హితవు కోసం ఏకపక్ష ధోరణితో కాకుండా, ఏకగ్రీవంగా పరిష్కారాలు సాధించటానికే! అదే ధోరణి ప్రజల వాణిని ప్రతిబింబించే పార్లమెంటులో ఎందుకు అవలంబించకూడదు. వ్యక్తులు, పార్టీల మధ్య ఉన్న రాజకీయ శత్రుత్వాలకు ప్రజలను బలి చేయకూడదు. ప్రగతిని దూరం చేసుకోకూడదు. ఎన్నికలు ఆయుధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను 76 యేళ్ల నుంచి విజయవంతంగా ఏర్పాటు చేసుకుంటున్న మనం, మన రాజకీయ నాయకులు ఈ చిన్న సత్యాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. పట్టువిడుపుల ధోరణి ఎందుకు ప్రదర్శించలేకపోతున్నారు. అందుకే రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాల్సిన అవసరం పార్టీలకూ పాలకులకూ ఏర్పడింది. ●

# స్మార్ట్ ఆలోచనలతో ఉత్పాదకతకు ఊతం!

బి. మధుపాళి

పన్నెండు ఫిబ్రవరి 1958న ఏర్పడిన జాతీయ ఉత్పాదకత కౌన్సిల్ (నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్)కు గుర్తుగా ప్రతి ఏటా 12 ఫిబ్రవరిన జాతీయ ఉత్పాదకత దినం (నేషనల్ ప్రొడక్టివిటీ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వ్యక్తి నుంచి బడా పరిశ్రమల వరకు వారివారి ఉత్పాదకతను పెంచి పోషించడానికి అనునిత్యం కావలసిన నాణ్యతపైదృష్టి,ఆరోగ్యకర పోటీతత్వం, క్రియాశీలత, మానవ వనరుల అభివృద్ధి, విలక్షణ ఆవిష్కరణలు లేదా ఇన్నొవేషన్‌లకు ప్రోత్సహించి, పెద్దపీట వేస్తూ సుస్థిర దేశాభివృద్ధికి బాటలు వేయడాన్ని జాతీయ ఉత్పాదకత దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. ఆధునిక డిజిటల్ ఏఐయుగం అందిపుచ్చుకున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సాంప్రదాయ పద్ధతులకు అవసరమైన సవరణలు చేసుకుంటూ ప్రగతి పరుగులు పెట్టించాలనే ఉద్దేశంతో జాతీయ ఉత్పాదకత దినం2025 ఇతివృత్తంగా ఆలోచనల నుంచి ప్రభావితం కావడం స్టార్టప్‌ల్లో పోటీతత్వం పెంచడానికి మేధోసంపత్తి పరిరక్షణ' అనే అంశాన్ని తీసుకున్నారు. జాతీయాభివృద్ధి పరుగులు పెట్టించడానికి మనలో ఉద్భవించిన విలక్షణ ఆలోచనలు, ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో ఆచరణలో పెట్టడం నేటి కనీస అవసరంగా మారిందని ఈ వేదికలు వివరిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధి,ఆవిష్కరణలు, పరిశ్రమల్లో ఆరోగ్యకర పోటీతత్వం, దీర్ఘకాలిక విజయాలకు మేధోసంపత్తిని రక్షించుకోవడం, వినూత్న ఆలోచనలకు ఆజ్యం పోయడం లాంటివి సుసాధ్యం చేయడానికి వ్యక్తులు, మేధావులు, విద్యావేత్తలు,పాలసీ మేకర్స్,పరిశ్రమలు కృషి చేయడం అవసరమని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. జాతీయ ఉత్పాదకత దినం రోజున అంకురసంస్థలను ప్రోత్సహించడానికి పరిశ్రమల్లో లేదా కంపెనీల్లో కార్యశాలలు,వెబినార్లు, ఆన్‌లైన్ పోటీలు,హాకథాన్లు, కేసుస్టడీస్, సిఎస్ఆర్ చొరవ, ఐపిఆర్ రిజిస్ట్రేషన్లు, అర్హులకు అవార్డులు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఉత్పాదకత అంటే తక్కువసమయంలో ఎక్కువ ఉత్పత్తులు చేయడం మాత్రమేకాదని, మనం స్మార్ట్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం, నవ్యఆలోచనలను ఆచరణలో పెట్టడం,భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని నూతన ఆవిష్కరణలకు ఆజ్యంపోయడం కొనసాగాలని గమనించాలి. ఈమార్గంలో ఔత్సాహికులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆవిష్కర్తలు, సృజనశీల మేధావులు తమతమ పరిధిలో ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని భావించాలి. నేటి నవ్య ఆలోచనలు, ఆవిష్కరణలను సత్వరమే ఆచరణలో పెడుతూ, నేటి టెక్నాలజీ రేపు అవుట్‌డేట్ అవుతుందని గమనించి తమతమపరిధిలో ఉత్పాదకత పెంచడానికి అందరు కృషిచేస్తే ప్రపంచ దేశాల్లో స్టార్టప్‌ల హబ్‌గా భారతం గుర్తించబడుతుంది. ●

# కొనసాగుతున్న విశాఖ ఉక్కు ఉద్యమం

రామ కిష్టయ్య సంగన భట్ల

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్దఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో,కేంద్రప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి నాలుగేళ్లు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి.అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20ఎకరాల భూమినిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ.3897.28 కోట్ల అంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురుకావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవడానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డికృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ కో సమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూపకల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్తుల పట్టణానికి శంకుస్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ నుండి విడివడిగా గుర్తింపు పొందినది. వైజాగ్ స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీదారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడింది. 1987డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది.అప్పటికి



నిర్మాణ వ్యయం రూ.9 వేలకోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికరలాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతరసంస్థలపై ఆధార పడటంతో 1998-2000 సం॥లో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కుఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశవిదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80 శాతం,జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6ఎం.టిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం.టికి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదాపొందినది. కర్మాగారం విస్తరించి ఉన్నప్రాంతం, భారతదేశం, ఆసియా మైనర్‌లలోనే అతిపెద్దది. సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖ పట్నం స్టీల్‌ప్లాంట్ ముడి పదార్థాలకొరత, కొవిడ్ 19 మహమ్మారి,మార్కెట్ తిరోగమన కారణాల వల్ల 7.3మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గింది. విశాఖస్టీల్ ప్లాంట్‌కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడంవల్ల ఏటావిశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటాస్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడి సరుకు సమకూర్పులేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గుసరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధారపడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణత్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటుపరం కావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. 'విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్సీపీతో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. విశాఖస్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభు త్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తూనే ఉన్నారు. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిలపక్ష సమావేశాలు, కోటిసంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉధృతం అవుతున్నాయి. విశాఖఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీనాటికి నాలుగేళ్ళు పూర్తయింది. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకోవాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగుతుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తున్నారు. ●

MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 10:21 AM Page 1



గుంటూరు వార్త

## గుంటూరు జిజిహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

గుంటూరు తూర్పు, కార్పోరేషన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : కుమారి, ప్రభావతి అనే ఇద్దరు మహిళలు (ఒకరు కృష్ణా జిల్లా ఇంకొకరు గుంటూరు జిల్లా వాసులు) గుండె నొప్పితో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రావడం జరిగింది. వారికి గుండె నాళాలలో కాల్షియం ఏర్పడి రక్త నాళాలు మూసుకోవడం ప్రభుత్వ వైద్యశాలలోని కార్డియాలజీ విభాగం వారు దానిని త్వరితగతిన గుర్తించి ఇంట్రా వ్యాస్కులర్ అల్ట్రాసౌండ్ పద్ధతిని ఉపయోగించి కాల్షియం గడ్డలను ముక్కలు మేసి రక్తనాళాలను శుభ్రం చేసి రక్త ప్రసరణ జరిగే విధంగా చేసి రోగుల ప్రాణాలను కాపాడటం జరిగింది. ఇలాంటి వైద్యం బయట ప్రైవేట్ అసుపత్రిలో చేస్తే సుమారు రూ.3.5 లక్షలు ఖర్చవుతుంది. అలాంటి వైద్యాన్ని ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా ప్రభుత్వ వైద్యశాలలో చేసిన కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ నతాని శ్రీకాంత్, విభాగ వైద్యులు డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ శివశంకర్, నర్సింగ్ సిబ్బందికి కార్డియాలజీ విభాగ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ శుభాకాంక్షలు తెలిపారు. రోగులు కుమారి, ప్రభావతి తమకు వైద్యం అందించిన కార్డియాలజీ విభాగం గుంటూరు ఆసుపత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ, కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీకాంత్, విభాగ వైద్యులు డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ శివశంకర్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు తక్షణం ప్రారంభించాలి : కమిషనరు

గుంటూరు, కార్పోరేషన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : నగర పరిధిలోని రెడ్డిపాలెం - ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు ప్రజా సౌకర్యార్థం తక్షణం ప్రారంభించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ తమ రోజువారీ పర్యటనలో భాగంగా ఇన్నర్ రింగ్‌రోడ్డు, రెడ్డిపాలెం, గోరంట్ల, హిమనినగర్, సరస్వతీనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను రెడ్డిపాలెం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్‌ఓబి పనులు ప్రారంభమైతే నగరంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవు తుందని, అందులో భాగంగా ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధి వేగంగా చేపట్టాలని ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. రెడ్డిపాలెం రోడ్ చాలా కీలకమని, రోడ్డు నిర్మాణ పనుల జాప్యంపై ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రస్తుతం ఉన్న కొలతలతోనే రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విస్తరణ పనులు పూర్తి అయిన అనంతరం బ్యాలెన్స్ రోడ్ నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పర్యటనలో ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ రమేష్‌బాబు, ఏసిపి మల్లిఖార్జున, ఆర్ఓ రవికిరణ్‌రెడ్డి, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, టిపిఎస్‌లు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టరు, ఎస్పీ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీ కె.శ్రీనివాసరావులు ఈ నెల 27వతేదీన నిర్వహించే ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లనుమంగళవారం పరిశీలిం చారు. పట్టణం లోని పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సత్తెనపల్లి లోని బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం, ముప్పాళ్ళ మండలంలోని జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, రాజుపాలెంలోని పోలింగ్ కేంద్రాన్ని, నకరికల్లు జెడ్పీ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని వారు తనిఖీ చేశారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నిరంతర విద్యుత్ అందిం చాలని, మంచినీటిని వసతిని కల్పించాలన్నారు. క్యూలైన్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సమయంలో ఓటర్లు ఎండ తీవ్రతకు ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, ఎస్పీలు సూచించారు.



## రసవత్తరంగా సాగుతున్న ఐఏ అండ్ ఏడి సౌత్ జోన్ టోర్నమెంట్

గుంటూరు కలక్టరేట్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :: ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరి ఏసిఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఐఏ అండ్ ఏడి సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్-2025లో భాగంగా రెండోరోజు జరిగిన రెండు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి.మంగళవారం ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల జట్టు, తమిళనాడు రాష్ట్ర జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది.టాస్ గెలిచిన తమిళనాడు జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకోగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా-తెలంగాణ రాష్ట్ర జట్టు నిర్ధేశిత 20ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది.ఆంధ్రా-తెలంగాణ జట్టు బ్యాట్స్‌మెన్ యష్ కొఠారి 57బంతుల్లో మూడు సిక్స్‌లు,ఏడు ఫోర్లతో 77 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు.తరుణ్ 27 పరుగులు చేశారు.తమిళనాడు జట్టుకు చెందిన అశ్విన్ బాలాజీ 4ఓవర్లలో 39రన్స్ ఇచ్చి 2వికెట్లు పడగొట్టగా రవితేజ డిబి 4ఓవర్లలో 45పరుగులిచ్చి 2వికెట్లు తీశారు.రాహుల్ బుద్ధి 1వికేట్ తీసి 12పరుగులు ఇచ్చారు.అశ్వత్ శ్రీధర్ 3ఓవర్లలో కేవలం 6పరుగులిచ్చి 1వికెట్ తీసి స్కోర్ కట్టడి చేయడంలో కీలకపాత్ర పోషించారు.అనంతరం 155 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన తమిళనాడు జట్టు ఐదు వికెట్ల తేడాతో ఆంధ్రా,తెలంగాణ జట్టుపై విజయం సాధించింది. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడకారులను సీనియర్‌డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు,కిషోర్ రెడ్డి,ఆర్.శ్యామ్,రాకేష్ నాయక్,ఎన్.నిఖిలలు అభినందించారు.మెరుగైన ఆటతీరు కనబర్చిన టీమ్‌ను ప్రశంసించారు.



## ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డాక్టర్ పి.విజయ

గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త : ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలక్ట్ డాక్టర్ పి.విజయ ఫిబ్రవరి 5నుంచి 7వ తేది వరకు లాస్ ఏంజెల్స్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఆహ్వానిత స్పీకర్,డాక్టర్ విజయ "భారతదేశంలో స్ట్రోక్ సేవల పురోగతి నాణ్యమైన చికిత్స, ఉత్తమ పద్దతులు మరియు కొత్త విధానాలు" అనే అంశంపై ప్రసంగించారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ మరియు అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సింపోజియంలో భారతదేశంలో ప్రామాణిక స్ట్రోక్ సంరక్షణ విధానాలు మరియు అక్రెడిటేషన్ ప్రక్రియలు పక్షవాత పేషంట్లకు ఎలా మెరుగైన ఫలితాలను సాధించగలవో ఆమె వివరించారు. అంబులెన్స్‌లోనే సిటీ స్కాన్ ఎంఆర్ఐ స్కాన్ చేయడం ద్వారా పేషంట్‌ను ఆస్పత్రికి తరలించే లోపే క్లాట్ బస్టింగ్ మందులను ఇవ్వగలిగే విధానాలను గురించి చర్చించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో పక్షవాతం తక్కువ సమయంలో నిర్ధారణ చేసి,నిర్దుష్టమైన చికిత్స అందించే అవకాశాలు విస్తరిస్తున్నాయి.స్త్రీలలో హార్మోన్ మార్పుల ప్రభావం మూలంగా వచ్చే ప్రత్యేకమైన పక్షవాతాల గురించి విశదంగా చర్చించారు.



## రోడ్డు నిర్మాణానికి మహర్దశ
### ఫలించిన తెదేపా నేతల కృషి

కారంపూడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఏళ్ల తరబడి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు తెలుగుదేశం పార్టీ నేతల కృషి ఫలితంగా రోడ్డు నిర్మాణానికి మహర్ధశ కలిగింది. మండలంలోని చినగార్లపాడు గ్రామంలో 40 సంవత్సరాల నుంచి వాడకంలో లేని రోడ్డును బాగు చేయించి తెదేపా కార్యకర్తలు తమ ఇళ్ల ముందు దారి వదిలి పెట్టడంతో రోడ్డు నిర్మాణం ఎట్టకేలకు నిర్మించనున్నారు. గ్రామ తెదేపా నేతలు బత్తుల హరి, చల్లా యేసుబాబు, బత్తుల శ్రీనుల కృషి ఫలించింది.



## ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన

గుంటూరు కలక్టరేట్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త : ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలనా మంగళవారం కలెక్టరేట్‌లో విసి సమావేశ మందిరంలో జరిగింది.అభ్యర్థుల సమక్షంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు వి.కరుణ,రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ చేపట్టారు.ఈ నామినేషన్ల పరిశీలనలో 30మంది అభ్యర్థుల నామినేషన్లను అంగీకరించడం జరిగింది.10మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు.నామినేషన్ల పరిశీలన కార్య క్రమంలో సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,సహాయ రిటర్నింగ్ అధికారి మరియు డిఆర్ఓ షేక్ ఖాజావలి,డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి,కలెక్టరేట్ ఎన్నికల విభాగ సిబ్బంది,అభ్యర్థులు పాల్గొన్నారు.



## నిబంధనలను అతిక్రమించిన నిర్వాహుకుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : బాపట్ల జిల్లా ఎస్పీ

బాపట్ల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: నిబంధనలను అతిక్రమించిన నిర్వాహుకుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.సోమవారం రాత్రి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాల లను జిల్లా పోలీస్ అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ లను జిల్లా పోలీస్ అధికారులు తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. రికార్డులను పరిశీలించి, ఇతర ప్రాంతాల నుండి వచ్చి బస చేస్తున్న వారి సమాచారం తెలుసుకోవడం జరిగిందన్నారు. వారిలో గతంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరైన ఉన్నారనే సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. హోటళ్ళు, లాడ్జీలు, రిసార్ట్స్ లలో బస చెయ్యడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి, వారి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహుకులకు సూచించారు. ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏ పని మీద వచ్చారు, ఎన్ని రోజులు పాటు బస చేస్తారు వంటి వివరాలను క్షుణ్ణంగా రికార్డులలో పొందు పరచాలన్నారు. ఎవరైనా వివరాలను వెల్లడించడానికి నిరాకరిస్తే వెంటనే స్థానికి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వచ్చి పోయే వారు స్పష్టంగా కనిపించే విధంగా నిర్వాహకులు తగిన విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్న అట్టి వారికి ఆశ్రయం కల్పించరాదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యాజమాన్యం పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అసాంఘిక కార్యాలపాలను, నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో తరచు సోదాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, నిర్వాహుకులు సహకరించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరురుతున్నా, జరిగే అవకాశం వున్న వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.



## ఉన్నత విద్యామండలి చైర్మన్‌తో పిసెట్ కన్వీనర్ పాల్‌కుమార్ భేటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త : వర్సిటీ వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి పిసెట్) 2025 కు సంబంధించి కన్వీనర్‌గా నియమించినందుకు మధు మూర్తికి పాల్‌కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.పి సెట్ నిర్వాహణకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 20సార్లు బాధ్యత తీసుకోవడం అభినందనీయమని మధుమూర్తి అన్నారు.కాగా పాల్‌కుమార్ కన్వీనర్‌గా 6వసారి బాధ్యతలు నిర్వహించనున్నారు.



## ఇరువురు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

తాడేపల్లి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త : స్థానికంగా దొంగతనాలకు పాల్పడుతున్న రెండు కేసులకు సంబంధించి ఇద్దరు యువకులను అదుపులోనికి తీసుకున్న తాడేపల్లి మరియు గుంటూరు సీసీఎస్ పోలీసులు.తాడేపల్లికి చెందిన చల్లా నాగరాజు,బోర దుర్గారెడ్డిలను అదుపులోనికి తీసుకొని వారి వద్దనుండి 174గ్రాముల బంగారం, రూ.60వేల నగదు,ఆపిల్ ఫోన్ కలపి మొత్తం విలువ రూ.16లక్షలు,బైక్‌స్వాధీనం .జల్సాలకు చెడు వ్యసనాలకు బానిసలై ఇంటిలో ఎవరులేని సమయంలో తాళాలు పగులకొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారని డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.

## శ్రీహాస్పటల్‌తో ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంఓయు

మంగళగిరి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త : గుంటూరు శమిస్టా హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆస్పత్రి యాజమాన్యంతో ఏపి ఎ స్ఆర్ఎం యూనివర్సిటీ మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.బయోలాజికల్ రీసెర్చ్,వ్యాధి నిరోధక పరీక్షల నిర్వహణ,క్లినికల్ ఫేజ్ థెరపీ,లేబరోటరీ సదుపాయాల కల్పన,వర్క్‌షాప్ నిర్వహణ,.పాటు అకడమిక్ అండ్ రీసెర్చ్ కొలాబరేషన్ అభివృద్ధి వంటి అంశాలపై రెండు సంస్థల మధ్య సమగ్రమైన ఒప్పందం కుదరినట్లు శ్రీ హాస్పటల్‌కు చెందిన ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్,డాక్టరఖ్ కళ్యాణ్ చక్రవర్తిలు ఎంఓయు పత్రాలపై సంతకాలు చేశారు,రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం వల్ల బయోలాజికల్ రీసెర్చ్ అభివృద్ధి జరుగుతుందని ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో శ్రీ హస్పటల్ నుంచి విచ్చేసిన డాక్టర్ సందీప్,డాక్టర్ రవితేజ,డాక్టర్ వరుణ్,డాక్టర్ రామకృష్ణలతో పాటు వర్సిటీకి చెందని డీన్ డాక్టర్ సివి టామి,ప్రొపెసర్ రంజిత్ థాపా (రీసెర్చ్ ) డాక్టర్ జయశీలన్,డాక్టర్ అనిల్ కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## జెఇఇ మెయిన్స్‌లో 99.37శాతం ర్యాంకు సాధించిన వివేక విద్యార్థి

తెనాలి, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త) : ప్రైవేటు కంపెనీలో సాధారణ కూలీగా పని చేసే తూనుగుంట్ల వెంకటేశ్వరరావు పద్మావతిల కుమారుడు, పవన్‌కుమార్, వీరి నివాసం మారీసుపేట. వివేక జూనియర్ కాలేజీలో చదువుతూ జెఈఈ మెయిన్స్‌లో సత్తా చాటాడు. పట్టణంలోని ప్రైవేటు విద్యా సంస్థలో హైస్కూల్ విద్యను పూర్తి చేసిన పవన్‌కుమార్ టెన్త్‌లో 567మార్కులు సాధించాడు. ఇంటర విద్యను వివేక జూనియర్ కాలేజీలో చదువుతూ ఫస్ట్ ఇయర్‌లో 470కి గాను 463మార్కులు సాధించాడు. వివేక కాలేజీలోనే జెఈఈ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న పవన్‌కుమార్ 12వ తేది బుధవారం విడుదలైన జెఈఈ ఫలితాల్లో 99.37ర్యాంకు సాధించి సత్తాచాటాడు. సాధారణ కుటుంబంలో పుట్టిన పవన్‌కుమార్, అనేక ఇబ్బందులను అధిగమిస్తూ విద్యను ఇష్టంగా చదువుతూ అత్యుత్తమ ర్యాంకు సాధించిన పవన్‌కుమార్‌కు మంగళవారం వివేక కాలేజీ యాజమాన్యంతో పాటు పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరనారాయణరావు, ఉదయ్‌కిరణ్, రామరాజు, వెంకటరత్నం, శ్రీనిజవాస్, బ్రహ్మం, సునీల్, మురళి, రాంబాబు, రాజీ, అక్షయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేడు శిరిడిసాయి, సత్యసాయి మందిరం వార్షికోత్సవం

కారంపూడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని ఆర్యవైశ్య వీధిలో ఉన్న శిరిడిసాయి సత్యసాయి మందిరం 19వ వార్షికోత్సవం బుధవారం జరుగుతున్నట్లు కమిటీ సభ్యులు వెచ్చా వరలక్ష్మణరావు, తుమ్మేపల్లి నాగేశ్వరరావు, గణితి అమరయ్యలు మంగళవారం తెలిపారు. మందిరంలో ఉదయం నగర సంకీర్తన, పల్లకీసేవ, గ్రామోత్సవం, మహిళలతో విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.



## అసెంబ్లీకి రావాలంటే మాజీ సీఎం జగన్‌కు భయం
### -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

వినుకొండ,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: అసెంబ్లీకి రావాలంటే మాజీ సీఎం జగన్‌కు భయమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో విప్‌లతో అసెంబ్లీ సమావేశాల సన్నాహక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ నెల 22,23 తేదిల్లో ఎమ్మెల్యేల కోసం అవగాహన సదస్సు నిర వ్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. చేసిన తప్పులకు ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తుందేమో అని జగన్ భయంతో అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. వైకాపా ఎమ్మెల్యేలు ప్రజాస్వామ్య విలువలు పాటించడం లేదని తప్పుబట్టారు.



## కోటప్పకొండలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంగళవారం నిర్వహించారు. ఘాట్‌రోడ్డులోని జింకలపార్కు, బోటింగ్ షికారు, కాలింది మడుగు పరిసర ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలిపారు. లక్షలాది మంది భక్తులు ప్రతి నిత్యం స్వామివారి దర్శనానికి రాకపోకలు సాగిస్తూ ఉంటారన్నారు. అటు వంటి పుణ్యక్షేత్రంలో పారిశుద్ధ్యం లోపాలు ఎక్కడా కనిపించకూడదన్నారు. ఫిబ్రవరి 26వతేదీన నిర్వహించే శివరాత్రి తిరునాళ్ళ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కోటప్పకొండ అభివృద్ధికి చిత్తశుద్ధితో నిధుల మంజూరుతో పాటు అనేక చర్యలను తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



## భక్తుల అలరించిన శ్రీ సువర్చల హనుమత్ కళ్యాణం

తెనాలి, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త) : దక్షిణా పథంలో నాలుగు ధ్వజస్తంభములతో విరాజిల్లుతూ భక్తులచే పూజలందుకుంటున్న మహా మహిమాన్విత దేవాలయం శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం ప్రాంగణంలో విశేషంగా కొనసాగుతున్న వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజైన మంగళవారం శ్రీ సువర్చల సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారు ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ మైనాక వాహనంపై కొలువై భక్తులచే పూజలు అందుకున్నారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో ఆర్వి కిరణ్, ఆర్.సురేష్, నాగమారుతి మిత్ర బృందం వైఖానస ఆగమ రీతిలో స్వామివారి బ్రహోత్సవ ఆధ్యాత్మిక సేవలను నిర్వహించారు. పట్టణంలోని వివిధ కూడళ్ళ మీదుగా శ్రీ మైకానస వాహనంపై స్వామివారి శోభాయాత్ర కొనసాగింది. అనంతరం రాత్రి 8గంటలకు, ఆలయ ప్రాంగణంలో విశేషంగా శ్రీ సువర్చల హను మత్ కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎదురుకోల ఉత్సవాన్ని వేద మంత్రాలతో మంగళ వాయిద్యములతో నిర్వహించారు. అనంతరం అశేషంగా పాల్గొన్న భక్తజన సందోహం నడుమ కొనసాగిన స్వామి వారి కళ్యాణ వేడుక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈనెల 14వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్.బి.వివ, నిఖిల్ శాండిల్య, శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, జంధ్యం రామారావు, మడుపల్లి చంద్రశేఖర్, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకర్తీన బృందం ముఖ్యులు మూర్తి అనురాధ, తదితర మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ బరిలో ఏఎన్యూ విద్యార్థి జేఏసి నాయకుడు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ స్టూడెంట్ జేఏసి అధ్యక్షుడు చిలకా వెంకయ్య నిలిచారు.ఈ ఎన్నికలకునామినేషన్ల చివరిరోజు తన నామినేషన్ పత్రాలను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీకి అందజేశారు.అనంతరం చిలకా వెంకయ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీగా తనను గెలిపించవలసిందిగా కోరారు.తనకు ఒకఅవకాశమిచ్చి గెలిపిస్తే నిరుద్యోగులకు అండగా నిలుస్తానని,వారిర సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఒక విద్యార్థి నాయకుడిగా తనకు తెలుసన్నారు.



## రాజకీయాల పై సుప్రీం వాఖ్యలు వైకాపాకు చెంపపెట్టు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** నేరమయ రాజకీయాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం చేసిన తాజా వ్యాఖ్యలు అవినీతి, విద్వేష రాజకీయాలను నమ్ముకున్న వైసిపి వంటి పార్టీలకు చెంపపెట్టు అని, జగన్ తన పార్టీని హత్యా రాజకీయాల పునాదులపై నిర్మించాడని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిమినల్ కేసులున్నవారు చట్టసభలలో అడుగుపెట్టి పరిపాలకులు అయితే ఎలాంటి ఉపద్రవాలు సంభవిస్తాయో చెప్పడానికి రాష్ట్రమే పెద్ద ఉదాహరణ అని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో నేరమయ రాజకీయ నేపథ్యం ఉన్నవారి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఎంతటి నష్టాన్ని చవిచూసిందో, దాని ప్రభావం నుండి నేటికి బయటపడలేక ప్రజలు ఏ విధంగా బాధలు పడుతున్నారో చూస్తూనే ఉన్నామని అన్నారు. అవినీతి, దోపిడిలకు పాల్పడటం తమను ప్రశ్నించిన వారికి భూమ్మీద స్థానం లేకుండా చేయడం, తమ నేరప్రవృత్తిని దుర్మార్గాలను కప్పిపుచ్చుకోవడానికి పార్టీలు, వ్యక్తులపై ఎదురు దాడి చేయడం, దుష్ప్రచారం చేసి బురద చల్లడం వంటి నీతిమాలిన రాజకీయాలను ప్రజలు స్వయంగా చూశారన్నారు. అన్నీ మౌనంగా భరించి చివరకు వారికి అవకాశం రాగానే ఓటు అనే ఆయుధంతో రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న రాజకీయ విషనాగులను ప్రజలు తరిమికొట్టారన్నారు. జగన్ రెడ్డి పాలన అంతా విచ్చలవిడి అవినీతి, విశృంఖల దోపిడిలు తప్ప ప్రజలకు పనికొచ్చే, రాష్ట్రానికి ఉపకరించే ఒక్క పనికూడా జరగలేదని అన్నారు. గత పాలకుల అబద్ధాలు, మోసాలతో ప్రజలను వంచించి అధికారం చేపట్టి చివరకు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి ప్రజలను అన్నిరకాలుగా పీల్చి పిప్పిచేశారనేది విజ్ఞులైనవారు కాదనలేని వాస్తవమని అన్నారు. పవిత్రమైన తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యిని కల్తీ చేశారని, ధనాశతో భక్తుల మనోభావాలతో ఆటలాడారని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినప్పుడు ఆయన వ్యాఖ్యలను జగన్‌రెడ్డి తప్పుపట్టారన్నారు. తన ప్రభుత్వంలో నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని, నెయ్యి సరఫరా టెండర్లు పారదర్శకంగానే నిర్వహించామని చెప్పుకున్నారని ప్రత్తిపాటి అన్నారు. నెయ్యి కల్తీ అనేది చంద్రబాబు సృష్టించిన రాజకీయ వ్యవహారంగా జగన్ అడ్డగోలుగా కొట్టిపారేశారని, మరిప్పుడు తాజాగా సిబిఐ నేతృత్వంలోని సిట్ చేసిన అరెస్టులపై జగన్ ఏం సమాధానం చెప్తారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఏఆర్ డెయిరీ తప్పుడు ధృవికరణ పత్రాలతో టెండర్లు కొట్టేసి అవసరమైన నెయ్యిని సరఫరా చేసే సామర్ధ్యం తమకు లేకపోయినా ఉన్నట్లు నాటి జగన్ ప్రభుత్వాన్ని నమ్మించి టెండర్లు దక్కించుకున్నట్లు తేలిందన్నారు. రూర్కి(ఉత్తరాఖండ్)లోని భోలేబాబా డెయిరినుంచి ప్రారంభమైన కల్తీనెయ్యి కథ బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్‌లతో పాటు, తిరుపతి జిల్లా పెనుమాకలోని వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ సిఈఓ అపూర్వ వినయ్‌కాంత్ చావ్లా, తమిళనాడులోని దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు, రాజశేఖరన్‌లను అరెస్టులవరకు చేరిందన్నారు. తీగలాగితే డొంక కదిలినట్లు నెయ్యి కల్తీ వెనక ఉన్న ప్రతి ఒక్కరి గుట్టు రట్టు కానుందన్నారు. ఈ వ్యవహారంలో జగన్ ప్రభుత్వంలోని టిటిడి పెద్దలతో పాటు అధికారుల పాత్ర ఎంతనేది విచారణలో తేలుతుందని, కల్తీనెయ్యి దొంగలే కాదు ఆడవుల ఆక్రమణదారులు, మద్యం మాఫియా ఆగడాలు కూడా అతి త్వరలోనే బయటకు వస్తాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** గుంటూరు లోని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ పేదలు వైద్య సేవలు పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ఉదారంతో ఈ చెక్కులను అవసరమైనవారందరికీ మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పెదకాకాని, చేబ్రోలు మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



## నేడు రవ్వారం శ్రీ కొండ గురునాధస్వామి తిరునాళ్ళ

**నూజెండ్ల, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామం కుర్మగిరి కొండపై వేంచేసిన శ్రీ కొండ గురునాధస్వామి తిరునాళ్ళ బుధవారం అంగరంగ వైభవంగా జరగనుంది. దత్తాత్రేయ స్వరూపుడైన శ్రీ కొండగురునాధ స్వామి ఈ ప్రాంత వాసులకు ఇలవేల్పుగా ప్రసిద్ధి. ప్రతి ఏడాది మాఘ శుద్ధపౌర్ణమి నాడు తిరునాళ్ళ అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ మేరకు మంగళవారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామివారి మెట్ల పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెట్ల పూజ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలతో పాటు జిల్లాకు చెందిన భక్తులు కూడా ట్రాక్టర్లు, ఆటోలు, ఎద్దుల బండ్లపై బంధుమిత్రుల సపరివారంతో స్వామివారిని దర్శించుకొని పొంగళ్ళు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. తిరునాళ్ళ పురస్కరించుకొని వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రూరల్ సీఐ ప్రభాకర్, ఐనవోలు ఎస్ఐ కృష్ణారావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.







## ఈద్గా అభివృద్ధి కోసం ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీకి వినతి పత్రం అందజేత

**వినుకొండ, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డు నమాజ్‌కుంట వద్ద గల ఈద్గా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ ముస్లిం మత పెద్దలు, మర్కస్ మజీదు అబూబకర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈద్గా స్థలం విస్తరణ, ప్రహరీగోడ నిరా ్మణం, నమాజ్‌కు అనుగుణంగా మట్టితో లెవలింగ్ వంటి పనులు చేయాల్సి ఉందని వినతిపత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన జీ.వీ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకృష్ణాపురం గురుకుల పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఫైర్ స్టేషన్ అధికారులు, ఏజీకేఎం కళాశాల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. పట్టభద్రులు తమ అమూల్యమైన మొదటి ఓటును ఆలపాటి రాజాకు ఇవ్వాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కోసం అందరూ ఏ విధంగా కృషి చేశారో అదే విధంగా కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. విద్యారంగానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వివరించారు.



## స్నేహితుని జ్ఞాపకార్థం పేదలకు అన్నదానం

**గురజాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** పట్టణానికి బొగ్గవరపు వెంకటేష్ జయంతి సందర్భంగా అతని స్నేహితులు పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఈ సేవా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీవిశ్వనాథం, గుండా సాంబ, కట్టమూరి గోపి, మాడా వెంకటేష్, బండి రవి, కనకం హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్యశాలలో గుండెకు భరోసా

**గురజాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం గుండెకు భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల గుండె పరీక్షలు నిర్వహించడమే గుండెకు భరోసా ఉద్ధేశ్య మన్నారు. ఛాతినొప్పి, ఎడమ భుజం లాగడం, గుండె దడ, స్పృహ కోల్పోవడం లక్షణాలుంటే వెంటనే వైద్యశాలకు రావాలన్నారు. ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అనంతరం రూ. 45 వేల విలువైన ఇంజక్షన్‌ను ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సుధీర్‌బాబు, వైద్యులు సాయి, వాసు, హసీనా, టీడీపీ మహిళా నేత షేక్ నజీమూన్, జనసేన నేత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శరాబందిరావు మృతి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, యస్‌టియు మున్నంగి శరాబందిరావు(78) మంగళవారం సాయంత్రం మృతిచెందారు. మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, నెహ్రూనగర్, ఎల్‌ఎఫ్‌ఎల్ పాఠశాలనందు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ 2006 వ సంవత్సరంలో పదవీ విరమణ చేశారు. గాంధీపేటలోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం పట్టణ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కౌన్సిలర్‌గా పనిచేసి ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలు చేశారు. శరాబందిరావు మృతిపట్ల యస్‌టియు నాయకులు రాష్ట్ర ఆర్ధిక సంఘ కార్యదర్శి కె కోటేశ్వరరావు, పోటు శ్రీనివాసరావు, మేకల కోటేశ్వరరావు, వడ్డాని జయప్రకాష్, వినుకొండ అక్కయ్య, యంసిహెచ్ వెంకటస్వామి, కె ఎడుకొండలు, పి సాగర్‌బాబు, అంకమ్మరావు, ఊసా సుబ్బారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పురపాలక సంఘం ఆధ్వర్యంలో వీధిదీపాలు ఏర్పాటు

### -మునిసిపల్ డిఈ షేక అబ్దుల్ రహీం

**చిలకలూరిపేట,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** మాజీమంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలో జాతీయ రహదారి,ఓగేరువాగు, కెబిరోడ్,పట్టణంలోని పలు వీధులలో వీధిదీపాలు వెలగని చోట మరమ్మత్తులు, వీధి దీపాలు అవసరమైన చోట నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ డిఈ రహీం తెలిపారు. వీధి దీపాల ఏర్పాటుతో పట్టణంలో పురవీధులు వెలుగులు సంతరించుకుంటున్నాయి.




## విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

**కర్లపాలెం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే అన్ని రంగాల్లో రాణిస్తారని బాపట్ల జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల గ్రామీణ సేవా విభాగం ఇన్చార్జి తుమ్మల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కర్లపాలెం స్థానిక ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో ఉన్న200 విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని బాపట్ల జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఎం రాంబాబు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఏ వైద్య శిబిరంలో విద్యార్థుల పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రవికుమార్ సహకారంతో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు చంద్ర రెడ్డి, సుబ్బారావు కే సుబ్బారావు, జి వెంకటేశ్వరరావు బి సంగమేశ్వర శాస్త్రి . ఎ వెంకటేశ్వరరావు స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలీసు రావు. ఉదయ్ మాస్టారు తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టును ఆశ్రయించిన డ్వాక్రా యానిమేటర్

**కర్లపాలెం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రకాలుగా తనను వేధిస్తూ తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పంచాయతీ కి చెందిన యానిమేటర్ కొండమూది సూరత్న జయంతి మంగళవారం హైకోర్టును ఆశ్రయించారు. తనకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అకారణంగా తనను యానిమేటర్ గా తొలగించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను 25 సంవత్సరాలుగా యానిమేటర్ గా స్వయం సహాయక సంఘాలకు సేవలందిస్తున్నానని 34 గ్రూపులకు వివిధ రకాల రుణాలు మంజూరు చేయించాను అని అలాంటి తనను కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత అనేక విధాలుగా చిత్రహింసలకు గురి చేస్తూ మానసిక క్షోభ పెడుతున్నారు అని, అవినీతి ఆరోపణలు చేసి తన పరువుకు భంగం కలిగించారని దీనిపై హైకోర్టులో ప్రైవేటు కేసు ఫైల్ చేశారు. అంతేకాకుండా మానవ హక్కుల సంఘాన్ని కూడా ఆశ్రయించినట్లు ఆమె తెలియజేశారు.



## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ ఈ నెల 27వ తేదీన జరుగుతుందని, ఈ ఎన్నికల సందర్భంగా మండలంలో కోడ్ అమలులో ఉందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనావళిని పాటించాల్సిం దేనన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు, ప్రలోభపెట్టేందుకు వీలు లేకుండా మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మద్యం, నగదు, తదితరాలు రవాణా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. ఎవరైన పెద్ద మొత్తంలో నగదును రవాణా చేయాలనుకుంటే అందుకు సంబంధించిన పత్రాలను చూపించాల్సి ఉంటుందన్నారు. రూ.50వేల కంటే ఎక్కువగా ఎవరూ ఆధారాలు లేకుండా తీసుకెళ్ళేందుకు వీలు లేదన్నారు. కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చుండూరు పల్లి చెక్ పోస్టు వద్ద అధికారులు పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు తదితరులున్నారు.



## దేశాభివృద్ధికి నారీ శక్తి కీలకం: విద్యావేత్త శ్రీనివాసరావు

**రెంటచింతల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** దేశాభివృద్ధికి నారీ శక్తి ఎంతో కీలకమని విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ సైన్స్ మహిళలు, బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా శాస్త్రవేత్త మేడం క్యూరీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యావేత్త శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్, టెక్నాలజీలో మహిళలు, బాలికలు పోషించే కీలకపాత్రను సమాజం గుర్తించేందుకు వార్షిక అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామన్నారు. మహిళలకు సైన్స్‌లో తగిన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరని చరిత్ర చెబుతుందన్నారు. బాలికల్లో స్కూలు స్థాయి నుంచే సైన్స్ పట్ల ఆసక్తిని గమనించి ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది భాగ్యమేరి, బేగం, అరుణకుమారి, నారాయణమ్మ, వార్డెన్ సుభాని, లూర్థు మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జనజాగరణ

**మాచర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జనజాగరణ, వ్యసనాల నుంచి విముక్త మార్గము నేర్పబడుతుందని మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. బ్రహ్మకుమారీస్ ద్వారా మాచర్ల, దుర్గి, రెంటచింతల, వెల్దుర్తి, కారంపూడి మండలాల్లోని పలు గ్రామాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వ్యసనాల వల్ల దు:ఖం దూరం అవ్వదు. దీనివల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ధ్యానం వల్ల సంకల్పం దృఢంగా ఉంటుందన్నారు. తద్వారా చెడు వ్యసనాల నుంచి విముక్తులవుతారన్నారు. రాజయోగ ధ్యానం బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ ద్వారా ఉచితంగా ఏడు రోజుల కోర్సు రూపంలో నేర్పించనున్నట్లు బ్రహ్మకుమారీస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రహ్మకుమారీస్‌తోపాటు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు పాల్గొన్నారు.



## స్టెమి గుండెకు భరోసాపై అవగాహన కలిగి ఉండాలి

### -ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫిరోజ్‌ఖాన్

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** గుండె జబ్బులకు సంబంధించి చికిత్స అందించేందుకు నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రిలో స్టెమి రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ చెప్పారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం స్టెమి గుండెకు భరోసా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. పొన్నూరు పరిసర ప్రాంతాల వారు గుండె పోటుకు గురైనట్లయితే మొదటి గంటలోపే వైద్యశాలకు వచ్చినట్లయితే చికిత్స ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. అందుకు సంబంధించిన ఇంజక్షన్ కూడా ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉందన్నారు. ఈ ఇంజక్షన్‌ను బయట మనం కొనుగోలు చేయాలంటే రూ.45వేలు అవుతుందని, అలాంటిది ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని పొన్నూరు పరిసర గ్రామాల, ప్రాంతాల ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. గుండెపోటు లక్షణాలు ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. మొదటి గంటను వైద్య పరిభాషలో గోల్డెన్ అవర్ అంటారన్నారు. ఈ గంట లోపే వైద్యశాలకు తీసుకొచ్చినట్లయితే చికిత్స అందించి ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. ఇక్కడి వైద్యశాలలో 2023లో మొదటి ఇంజక్షన్‌ను ఉపయోగించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఆరుగురికి ఈ ఇంజక్షన్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలలో అనేక చికిత్సలకు సంబంధించిన వైద్యులు ఉన్నారని, ఈ వైద్యశాల సేవలన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## జాతీయ క్రీడల్లో గుంటూరు క్రీడాకారిణి యాసిన్‌కు గోల్డ్‌మెడల్

**గుంటూరు స్పోర్ట్స్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** గుంటూరుకి చెందిన షేక్ యాసిన్ డెహ్రాడూన్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి బంగారు పతకం సాధించినట్లు ఏపి జిమ్నాస్టిక్ అసోసియేషన్ అధ్యక్షులు నంబూరు సుబ్బారావు తెలిపారు. జాతీయ క్రీడల్లో గుంటూరు క్రీడాకారిణి బంగారు పతకం సాధించడం గర్వించదగ్గ విషయమని షేక్ యాసిన్ ను డిఎస్‌డిఓ నరసింహారెడ్డి అభినందించారు.



## రైతులు అగ్రిస్టాక్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి: ఏఓ లోకేశ్వరి

**అమృతలూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని మోపర్రు, కోరుతాడిపర్రు గ్రామాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పంట పొలాల్లో పైరులను పరిశీలించారు. అనంతరం జరిగిన సభల్లో ఏఓ వి.లోకేశ్వరి మాట్లాడుతూ పెసర, మినుము పంటల్లో తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉందని తెలిపారు. తెల్లదోమ నివారణకు ఫ్రైడ్ ఎకరాకు 100గ్రాములు లేదా ఆర్తీన్ 320గ్రామలు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు ప్రభుత్వం అందించే వివిధ పథకాలను పొందేందుకు ప్రతి రైతు "అగ్రి స్టక్-ఫార్మర్ రిజిస్ట్రేషన్" చేయించుకొని భూ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ 'ఐడి'ని పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఇఓ ఐ.శ్రీకాంత్, విఏఏలు కె.శ్రీనివాస్, డి.బాలభాస్కర్, రైతులు పాల్గొన్నారు.



## స్టెమి ఇంజక్షన్ గుండెకు భరోసా : డాక్టర్ విద్య

**పెదకూరపాడు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** స్టెమి ఇంజక్షన్ గుండెపోటుకు భరోసా ఇస్తుందని పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.విద్య అన్నారు. మంగళవారం పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలకు గుండెపోటు రావడానికి గల కారణాల గురించి అవగాహన కల్పించారు. గుండెపోటు లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి, వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం రూ.45 వేల విలువ గల ఇంజక్షన్ వేస్తుందన్నారు. తదుపరి చికిత్స నిమిత్తం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు భరత్, రమేష్, జాన్ కోస్, వెంకటేశ్వరరావు, సిబ్బంది మరియమ్మ, కమల, ఫార్మసిస్ట్ లక్ష్మి, పెదకూరపాడు మూడు సచివాలయాల ఏఎన్‌ఎంలు రాణి, వరమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.



## రజనిపై అక్రమ కేసులు పెడితే ఊరుకోం

### -వైకాపా బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు గాంధీ

**గురజాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మాజీ మంత్రి విడదల రజనీపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిద్ధారపు గాంధీ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అతి చిన్న వయసులోనే వైసీపీలో కీలక నేతగా ఎదిగి ఎమ్మెల్యేగా, మంత్రిగా రజని ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. రజనీకి ఉన్న జనాధరణ ఓర్వలేక చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆమెపై, ఆమె కుటుంబసభ్యులపై అక్రమ కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. వైసీపీ హయాంలో ఏ పార్టీ కార్యకర్తలపై ఎటువంటి కేసులు బనాయించలేదన్నారు. వైసీపీలోని బీసీలపై కూటమి ప్రభుత్వం అగ్రకులస్థులు అక్రమంగా కేసులు పెట్టి పార్టీని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని, వారికి సరైన గుణపాఠం చెబుతామని అన్నారు. బీసీల జోలికి వస్తే కూటమి ప్రభుత్వం కొట్టుకుపోతుందని అన్నారు. ఈ సమావేశంలో మహిళా నాయకురాలు యశోధ దుర్గ, షేక్ నాసర్‌సైదా, మండల కోఆప్షన్ మెంబర్ పీర్ అహ్మద్, బండి రవి, గోళ్ల కోటేశ్వరరావు, కొమ్ముల వెంకటేష్, కాశిబోయిన సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య కళ్యాణం

**గురజాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మండలంలోని పల్లెగుంత రోడ్డులో వేంచేసియున్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణాన్ని జరిపించారు. వేకువజాము నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీ నారాయణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో గుండెపోటు నివారణ ఇంజక్షన్లు : సూపరింటెండెంట్ డాక్టర్ టి శ్రీనివాసరావు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** చిలకలూరిపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు గుండెపోటు (ఛాతి) బారిన పడిన వారికి వెంటనే నివారణకు చేసే ఇంజక్షన్ టెనెక్టిప్లస్ అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఈ ఇంజక్షన్ విలువ రూ 45వేలు ఉంటుందని, కానీ దానిని ప్రజలకు ఉచితంగానే అందివ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ ఇంజెక్షన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆయన తెలిపారు.కావున చిలకలూరిపేట నియోజకవర్గ, చుట్టు ప్రక్కల నియోజకవర్గాల ప్రజలు వినియోగించుకోవలసిదిగా ఆయన కోరారు. గుండెపోటు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్‌టిఈ ఎంఐ ప్రాజెక్ట్ సత్ఫలితాలు అందిస్తుందని డాక్టర్ బి ప్రశాంతి తెలియచేశారు. ఛాతి నొప్పి వచ్చిన మొదటి గంటలోపు (అనగా గోల్డెన్ అవర్) లోపే ఆసుపత్రికి తీసుకువచ్చినట్లయితే పేషెంట్ ప్రాణాలతో నిలబడే అవకాశం ఉందని అన్నారు. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిదిగా ఆయన కోరారు.

## చిరుమామిళ్ల మోడల్ పాఠశాలను తనిఖీ చేసిన జాయింట్ డైరక్టర్ తహేరా సుల్తానా

**నాదెండ్ల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలోని ఎపి మోడల్ స్కూల్‌ను మోడల్ స్కూల్స్ జాయింట్ డైరక్టర్ తహేరా సుల్తానా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పదవ తరగతి పరీక్షల గురించి విద్యార్దులు ఏ విధంగా చదువుతున్నారనే అంశంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్‌మీడియట్ విద్యా సంవత్సరంపై బోధన అంశాలపై ఉపాధ్యాయులను విచారించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు,బాపట్ల జిల్లాల మోడల్ స్కూల్స్ ప్రినిపల్స్ పాల్గొన్నారు.



# సచివాలయ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి ప్రజలకు తమ సేవలను అందించాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మునిసిపల్ కమిషనర్ రమేష్‌బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ అన్ని సచివాలయాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల పన్నులు వసూలుపై దృష్టి పెట్టాలని కోరారు. పట్టణాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేవిధంగా అన్ని సచివాలయాల ఉద్యోగులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు షేక్‌బాజిద్‌బి, ఎన్.శ్రీకాంత్, టి.ఆనందరావు, జాయింట్ సెక్రటరీలు ఈ.అశోక్‌కుమార్, సిహెచ్ వెంకట సుబ్బమ్మ, ఇతర సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మిర్చిని కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### -జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిర్చి పంటను కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో



కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ ఉభయ గుంటూరు జిల్లాలో మిర్చిసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గినా ధరలు మాత్రం ఆశాజనకంగా లేవని, నల్లతామర జెమిని వైరస్ ప్రభావంతో సగటు దిగుబడులు పడిపోయాయని అన్నారు. అయినా రైతులు ఆశించిన గిట్టుబాటు ధర అందక నష్టపోయేప్రమాదం ఉందని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చిసాగు ఖర్చులు ఏ ఏటికాయేడు పెరుగుతున్నాయని, నాలుగేళ్ల కిందట ఎకరా మిర్చి సాగుకు లక్షన్నర వరకు ఖర్చయితే నేడు ఎకరా మిర్చి సాగుకు రూ 2.8 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. కౌలు రైతులకు ఖర్చు మరింత పెరుగుతుందని, మార్కెట్ హెచ్చుతగ్గుల నియంత్రణకు ప్రత్యేక చట్టాద్వారా చెక్ పెట్టాలని బాలాజీ సూచించారు. మిర్చి రైతులకు ఆదుకోవాలని ఇప్పటికే ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారని బాలాజీ వెల్లడించారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే నేరుగా మిర్చిని కొనుగోలు చేయాలని బాలాజీ కోరారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ మద్దతు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాదకు ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. ఈమేరకు మంగళవారం స్థానిక చైతన్యలిటిల్స్ పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఈదర గిరిష్‌బాబు, జిల్లా సెక్రటరి శ్రీనివాసరావు, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు స్వామి, కోశాధికారి సుబ్బారావు, తమిమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీఆర్‌సి కార్డులతో పంట రుణాలు పొందవచ్చు

### -మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** కౌలు రైతులందరూ సీసీఆర్‌సి కార్డుల ద్వారా పంట రుణాలను పొందవచ్చని మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య సూచించారు. మండల పరిధిలోని నండూరు, పెదపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య మాట్లాడుతూ జెఎల్‌జీల ద్వారా పంట రుణాలు తీసుకొనే అవకాశం ఉందన్నారు. అసలు భూమి లేని రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. కౌలుదారు పత్రాలతో గ్రూపులుగా ఏర్పడి మీ దగ్గర్లోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు. మొక్కజొన్న, మినుము, పెసర పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. పంటలో ఆశించే పలు చీడ పురుగుల నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# దాహెరా పరిసరాలను శుభ్రం చేయించండి

### -ముస్లీం మత పెద్దలు కమిషనర్‌కు వినతి

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** ఈ నెల 13వ తేదీ గురువారం ముస్లీంల షబ్బె బర్తత పెద్దల పండుగ సందర్భంగా అన్ని మసీదులు, ముస్లీంల దాహెరా పరిసరాలను శుభ్రం చేయించాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబుకు ముస్లీం మత పెద్దలు వినతిప్రతం అందజేశారు. ముస్లీంలు అంతా నమాజు చదువుకోవడానికి అనుకూలంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. అందుకు స్పందించిన కమిషనర్ తప్పకుండా శుభ్రం చేయిస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసినవారిలో టిడిపి నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, అహమ్మద్‌ఖాన్, మత పెద్దలు పాల్గొన్నారు.



# ప్రత్తిపాటిని విమర్శించే స్థాయి విడదల రజినికి లేదు

### -ఐటిడిపి నాయకుడు పిల్లి కోటి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావుని విమర్శించే స్థాయి విడదల రజినికి లేదని నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు పిల్లి కోటి అన్నారు.



మంగళవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కోటి మాట్లాడుతూ అధికారంలో ఉన్నామని, మంత్రి అనే అహంకారంతో మాజీమంత్రి విడదల రజిని తనను పోలీసులతో కొట్టించి చిత్రహింసలకు గురి చేసిందని, తప్పు చేసింది కాబట్టి ముందస్తు బెయిల్ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించిందన్నారు. తప్పు చేయనప్పుడు ముందస్తు బెయిల్ పిటీషన్ వెయ్యాల్సిన అవసరం ఏమిటో విడదల రజిని సమాధానం చెప్పాలని కోటి అన్నారు. యడవల్లి రైతులను మోసగించి మంత్రి పదవిని దక్కించుకున్న ఆమె అక్రమార్జనలపై అణాపైసలతో సహ వసూలు చేసేంతర వరకు వదిలిపెట్టేదిలేదని హెచ్చరించారు. పసుమర్తి రైతులను రజిని మోసగిం చిందని, టిడ్కో ఇళ్ల నిర్మాణ సామాగ్రి కూడా అమ్ముకొని తన ఖజానా నింపుకున్న చరిత్ర ఆమెదని అన్నారు. గ్రానైట్, క్రషర్లు, క్వారీల యజమానులను బెదిరించి ఏ విధంగా ఆమె దోపిడికి పాల్పడిందో త్వరలో ఆధారాలతో సహ బైటపెడగా మని కోటి తెలిపారు. ఆమె విడతల వారీగా కాజేసిన ప్రజల, ప్రభుత్వ సంపదల లెక్కలన్నీ త్వరలో తేలుస్తామని పిల్లి కోటి తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, ఐటిడిపి నాయకులు మారెళ్ల అప్పారావు, అమరా మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఆకాష్, రాములు డబుల్స్ విన్నర్స్

గుంటూరు స్పోర్ట్స్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త : గుంటూరుకి చెందిన పోకల సూర్యఆకాష్, రాముల జట్టు ఈ నెల 9న కనిగిరిలో జరిగిన ఓపెన్ పురుషుల డబుల్స్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఓపెన్ పురుషుల విభాగంలో డబుల్స్ ఈవెంట్‌లో విన్నర్స్ టైటిల్ సాధించారు.సూర్య ఆకాష్,రాముల జట్టు కనిగిరికి చెందిన రఫీ, ఫిరోజ్‌లపై ఫైనల్స్‌లో 6–0స్కోర్‌తో విజయం సాధించారు.వీరు విన్నర్ టైటిల్ సాధించినందుకు నార్త్‌క్లబ్ టెన్నిస్ ఇన్‌ఛార్జీ డాక్టర్ టివిరావు,ఎన్.సాంబశివరావు,గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యదర్శి జివిఎస్ ప్రసాద్,సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**బాపట్ల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** ఈవ్‌టీజింగ్ లకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని పాఠశాల, కళాశాలల విద్యార్థులకు సైబర్ మోసాలు, పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్‌టీజింగ్,



రోడ్డు భద్రత నియమాల గురించి మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరును గురించి విద్యార్థులకు వివరించి వాటి బారిన పడకుండా ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈవ్ టీజింగ్ లకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. నూతన చట్టాల ప్రకారం బాలికలను మహిళలను అసభ్యకరమైన సైగలు, మాటలతో వేధిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. సైబర్ నేరాల జరిగే తీరును ప్రతి ఒక్కరు తెలుసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సైబర్ నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వాట్సాప్, టెలిగ్రామ్, పేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ల ద్వారా లింకులు పంపి మొబైల్ ఫోన్ లను హ్యాక్ చేసి సమాచారాన్ని చోరీ చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే తెలియని లింక్ లు క్లిక్ చెయ్య వద్దని సూచించారు. సైబర్ నేరస్థుల ఉచ్చులో పడి విలువైన డబ్బును కోల్పోతున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, ఓటీపీ లను పంచుకోవద్దని సూచించారు. ఎవరైన సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు శాఖ నుండి సహాయం పొందడానికి స్థానిక పోలీసులను సంప్రదించాలని (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 112కి కాల్ చేయాలని సూచించారు

# పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహకాలపై కలెక్టరుసమీక్ష

**నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పరిశ్రమల అధికారి ఎం.సుధాకర్ కార్యక్రమంలో వివరాలను తెలియజేశారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధిహామీ పథకం, సూక్ష్మ చిన్న సంస్థల క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, జిల్లాలో పారిశ్రామిక పార్కులలో ప్లాట్‌ల కేటాయింపు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, ఆర్థిక సహాయాన్ని పెంపొందించాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్, ఎస్.సి, ఎస్.టి.లబ్ధిదారులకు పెట్టుబడి రాయితీ గురించి వివరించారు. జిల్లాలో మొత్తం సింగిల్ డెస్క్ పోర్టల్‌కు అనుమతి కోరుతూ 186 దరఖాస్తులు రాగా 172 ఆమోదించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఉపాధిహామీ పథకానికి సంబంధించి దరఖాస్తుల ప్రాసెస్ వేగవంతంగా ఉండాలని, రుణాల విడుదల వేగవంతం చేయాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**బాపట్ల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరు కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో మంగళవారం బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం 32వ వార్డులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,మందపాటి ఆంధ్రేయ,బిజెపి బాల నారాయణ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు, తదితరులు పాల్గొన్నారు.




# భాజపా కార్యాలయంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి

**చిలకలూరిపేటటౌన్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జనసంఘ్ అధ్యక్షుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి నాయకులు నిర్వహించారు. పండిట్ దీనదయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు దడబడ పుల్లయ్య మాట్లాడుతూ అంత్యోదయ సిద్ధాంతంతో పేద ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అని నిరంతరం పోరాటం చేస్తూ భారతీయ జనతాపార్టీ ఆవిర్భావానికి మూలకారణమైన వ్యక్తి దీనదయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు కుప్పం కళ్యాణ దుర్గారావు, బిజెపి నాయకులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి లక్ష్మణ్, పోతవరం సుభాని, పఠాన్ నబిఖాన్, గుమ్మా బాలకృష్ణ, వి నాగేశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్,ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహనా ఒప్పందం

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ–బెంగళూరు ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహనా ఒప్పందం




కుదిరిందని మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇరువురు అందుకు సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ప్రొఫెసర్ నాగభూషణ్ మాట్లాడుతూ ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీతో దేశంలోని మొత్తం అకడమిక్ ఇనిస్టిట్యూట్‌లలో గ్రీన్‌యోధ మీద అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మొట్టమొదటి యూనివర్సిటీ తమదేనని పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందం వల్ల ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ తమ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు ఆటోమేషన్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరిచే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు స్టార్టప్–ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటులో సహాయపడే అవకాశం ఉందని వెల్లడించారు. అధ్యాపకులకు పరిశ్రమకు సంబంధించిన నూతన ట్రెండ్స్–టెక్నాలజీపై శిక్షణ అందించబడుతుందని చెప్పారు. కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్లు పవన్ అన్నవరం, చైతన్య వీఎస్ఎస్, జనరల్ మేనేజర్ రమేష్ ధావల, డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.కరుణ, మేనేజర్ ఎం.మనీందర్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### -వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** మునిసిపల్ సిబ్బంది ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు మంచి చేయవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు సూచించారు. స్థానిక మునిసిపల్ కౌన్సిల్ హాలులు మంగళవారం మునిసిపల్ సిబ్బందికి ఆలోచన–ఆనందం–ఆరోగ్యం– ఆత్మవిశ్వాసం అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాస నిపుణులు సూచించిన అంశాలను సిబ్బంది దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వార్తకు స్పందన

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** బిల్లులు చెల్లింపులో విద్యుత్ వినియోగదారులు పడుతున్న ఇబ్బందులపై వార్త దినపత్రికలో కథనాలను ప్రచురిచండం జరిగింది. దీంతో స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరించారు. పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం ఎదురు గాంధీ గుడిలో పట్టణంలోని విద్యుత్ వినియోగదారులు తమ బిల్లులను చెల్లించేందుకు ఒక కౌంటర్‌ను విద్యుత్‌శాఖాధికారులు నిర్వహించారు. అయితే ఈ కౌంటర్‌కు సంబంధించిన గడువు అయిపోవడంతో గత మూడు నెలల క్రితం ఈ కేంద్రాన్ని రెన్యువల్ చేయకుండా మూసేశారు. దీంతో విద్యుత్ వినియోగదారులు తమ బిల్లులు చెల్లించేందుకు అనేక వ్యయ ప్రయాసలు పడాల్సి వచ్చింది. దీంతో పలువురు విద్యుత్ వినయోగదారులు ప్రభాతవార్త దృష్టికి తెచ్చారు. వార్త దినపత్రికలో గత సంవత్సరం డిసెంబర్ 19న బిల్లులకు....చిల్లు అనే శీర్షిక ఒక కథనాన్ని ప్రచురించింది. అదేవిధంగా జనవరి 16వ తేదీన విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాన్ని పున: ప్రారంభించాలని మరో కథనం ఇచ్చింది. దీంతో స్పందించిన అధికారులు బాపట్ల, పొన్నూరు విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో మూతవేసిన అన్ని చెల్లింపు కేంద్రాలను మళ్ళీ పున :ప్రారంభిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో విద్యుత్ వినియోగదారులు వార్త దినపత్రికకు కృజతలు తెలుపుతున్నారు.

# ఆప్ ఓటమి ప్రత్యామ్నాయ రాజకీయాలకు నష్టం

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** భవిష్యత్ దృష్టి నుంచి చూస్తే ఆప్ ఓటమి ప్రత్యామ్నాయ రాజకీయాలకు జరిగిన నష్టంగానే భావించాలని ఢిల్లీ ఫలితాల ఉండి గుణపాఠం నేర్వగలిగితేనే ప్రజాస్వామ్యానికి ఎంతో కొంత రక్ష అని అవగాహన సంస్థ నిర్వహించిన విశ్లేషణ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై జరిగిన విశ్లేషన సభకు విశ్రాంత అధ్యాపకులు సిహెచ్ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ క్రమంలో విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ ప్రత్యామ్నాయ రాజకీయాలతో వచ్చే ఏపార్టీ నైనా పాప పంకిలంలోకి లాగే స్థాయికి మన ప్రజాస్వామ్యం వెళ్ళి పోయిందన్నారు.ఆప్ తొక్కిన అడ్డదారులు అందులో భాగమేనన్నారు.విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ కేంద్రంలో తమ అధికారం సంపూర్ణంగా చెలాయించడానికి ఢిల్లీ పగ్గాలు చేతిలో పట్టుకోవడం తప్పనిసరి అన్న బిజెపి నిర్ణయం ప్రకారమే స్వయంగా ప్రధాని మోడీనే ప్రచార బాధ్యత తీసుకొని 8నెలల తీవ్ర కసరత్తు చేసి గెలిచారన్నారు.

# బ్లడ్ బ్యాంక్‌లో తనిఖీలు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో మంగళవారం ఏపి సాక్స్ బిటిఎస్ విభాగ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న, అసిస్టెంట్ డైరెక్టర్ బాబురావులు తనిఖీ చేశారు. బ్లడ్ బ్యాంక్‌లోని సాంకేతిక సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించారు. వారి పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఉండగా వైద్యశాలలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆవశ్యకత ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ వారు నిర్వహించే క్యాంప్‌లలో సేకరించే బ్లడ్ ప్యాకెట్‌లలో 30 శాతం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ విధంగా చేస్తున్నారా లేదా అని విచారించారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ బి.వి.రంగారావు ఉన్నారు.



# ఎన్ఇసి కళాశాలలో జూబ్లియేషన్ 2కె25 ముగింపు వేడుకలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఎన్ఇసి కళాశాలలో నిర్వహిస్తున్న జూబ్లియేషన్ 2కె25 సాంకేతిక, సాంస్కృతిక క్రీడల గురించి ముగింపు వేడుకలను మంగళవారం నిర్వహించారు. కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌లు హాజరై మాట్లాడారు. జెఎన్‌టియు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.పి.రాజు మాట్లాడుతూ క్రీడల వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. గుండెపోటు నియంత్రణలో ఉంటుందన్నారు. షుగర్, బిపి, క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరవన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్లు బహుమతులు సాధించిన విజేతలను ప్రకటించారు. రెండు రోజుల పాటు కార్యక్రమాలను విజయవంతం చేసినవారికి అభినందనలను కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ తెలియజేశారు.



# తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన ఎఫ్‌డిపి

**నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఆరు రోజుల పాటు నిర్వహించే అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మంగళవారం ప్రారంభమైంది. నెక్స్ట్ జనరేషన్ కమ్యూనికేషన్ అనే అంశంపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇసిఇ ఆధ్వర్యంలో 15వతేదీ వరకు శిక్షణ కొనసాగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలిపారు. వివిధ కళాశాలలకు చెందిన 200 మందికి పైగా అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకుల చేతుల్లో ఉంటుందన్నారు. పరిజ్ఞానం పెంపొందించుకొని రీసెర్చ్‌పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రోడ్డు భద్రత కౌన్సిల్ ఏర్పాటు చేయాలి

**నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్ర రోడ్డు భద్రత కౌన్సిల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్న పల్నాడు జిల్లాకు చెందిన దుర్గపద్మజాను కౌన్సిల్ సభ్యులుగా నియమించాలని ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు రాష్ట్ర రవాణాశాఖామంత్రి ఎం.రామ్‌ప్రసాద్ రెడ్డికి లేఖలు పంపారు. రాష్ట్రం విడిపోయిన పదేళ్ళ నుండి పద్మజా స్వచ్ఛంధ సంస్థ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఆర్ శిక్షణ సైతం అందిస్తున్నట్లు తెలిపారు. కోటప్పకొండ తిరునాళ్ళ వంటి ప్రతిష్మాత్మక కార్యక్రమాల్లో రోడ్డు భద్రత అవగాహన స్టాల్స్‌ను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. వారి అనుభవం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎం.పి, ఎమ్మెల్యేలు తమ లేఖలలో తెలియజేశారు.



# సరుకుల పంపిణీ విషయంలో పిర్యాదు వస్తే సహించను : తహశీల్దార్ సిద్ధార్థ

**కొల్లిపర,పిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఎండీయూ వాహనదారులందరూ నిత్యావసపర సరుకుల పంపిణీ విషయంలో ఎటువంటి పిర్యాలు రాకుండా చూచుకుంటూ అర్హత ఉన్న రేషన్‌కారు దారులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎండీయూ వాహనదారులకు సమీక్షా సమావేశం నిర్వహించి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిద్ధార్ మాట్లాడుతూ రేషన్‌డీలర్లు తగిన సమయంలో డీడీలు అందజేయాలన్నారు,పమావేశంలో ఆర్ఐ జాన్,ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఉపాధి కోసమే ఉపాధిహామీ పథకం : డీఆర్‌డీఏ ఎపిఓ రవి

**కొల్లిపర,పిబ్రవరి 11 ప్రభాతవార్త:** పేదలకు ఉపాధి కల్పించటానికే ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ప్రవేశపెట్టినట్లు డీఆర్‌డీఏ ఎపిఓ రవి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి,కొల్లిపర,దంతలూరు,అత్తోట తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించినట్లు తెలియజేసారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు వల్లభాపురం బుజ్జిబాబు,కనపర్తి సాగర్,వి.రాజేంద్ర,కోటేశ్వరరావు,సునీల్ పాల్గొన్నారు.



# మానసిక విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి: గురజాల ఆర్డీవో మురళీకృష్ణ


**కారంపూడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మానసిక విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని గురజాల ఆర్‌డీఓ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం కారంపూడిలోని సూర్యకిరణ్ మానసిక వికలాంగుల శిక్షణా సంస్థను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. మానసిక విద్యార్థులకు చదువు, క్రీడలు నిర్వహించి వారికి మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వికలాంగుల పింఛను ప్రతిఒక్కరికీ అందించాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు వెంకటేశ్వర్లునాయక్, మండల విద్యాశాఖ అధికారి రవికుమార్, వీఆర్వో దేవదాసు, ఏడీఏ సువార్త, ప్రిన్సిపల్ పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పైరసీకారులకు 'తండేల్' హెచ్చరిక

కొంతమంది తెలిసి, మరికొంత మందికి తెలియక పైరసీ చేస్తున్నారు. క్రిమినల్ కేసు ఫైల్ అయితే, వెనక్కి తీసుకోలేము. యువత ఇందులో ఇరుక్కోవద్దు. ఈరోజు ప్రతిదీ ట్రాక్ చేయొచ్చు. మా సినిమా క్లిప్ ఒక్కటి ప్లే చేసినా కేసు పెడతాం: నిర్మాత బన్నీవాసు

కత్వం అన్నారు నిర్మాత అల్లు అరవింద్. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన మూవీ తండేల్. ప్రెస్ మీట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరి సహకారంతో తండేల్ సినిమా పెద్ద సూపర్ హిట్ అయింది. మా టీమ్ అంతా కలిసి ఆంధ్రాలో సక్సెస్ టూర్ చేస్తున్నారు. ప్రజల నుంచి చాలా అద్భుతమైనటువంటి స్పందన వస్తుంది. ఇవాళ కలవడానికి ముఖ్య ఉద్దేశం



పైరసీ. నిర్మాతలు, ఫిల్మ్ ఛాంబర్, ఓటీటీ చర్యల వల్ల కొన్ని సంవత్సరాలుగా సినిమా పైరసీ ఆగింది. అయితే రెండు నెలల నుంచి మళ్లీ పైరసీ రాక్షసి పడగ విప్పి నాట్యం ఆడుతోంది. మొన్న దిల్ రాజు సినిమాని ఇలాగే ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. చాలా ప్రయత్నాలు చేసి, లింక్‌లు తొలగించాం. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో సెల్‌ఏర్పాటు చేశాం. వాళ్లు పగలూ రాత్రి పైరసీ నియంత్రణకు పనిచేస్తూ ఉంటారు. సమస్య ఏంటంటే, చాలా మంచి ప్రింట్ ఎక్కువగా వచ్చేస్తోంది. వాట్సప్ గ్రూపుల్లో లింకులను ఫార్వర్డ్ చేస్తున్నారు. ఇలా చేస్తున్న వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల అడ్మిన్‌లను గుర్తించాం. వారిని సమాచారాన్ని సైబర్ క్రైమ్ దృష్టికి తీసుకెళ్లాం. వారందనినీ అరెస్ట్ చేయిస్తాం. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక. అడ్మిన్లు జాగ్రత్తగా ఉండండి. మీరు జైలు వెళ్లే అవకాశం ఉంది. మేము పట్టుదలతో ఉన్నామన్నారు.

వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక. అడ్మిన్లు జాగ్రత్తగా ఉండండి. మీరు జైలు వెళ్లే అవకాశం ఉంది. మేము పట్టుదలతో ఉన్నాం. పైరసీ పెద్దక్రైమ్. ఇప్పుడు సైబర్ సెల్స్ బాగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు మిమ్మల్ని పట్టుకోవడం కూడా తేలిక. ఆర్టీసీ బస్సుల్లో సినిమా పైరసీ ప్రింట్ ప్రదర్శించడం డ్రైవర్ అమాయ

# 'లైలా' ప్రీ రిలీజ్ ఈవెంట్ సక్సెస్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ లైలా ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లేటెస్ట్‌గా విడుదలైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ మెగా మాస్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మెగా స్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. మెగా మాస్ ప్రీరిలీజ్ ఈవెంట్ మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇలాంటి ఈవెంట్స్‌కి రావడం వల్ల ఇక్కడున్న ఎనర్జీ నాకు ఎంతో ఉత్సాహం ఇస్తుంది. ఇంత ఎనర్జీ ఇచ్చిన అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. విశ్వక్ సేన్ ఫంక్షన్ కి వెళ్తున్నావా? అని అడిగారు. ఏం ఎందుకు వెళ్ళకూడదు? అతను మన మనిషి కాదు.. బాలకృష్ణ.. అప్పుడప్పుడు తారక్ అంటాడు. అంటే మనుషులంటే వేరే వాళ్ళ మీద అభిమానం ప్రేమ ఉండకూడదా? మా ఇంట్లోనే మా అబ్బాయికి సూర్య అంటే చాలా ఇష్టం. అంత మాత్రాన వాడి ఫంక్షన్‌కి నేను వెళ్ళకూడదా? విశ్వక్‌కి ఈ ప్రశ్న అడగడం నేను చూశాను. దానికి విశ్వక్ చాలా చక్కని సమాధానం చెప్పాడు. మా ఇంటికి కాంపౌండ్ ఉంటుంది కానీ సినిమా ఇండస్ట్రీకి కాంపౌండ్ లేదు అన్నాడు. నిజంగా తనని అభినందిస్తున్నాను. అభిమానులు వాల్ పోస్టర్లు చింపుకోవడం నేను చూశాను. నెల్లూరులో మా కజిన్స్ ఒకరు రామరావు గారిని, ఒకరు ఏఎన్ఆర్ అభిమానించి ఒకరిని ఒకరు కొట్టుకునేవారు. హీరోలు బాగానే వుంటారు. అభిమానులు కొట్టుకుంటున్నారనే ఆలోచన ఆ రోజు నుంచే నాకు మొదలైయింది. నేను ఫిల్మ్ యాక్టర్ అయిన తర్వాత హీరోల మధ్య సక్యత సద్భావ వాతావరణం ఏర్పాటు చేయాలని బలంగా కోరుకున్నాను. మద్రాస్‌లో హనీ హౌస్‌లో అందరం కలిసి పార్టీలు చేసుకునే వాళ్ళం. ఈ రోజుకి బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున మేమంతా కలసికట్టుగా వుంటాం. బాలయ్య 50 ఇయర్స్ వేడుకకు నేను వెళ్లాను. మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు. అందరం కలివిడిగా వుండాలి. పుష్ప 2 పెద్ద హిట్ అయ్యింది. దానికి నేను గర్విస్తాను. ఇండస్ట్రీలో ఒక సినిమా ఆడింది అంటే అందరం ఆనందం పడాలి. ఆ ఆనందం ఇవ్వడానికి ఈ వేడుకకు వచ్చాను. ఇండస్ట్రీ ఒకటే కాంపౌండ్. ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత ఎక్కడో అనగారిపోయిన కోరిక గబుక్కున పెళ్ళుబికింది. లైలా గెటప్ లో విశ్వక్ కసక్ లా అనిపిస్తున్నాడు (నవ్వుతూ). విశ్వక్ నిజంగా ఆడపిల్ల అయివుంటే గుండెజారి గల్లంతయ్యేది (నవ్వుతూ). అంతగ్లామర్‌గా వున్నాడు. నేను, నరేష్, రాజేంద్ర ప్రసాద్ లేడి గెటప్స్ వేశాం. ఆ సినిమాలన్నీ హిట్ అయ్యాయి. లైలా కూడా హిట్ గ్యారెంటీ. తప్పకుండ ఈ సినిమాకి ఆడియన్స్ వెళ్తారు. ఎంజాయ్ చేస్తారు. విశ్వక్ మాస్ క్లాస్ ఇటు అమ్మాయిగా అద్భుతంగా చేశాడు. దర్శకుడు రామ్ చాలా ఎంటర్ టైన్మెంట్‌తో తీశాడు. ఈ సినిమా బ్లాక్ బస్టర్. విశ్వక్ చాలా ప్రతిభావంతుడు. తన ఇండస్ట్రీలో జెండా పాతాలి. ఇప్పటికే ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమాతో మగవాళ్ళ గుండెల్లో స్థానం సంపాదించుకుంటాడు. అభిమన్యు సింగ్, పృథ్వీ, ఆకాంక్ష, కామక్షిఅందరూ చక్కగా పెర్ఫార్ చేశారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సాహు నిర్మాతగా ఇప్పుడే బ్లాక్ బస్టర్ ఇచ్చిన అనిల్ రావిపూడి దర్శకత్వంలో నేను ఒక సినిమా చేయబోతున్నాను. సినిమా సమ్మర్‌లో ప్రారంభం కాబోతోంది. ఇది ఆద్యంతం కామెడీగా వుంటుంది. ఎప్పుడు సెట్స్‌లోకి వెళ్లి నటిస్తానా అనే ఉత్సాహం వుంది. సాహు, గోల్డ్ బాక్స్ కొణిదెల సుస్మిత కలసి ఈ సినిమాని నిర్మిస్తారు. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. అందరికీ నమస్తే. జై హింద్ అన్నారు. మాస్ కా దాస్ విశ్వక్సేన్ మాట్లాడుతూ, అందరికీ గుడ్ ఈవినింగ్. చిరంజీవి ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత ఆయన కళ్ళలో ఒక ఆర్టిస్ట్ ఆనందంగా ఫీలవ్వడం కనిపించింది. అది నాకు ఫస్ట్ అవార్డ్, రివార్డ్. మా నాన్న చిరంజీవికి పెద్ద ఫ్యాన్. రాజకీయాల్లో ఆయన అనుచరునిగా వున్నప్పుడు మా కారు ఎవరో కాల్చేశారు. అది న్యూస్‌గా వచ్చింది. మేము భయంలో వున్నాం. డాడీ ఫోన్ రింగ్ అయితే నేను లిఫ్ట్ చేశాను. హాలో ఎవరు అంటే నేను చిరంజీవి అనే వాయిస్ వినిపించింది. వెంటనే డాడీకి ఫోన్ ఇచ్చాను. అప్పుడు అనిపించింది మా కారు కాలిపోవడం మంచి పని అయ్యిందని.(నవ్వుతూ) కారు కాలిపోయిందనే దిగులుమర్చిపోయి చిరంజీవి కాల్ చేశారని సెలబ్రేట్ చేసుకున్నాం. అదొక మెమరబుల్ మూమెంట్. నా సినిమాకి ఆయన సపోర్ట్ చేయడానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కథ నాదగ్గరకి తీసుకొచ్చింది సాహు. ఇది నా కెరీర్‌లో స్పెషల్ మూవీ.



జియా శంకర్ నయా లుక్



# 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ వేడుక

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్‌మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్‌బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, అత్యధిక వసూళ్ళు సాధించిన మొదటి తెలుగు రిజినల్ చిత్రంగా చరిత్ర సృష్టించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ విక్టరీ వేడుకని నిర్వహించింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఈ వేడుకుకు అతిథిగా హాజరయ్యారు. డైరెక్టర్ హరీష్ శంకర్, వశిష్ట, వంశీపైడిపల్లి స్పెషల్ గెస్ట్‌లుగా హాజరయ్యారు. ఈ వేడుకలో నిర్మాతలు చిత్ర యూనిట్‌తో పాటు ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్‌కి షీల్డ్స్ అందించారు. విక్టరీ వేడుకలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, అందరికీ థాంక్ యూ. మీరంతా ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా వుంది. ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం ని సెలబ్రేట్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఓ మంచి దేవుడా.. నేను అడగకుండానే కలియుగ పాండవులు



సినిమా ఇచ్చావు. నేను అడగకుండానే చాలా హిట్లుఇచ్చావు. చంటి లాంటి సినిమా ఇచ్చి పెద్ద బ్లాక్ బస్టర్ చేశావు(నవ్వుతూ) ప్రేమించుకుందాం రా, బొబ్బిలి రాజా, సీతమ్మ వాకిట్లో, గణేష్, లక్ష్మీ, తులసి, రాజా ఇలా ఎన్నో ఇచ్చావు. 2000లో మళ్ళీ ఒక ఇండస్ట్రీ హిట్ కలిసుందాంరా ఇచ్చావ్. 2025లో ఏం ఆడకుండా సైలెంట్‌గా ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చావు. ఇది కలా నిజమా తెలియడం లేదు. అభిమానులు ప్రేక్షకులు ఇండస్ట్రీలో వున్న వారంతా కోరుకోవడం వలనే ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చిన అందరికీ థాంక్ యూ. ఈ సినిమా బిగినింగ్ నుంచి చాలా ఎంజాయ్ చేశాను. మా గురువు రాఘవేంద్రరావు మంచి ఫ్యామిలీ ఫిల్మ్ చేయ్ పెద్ద హిట్ అవుతుందని చెప్పేవారు.

# 'ఎస్‌వి18' టైటిల్, గ్లింప్స్ అదుర్స్

ది కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈజ్ బ్యాక్ డిఫరెంట్ స్క్రిప్ట్‌లను ఎంచుకుంటూ ఎంటర్టైన్మెంట్‌ని అందించే హీరో శ్రీ విష్ణు ప్రస్తుతం తన ఎస్‌వి18 మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సమర్పిస్తోంది. నిను వీడని నీడను నేనే ఫేం కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి ఎస్‌వి18 చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టైటిల్‌ను హిలేరియస్ పోస్టర్, ఆసక్తికరమైన గ్లింప్స్ ద్వారా మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో శ్రీ విష్ణు రిబెలియస్ లుక్‌లో, ఒక చేతిలో మ్యూజిక్ సిస్టం, మరొక చేతిలో దీపావళి క్రాకర్ పట్టుకుని రావడం ఆకట్టుకుంది. 35 ఏళ్ల వయసులో కూడా తాను ఎందుకు ఒంటరిగా ఉన్నాడో హిలేరియస్ గా వివరిస్తూ వెన్నెల కిషోర్ డైలాగ్‌తో టైటిల్ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు వాలెంటైన్స్ డే రోజున ఒక పార్కులోకి మ్యూజిక్ సిస్టమ్, క్రాకర్ కాల్చడం వంటి సన్నివేశాలు అలరిస్తాయి. అతను రెడ్ బెలూన్లు పేల్చడం, అతని చుట్టూ ఉన్న జంటలను అప్సెట్ అవుతారు. ఆసక్తికరంగా, ఇద్దరు వేర్వేరు అమ్మాయిలు అతన్ని ప్రేమిస్తున్నప్పటికీ, అతను ఒంటరిగా ఉండటం, సినిమా టైటిల్ అండ్ సింగిల్ అని రివిల్ అవ్వడం క్యురియాసిటీ పెంచింది. పోస్టర్, గ్లింప్స్, టైటిల్ యుత్ ఫుల్‌గా వున్నాయి. శ్రీ విష్ణు స్టైలిష్ మేకోవర్ ఆకట్టుకుంది. ఈ గ్లింప్స్ హీరోయిన్లు కేతికా శర్మ, ఇవానా పరిచయమయ్యారు. నేపథ్యంలో ఒంటరి వాడిని అనే టైమ్‌లెస్ పాట ఉంది, ఇది సన్నివేశానికి ఒక ఫన్నీ ఎలిమెంట్ ని జోడిస్తుంది. ఆర్ వేల్‌రాజ్ విజువల్స్ కలర్‌ఫుల్‌గా, డైనమిక్‌గా ఉన్నాయి, విశాల్ చంద్ర శేఖర్ సంగీతం ఉత్సాహంగా మరింత పెంచింది. ఈ చిత్రానికి ప్రవీణ్ కెవిఎల్ ఎడిటింగ్‌ను నిర్వహిస్తుండగా, చంద్రిక గొర్రెపాటి ఆర్ట్ డైరెక్టర్. హిలేరియస్ టైటిల్ గ్లింప్స్‌తో, ఫన్ ఫుల్ రోలర్‌కోస్టర్ రైడ్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. నటీనటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: సమర్పణ: అల్లు అరవింద్, రచన, దర్శకత్వం: కార్తీక్ రాజు, నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి, బ్యానర్లు: గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్, సంగీతం: విశాల్ చంద్ర శేఖర్. డిఓపి: ఆర్ వెల్‌రాజ్,



ఎడిటర్: ప్రవీణ్ కెవిఎల్, డైలాగ్స్: భాను భోగవరపు అండ్ నందు సవిరిగాన, ఆర్ట్: చంద్రికా గొర్రెపాటి, కాస్ట్యూమ్ డిజైనర్: అయేషా మరియం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అజయ్ గద్దె, డైరెక్షన్ టీం: రామ నరేష్ నున్న, ప్రసన్న నెట్టెం, శంకర్‌కొత్త.

# 'కన్నప్ప' నుంచి శివా శివా శంకరా సాంగ్ విడుదల

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రాన్ని అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మంచు మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ చేతుల మీద ఈ పాటను విడుదల చేశారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ రవిశంకర్ ఆశ్రమంలో డా.మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, కన్నడ డిస్ట్రిబ్యూటర్ రాక్‌లైన్ వెంకటేష్, నటి సుమలత, భారతి విష్ణువర్ధన్, సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సీ, నటుడు అర్పిత్ రాంకా, రామజోగయ్య శాస్త్రితో సహా కన్నప్ప బృందంతో ఈ పాటను రిలీజ్ చేశారు. 'ఈ చిత్రం భక్తిశ్రద్ధలతో కూడినది, మా మొదటి పాటను శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ఆవిష్కరించడం నిజంగా మా అదృష్టం' అని కన్నప్ప టీం తెలిపింది. కన్నప్ప నిర్మాత డా. మోహన్ బాబు మాట్లాడుతూ..'శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ఈ పవిత్ర గీతాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను. కన్నప్ప అనేది శివునితో మమేకం చేయబడిన చిత్రం. ఇదే మా ప్రయాణానికి అపారమైన ఆధ్యాత్మిక విలువను జోడిస్తుంది' అని అన్నారు. 'శివా శివా శంకరా' అంటూ సాగే ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ ఆహ్లాదకరమైన బాణీకి.. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఇక ప్రభుదేవా కొరియోగ్రఫీ పాటను మరింత అర్థవంతంగా మార్చింది. న్యూజిలాండ్ అందాలను చూసిఆడియెన్స్ అబ్బురపోయేలా ఈలిరికల్ వీడియో ఉంది. ఇక హిందీలో ఈపాటను జావేద్ అలీ పాడగా.. శేఖర్ అస్తిత్వ సాహిత్యాన్ని అందించారు. ఎంతో పాజిటివిటీని పెంచేలా ఉన్న ఈ పాటతో కన్నప్ప మీద ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. కన్నప్ప సినిమామేకింగ్, క్వాలిటీ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పేందుకు ఈ ఒక్క పాట చాలు అన్న స్థాయిలో ఉంది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతితెలిసిందే. ఈ సినిమాలో డా. మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి మహామహులెందరో నటిస్తున్నారు.



# 'గార్డ్' మీట్ ది ప్రెస్

రాజ్ రెడ్డి చీలం హీరోగా జగ పెద్ది దర్శకత్వంలో అను ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అనసూయ రెడ్డి నిర్మించిన చిత్రం 'గార్డ్'. రివేంజ్ ఫర్ లవ్ అనేది ఉప శీర్షిక. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28న రిలీజ్ చేయబోతోన్నారు. సినిమా మొత్తాన్ని ఆస్ట్రేలియాలో షూట్ చేయడం విశేషం. హారర్, థ్రిలర్, లవ్ ఎలిమెంట్స్‌తో రాబోతోన్న ఈ చిత్రంలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. విరాజ్ రెడ్డి చీలం మాట్లాడుతూ, 'గార్డ్ మూవీ



కోసం ఇలా మొదటి సారిగా మీడియా ముందుకు వచ్చాను. గార్డ్ కోసం చాలాకష్టపడ్డాం. మీడియా సపోర్ట్ ఉంటేనే ఇండస్ట్రీలో ఏదైనా సాధించగలం. మా టీంను మీడియా సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నాను. మా టీజర్ నచ్చితే మాకు సపోర్ట్ చేయండి. మా డైరెక్టర్, టీం ఆస్ట్రేలియాలో ఉంది. రాజేష్ ఎడిటింగ్ చాలా బాగుంటుంది. అవుట్ పుట్ బాగా ఇచ్చాడు. సౌండ్ డిజైనింగ్, మిక్సింగ్ చేసిన బీనా లేడీ బాస్ టైపులో ఉంటారు. పార్థు పోస్టర్లను చక్కడా డిజైన్ చేశారు. సందీప ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డారు. ప్రణయ్ మా సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు. మంచి లవ్ సాంగ్స్ ఇచ్చారు. సిద్దార్థ్ బీజీఎం గురించి అందరూ మాట్లాడుకుంటారు. జగపెద్ది మా సినిమాకు దర్శకుడు. ఆయన్నుంచి నేను చాలా నేర్చుకున్నాను. ఈ సినిమాలో ఏ ఒక్కరూ కొత్త యాక్టర్ అన్న ఫీలింగ్‌రాదు. మిమి లియోనార్డ్, శిల్పా ఇలా అందరూ అద్భుతంగా నటించారు. అందరి సపోర్ట్ వల్లే ఈ సినిమాను ఇంత బాగా తీయగలిగాను. చిన్నచిత్రాలను అందరూ సపోర్ట్ చేయండి' అని కోరారు. మ్యూజిక్ డైరెక్టర్ ప్రణయ్ మాట్లాడుతూ, 'గార్డ్ పాటలు అద్భుతంగా ఉంటాయి. కేవలం లవ్‌స్టోరీ మాత్రమే కాకుండా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. మ్యూజిక్ బాగుంటుంది. సాంగ్స్, ఆర్ఆర్ అందరినీ మెప్పిస్తుంది. ఆడియో,సౌండ్‌మిక్సింగ్ కూడా మా స్టూడియోలోనే జరిగింది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన అనసూయ మేడంకు థాంక్స్. విరాజ్‌లో నటన పట్ల చాలా ప్యాషన్ ఉంది. సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.నేపథ్య సంగీత దర్శకుడు సిద్దార్థ్ మాట్లాడుతూ, 'గార్డ్ చిత్రానికి నేను ఆర్ఆర్ ఇచ్చాను. ఇలాంటి థ్రిల్లర్ చిత్రాలకు ఆర్ఆర్ చాలా ఇంపార్టెంట్. విరాజ్‌కు అన్ని క్రాఫ్ట్‌ల మీద నాలెడ్జ్ ఉంది. జగా ఈమూవీని ఎంతో చక్కగా తీశారు.

# 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ట్రైలర్ లాంచ్

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన తిబిళీ ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే' చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఒరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మరిముత్తు దర్శ కత్వం వహించారు. ఈమూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ విడుదల చేస్తున్నారు. కోస్తాంధ్రలో పూర్వీ పిక్చర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఈ ట్రైలర్‌లో అన్ని రకాల అంశాలను జోడించారు. యూత్‌కి కావాల్సినంత వినోదం, ప్రేమ, రొమాన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్నింటినీ జోడించారు. ఇంజినీరింగ్‌లో 48 బ్యాక్‌లాగ్‌లు పెట్టుకున్న హీరో.. కాలేజీలో పనీ పాటా లేనీ గాలికి తిరిగే ఓ కుర్రాడిగా కనిపించాడు. ప్రేమ, బ్రేకప్, లైఫ్‌లో సెటిల్ అవ్వడం కోసం కష్టపడే తీరు ఇలా అన్నీ చూపించారు. ఫ్యామిలీ ఎమోషన్‌ను కూడా ట్రైలర్‌లో చూపించారు. బాధత్యా రాహిత్యంగా ఉండే కుర్రాడి జీవితంలో వచ్చే సమస్యలు, సవాళ్లను చూపిస్తూ.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఓ ఎంటర్టైనర్ మూవీ అవుతుందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఈ చిత్రంలో కె.యస్. రవికుమార్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్ వంటి స్టార్ డైరెక్టర్లు ముఖ్య పాత్రలను పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో, టీజర్, పాటలు సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇక ఈ ట్రైలర్‌తో సినిమాపై మరింత బజ్ ఏర్పడింది. ఈ మూవీకి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా అర్చన కల్పాతి, అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఐశ్వర్య కల్పాతి పనిచేస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందించగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫర్‌గా పని చేశారు, ప్రదీప్ ఇ. రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎమ్. వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో వి.జె. సిద్ధు, హర్షత్ ఖాన్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 21న థియేటర్లలో ఈచిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది.



12-2Pg5.qxd:12-2Pg5.qxd 01/01/01 6:39 AM Page 1



# హైడ్రోజెన్‌రైలు ట్రయల్ రన్‌కు సిద్ధం





## రాజ్యసభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** భారత్‌లో అత్యాధునిక హైడ్రోజెన్ రైళ్లను త్వరలోనే ప్రవేశపెడుతున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. రాజ్యసభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రపంచదేశాల్లో ఈ రైళ్ల ఇంజిన్లు 500 నుంచి 600 అశ్వికశక్తితో మాత్రమే ఉంటాయని భారత రైల్వేల హైడ్రోజెన్ రైళ్ల ఇంజిన్లు మాత్రం 1200 అశ్వికశక్తితో ఉన్నాయని అన్నారు. రైలు ప్రపంచంలోనే అత్యంత పొడవయిన రైలుగా వస్తోందని రైల్వే మంత్రి వెల్లడించారు. రైలు పొడవుతోపాటు సాంకేతికగా అభివృద్ధిచేసామన్నారు. హైడ్రోజెన్ రైలు ప్రగతిపై ఎంపి అజిత్‌కుమార్ భూయాన్ అడిగినప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానం ఇచ్చారు. రైలుతోపాటు హైడ్రోజెన్‌ను తిరిగి నింపేందుకు ఇంటిగ్రేటెడ్ హైడ్రోజెన్ ఉత్పత్తినిల్వ పంపిణీ సౌకర్యాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.

డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ ర్యాక్‌లపై హైడ్రోజెన్ ఇంధన కణాల రెట్రోఫిట్మెంట్‌ద్వారా ఈరైలును తయారుచేస్తున్నారు. రైల్వే రీసెర్చి డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ స్పెసిఫికేషన్లు సిద్ధంచేసింది. హైడ్రోజెన్ రైలు స్టేటస్‌పై ఎంపి అజిత్‌కుమార్‌భూయాన్‌అడిగిన ప్రశ్నకు ఆయన రైల్వే మంత్రి సమాధానం చెప్పారు. హైడ్రోజెన్‌ను తిరిగి నింపేందుకు అదనపు సౌకర్యాలు పెంపొందించామన్నారు. ఇందుకు అవసరమైన ఆమోదంకోసం పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ పెసోను అభ్యర్థించామన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారతీయ రైల్వే తీసుకున్న కీలకమైన చొరవ అని అన్నారు. ఇప్పటివరకూ కేవలం నాలుగుదేశాలుమాత్రమే హైడ్రోజెన్ రైళ్లనుప్రారంభించాయి. జర్మనీ,ఫ్రాన్స్, స్వీడన్ చైనాలు ప్రారంభించాయని, ఇపుడు ఐదోదేశంగా భారత్ నిలుస్తుందన్నారు. అంతేకాకుండా ఈ ఐదు దేశాలలోని ఇంజన్ల సామర్థ్యం కంటే భారత్ ఇంజిన్ల సామర్థ్యం ఎక్కువ ఉంటుందని అన్నారు.

ప్రస్తుతం ఈరైలు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారవుతున్నదని త్వరలోనే ట్రయల్ ఆపరేషన్‌కు తీసుకువస్తున్నట్లు తెలిపారు. హైడ్రోజెన్ అనేది పూర్తిగా కాలుష్య రహితమని, రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించిందని అన్నారు. భారత దేశపు మొట్టమొదటి హైడ్రోజెన్ రైలు జింద్ సోనెపట్ సెక్షన్‌లోని 89 కిలోమీటర్ల మార్గంలో ట్రయల్‌రన్ నిర్వహిస్తారన్నారు.



# మహారాష్ట్రలో 167కి పెరిగిన జిబిఎస్ వైరస్‌కేసులు

**ముంబయి, ఫిబ్రవరి 11:** మహారాష్ట్రలో గులియన్‌బారే సిండ్రోమ్ (జిబిఎస్) కేసులు పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లో కరోనా సృష్టించిన కల్లోలం తర్వాత మళ్లీ ఈకొత్తపేరు ఇపుడు గడగడలాడిస్తోంది. ఏరోగం ఎంత విధ్వంసంచేస్తుందోనని హడలెత్తిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జిబిఎస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది మహారాష్ట్రలో ఈ జిబిఎస కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటవరకూ రాష్ట్రంలో 192 గులియన్ బారే సింద్రోమ్ అనుమానిత కేసులు నమోదు అయ్యాయి. వాగిలో 167 కేసులు నిర్ధారణ అయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక ఈ వైరస్ కారణంగా ఏడు మరణాలు కూడా నమోదయ్యాయి. అందులో ఒకరు జిబిఎస్ కారణంగానే మరణించినట్లు నిర్ధారణ అయింది. మిగిలిన ఆరు కేసులపై అనుమానాలు ఉన్నాయని అధికారులు చెపుతున్నారు. 167 కేసుల్లో పూణె కార్పొరేషన్‌పరిధిలో 39, ఇతర గ్రామాల నుంచి 91 పింప్రిచించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 29, పూణె గ్రామీణప్రాంతంలో 25, ఇతర జిల్లాలనుంచి 8 కేసులు రికార్డయ్యాయి. ప్రస్తుతం 48మంది రోగులు ఐసియులో చికిత్సపొందుతున్నారు. వారిలో 21 మంది వెంటిలేటర్లపై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక చికిత్స అనంతరం సుమారు 91 మంది బాధితులు ఆసుపత్రులనుంచి డిశ్చార్జి అయినట్లు వెల్లడించారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మహారాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభావితప్రాంతాల్లో నిఘాను పెంచి నివారణచర్యలు వేగవంతంచేసింది. పూణె కార్పొరేషన్, సింహగడ్ రోడ్డు లోని నాందేడ్ గ్రామం, ధయారి పరిసర ప్రాంతాల్లో 30 ప్రైవేటు నీటిసరఫరా ప్లాంట్లను సీజ్‌చేసింది. జిబిఎస్ వ్యక్తి రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర స్థాయిలో దాడిచేస్తుంది. తద్వారా నాడీవ్యవస్థన ప్రభావితంచేస్తుంది. అందుకే దీన్ని ఆటో ఇమ్యూన్ సింద్రోమ్ అని అంటారు. వీటివల్ల బాధితుడిలోని నరాలు కండరాలు బలహీనంగా మారతాయి. వైరల్ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు సోకినవారు అలాంటి సమయంలో ఈ గులియన్ బారే సింద్రోమ్ బారినపడే ప్రమాదం ఉంది.

దీనివల్ల రోగి నాడీవ్యవస్థ నిర్వీర్యం అవుతుంది. పాదాలనుంచి మొదలై పైవరకూ ఈ సింద్రోమ్ పాకుతుంది. కాళ్లనుంచి శరీరంలోని ఒక్కోభాగం కదలిక లేకుండాపోతుంది. కండరాలు బలహీనమవుతాయి. భరించలేని నొప్పితో బాధపడతారు. విపరీతమైన నిస్సత్తువ ఆవహిస్తుంది. ఎక్కువగా పురుషుల్లోనే ఈ సింద్రోమ్ కనిపిస్తుంది. అన్ని వయసులవారికి ఈ జిబిఎస్ ముప్పు పొంచి ఉంటుంది.

ప్రధానమైన లక్షణం అత్యంత నీరసంగా ఉంటుందని ఎన్‌ఐఎన్‌డిఎస్ సంస్థ ప్రకటించింది. తొలిదశలో మెట్లెక్కుతున్నా, నడుస్తున్నా కూడా విపరీతమైన నీరసం రావడాన్ని తొలిలక్షణంగా భావించవచ్చని వైద్యనిపుణులు చెపుతున్నారు.



# డబుల్‌ఇంజన్ సర్కారు డబుల్ తప్పిదాలే!

## యుపి తొక్కిసలాటపై ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** మహాకుంభ్ నిర్వహణలో యాజమాన్య లోపాలు అనేకం ఉన్నాయని, ఇప్పటికీ ఎంతమంది తొక్కిసలాటలో చనిపోయారన్న తుది గణాంకాలను విడుదలచేయలేకపోతోందని యుపి ప్రభుత్వంపై అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. డిజిటల్ వ్యవస్థలను అమలుచేస్తున్నామన్న ప్రభుత్వం తన సాంకేతికతతో ఎంతమంది చనిపోయారో కూడా గుర్తించలేకపోయిందని, ఎంతోభారీ ఎత్తున డిజిటైజేషన్ సాయంతో ప్రచారం చేసుకున్నదని తీరా వాస్తవాల్లోకి వెళ్లితే సమాచార లోపం కనిపిస్తోందని కన్నౌజ్ ఎంపి అఖిలేష్ అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం డబుల్ తప్పిదాలు చేస్తోందని ఎద్దేవాచేసారు. కుంభ్‌లో మొదటిసారిగా భక్తులు 300 కిలోమీటర్లమేర ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుపోయారని సరిహద్దులు సీల్‌చేసారని, ఇదేనా వికసిత్ భారత్ అంటే అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. కనీసం ట్రాఫిక్‌ను కూడా సరిచేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని భూమిపైనే ఏమీ చేయలేని ప్రభుత్వం ఇక చంద్రునిపై ఏంచేస్తుందని అఖిలేష్ ఎద్దేవాచేసారు. ఇపుడు ఆ డ్రోన్లు ఎక్కడ ఉన్నాయని డిజిటైజేషన్‌గురించి పెద్దఎత్తున ప్రచారంచేసుకుంటున్నామని, మహాకుంభ్‌లో ఆచూకీ గల్లంతయినవారు, చనిపోయిన వారి తుదిగణాంకాలు కూడా విడుదల చేయలేని అదునాతన సాంకేతిక వ్యవస్థలో మనం ఉన్నామా అంటూ ఆయన మండిపడ్డారు. యుపిలో డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉందని చెప్పుకుంటున్నారని, అయితే ఈ డబుల్ ఇంజన్ ప్రభుత్వం డబుల్ తప్పిదాలు చేయడంలో ఆరితేరిపోయిందని అన్నారు. ప్రతి12 ఏళ్లకోసారి ఈ మెగా కార్యక్రమం జరుగుతున్నదని, అలాంటప్పుడు ముందుగానే ఎందుకు జాగ్రత్తలు ప్రణాళికలు తీసుకోలేదని, 45 రోజుల పాటుజరిగే ఈ వేడుకను ఇలాగేనా నిర్వహించడం అని లోక్‌సభలో అఖిలేష్ ప్రశ్నించారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 44 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానమాచరించినట్లు చెపుతున్నారని మరిన్ని భద్రతా చర్యలు చేపట్టని పరిస్థితుల్లో మరింతగా ప్రమాదాలు జరుగుతాయని యుపి ప్రభుత్వం ఇందుకు జవాబుదారి కావాలని అన్నారు.

# పంజాబ్‌లో నాయకత్వ మార్పిడి తప్పదా!



## ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ సమావేశం

**అమృత్‌సర్,ఫిబ్రవరి 11:** ఢిల్లీఎన్నికల ఫలితాలతో పొరుగుననే ఉన్న పంజాబ్ అప్రమత్తం అయింది. పంజాబ్‌లో ఎట్టిపరిస్థితుల్లో అయినా సరే బిజెపి ఆప్ ప్రభుత్వాన్ని కూలగొడుతుందన్న భయాలు ఆపార్టీలోపెరిగాయి. దీనితో ఇపుడు కేజ్రీవాల్ ఆప్ ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. ఢిల్లీలోని కపుర్తలా హౌస్‌లో జరిగిన ఈ సమావేశం పలువురి దృష్టిని ఆకర్షించింది. పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ ఎందుకు సమావేశం అయ్యారన్న అంశాలపై ఎక్కువ ఊహాగానాలు జరిగాయి. పంజాబ్ సిఎం భగవంత్‌సింగ్ మాన్ స్థానంలో కొత్త వ్యక్తిని సిఎంగా నియమించబోతున్నారన్న ప్రచారం జరిగింది. ముఖ్యంగా రాజౌరి గార్డెన్‌నియోజకవర్గంనుంచి ఎన్నికైన ఎమ్మెల్యే మంజిందర్‌సింగ్ సిర్సా ఆప్ సమావేశంపై కీలక వ్యాఖ్యలుచేసారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాలు నియంత్రించడంలోను, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా నెలనెలా ప్రతి మహిళకు వెయ్యి రూపాయలు అందచేయడంలో ఆప్ సర్కారు విఫలం అయిందని, ఈవైఫల్యాలన్నింటినీ భగవంత్‌మాన్‌పై నెట్టేసి ఆయనను పదవీచ్యుతుడిని చేయాలని కేజ్రీవాల్ భావిస్తున్నట్లు ఆరోపించారు. భగవంత్‌మాన్‌ను గద్దెదించి సిఎం పీఠంపై కూర్చోవాలనేది కేజ్రీవాల్ ఉపాయంగా ఉందన్నారు.


సమావేశం తర్వాత బయటికి వచ్చిన పంజాబ్ సింగ్ భగవంత్‌మాన్‌ను సిర్సా కామెంట్స్‌పై ప్రశ్నించగా ఆయన బిగ్గరగా నవ్వారు. తర్వాత మాట్లాడుతూ బిజెపి వారికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోనీయండి అన్నారు. పంజాబ్‌లో అర్హులైన ప్రతి మహిళకు రూ.1000 అందుకోబోతోందని అన్నారు. పంజాబ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్‌నేత ప్రతాప్‌సింగ్ బజ్వాచేసిన వ్యాఖ్యలపైనా భగవంత్‌మాన్ స్పందించారు. కాంగ్రెస్‌నేత ప్రతాప్‌సింగ్ బజ్వా తనతో 20 మంది ఆప్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని గతమూడేళ్లుగా చెపుతున్నారని, ముందుగా ఆయన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి ఎన్ని సీట్లు గెలిచిందో లెక్కపెట్టుకోవాలని ఎద్దేవాచేసారు. ఢిల్లీలో వరుసగా 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వరుసగా గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లోఒక్క ఎమ్మెల్యే సీటుకూడా గెలుచుకోలేక పోయిందని, ఈసారి ఓటుషేరుమాత్రం పెంచుకోగలిగందని కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు గుర్తించిందన్నారు. అయితే స్వయంగా తనసోదరుడు బిజెపిలో చేరితేనే బజ్వా ఆపలేకపోయారిన ఆప్ ఎమ్మెల్యేల గురించి ఆలోచిస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకపార్టీలో ఇలాంటి సమావేశాలు స్వసాధారణమని తాము భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నామని ఆప్‌నేతలు వెల్లడించారు. ఇందులో కొత్తేమీ లేదన్నారు.

# అఖనూర్ సెక్టార్‌లో మందుపాతర పేలుడు

## ఇద్దరుసైనికులు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

**జమ్ము, ఫిబ్రవరి 11:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు అమర్చిన మందుపాతరకు ఇద్దరు సైనికులు మృతిచెందారు.మరోసైనికుడు తీవ్ర గాయాలపాలయ్యారు. అఖనూర్ సెక్టార్‌లో మంగళవారం సైనికదళాలు సరిహద్దు వెంబడి గస్తీ నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 3.30 గంటలసమయంలో ఈ బాంబు పేలినట్లు ఆర్మీ ఒకప్రకటనలో తెలిపింది. పేలుడుతో తీవ్ర గాయాలపాలయిన సైనికులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఓ కెప్టెన్ మరో సైనికుడు చికిత్సపొందుతూ మృతిచెందారు. మరో సైనికుడిచికిత్సకోసం గగనమార్గంలో ఆర్మీ ఆసుపత్రికి తరలించినట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. ఈ ఘటన తర్వాతసైన్యం ఆప్రాంతంలో అదనపు దళాలను మోహరించింది. ఎల్వోసీ వెంబడి తనిఖీలు తీవ్రతరంచేసింది. పేలుడుఘటన గురించి జమ్ములోని వైట్‌నైట్ కోర్‌యూనిట్ ఎక్స్‌వేదికగా వ్లెలడించింది. ప్రాణ త్యాగం చేసిన సైనికులకు ఆర్మీ వందనాలు అని పోస్టుచేసింది.

# ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో కలిసిపోవచ్చు!



## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు.. కాకపోవచ్చు అని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈవ్యాఖ్యలుచేశారు. 'వారు (రష్యా-ఉక్రెయిన్‌లను ఉద్దేశిస్తూ) ఒప్పందం చేసుకోవచ్చు. చేసుకోకపోవచ్చు. ఉక్రెయిన్‌లు రష్యన్‌లు కావొచ్చు.. కాకపోవచ్చు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌తోపాటు అరుదైన ఖనిజాల వినియోగం అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పోరాటాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో కీవ్‌కు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ వచ్చేవారం మ్యానిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు. దాదాపు మూడేళ్లుగా ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధం కొనసాగుతుంది. అయినా ఎక్కడా ముగింపు ఛాయలు కనిపించడం లేదు. ఈ క్రమంలో అధికారంలోకివచ్చిన ట్రంప్.. తాను యుద్ధాన్ని ఆపేస్తానని పలు మార్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు శాంతిచర్చలకు రావాలని పిలుపునిచ్చారు. రష్యా చర్చలకు వచ్చేందుకు నిరాకరిస్తే.. ఆంక్షలు విధిస్తానంటూ హెచ్చరికలు సైతం చేశారు.

ఇదిలా ఉండగా.. ఇటీవల పుతిన్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి.. 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ప్రతిపాదించగా, దీనికి వారు సైతం అంగీకరించారన్నారు. ఈ డీల్‌లో భాగంగా కీవ్ అధీనంలోని అరుదైన ఖనిజాలను అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

# కవ్వింపు చర్యలతో తీవ్ర సైనిక ఘర్షణ!



## అమెరికాకు ఉత్తరకొరియా హెచ్చరిక

**ప్యాంగ్‌యాంగ్, ఫిబ్రవరి 11:** కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమయ్యేలా అమెరికా వ్యవహరిస్తోందని ఉత్తర కొరియా తీవ్రస్థాయిలో ఆరోపించింది. దక్షిణ కొరియాలో బూసాన్ రేవులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలపడం అత్యంత ప్రమాదకరమని పేర్కొంది. తమ జాతీయ భద్రతకు వాషింగ్టన్ తీవ్రమైన ముప్పుగా కనిపిస్తోందని ప్యాంగ్‌యాంగ్ ఆరోపించింది. ఈ మేరకు కెసిఎన్ఎ న్యూస్ ఏజెన్సీ ఉత్తర కొరియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటనను ప్రచురించింది.

'ఘర్షణ కోసం అమెరికా బలమైన ఉన్మాదానికి ఇది అద్దం పడుతోంది. వాషింగ్టన్ ప్రమాదకర కవ్వింపు చర్యలతో మేము ఆందోళన చెందుతున్నాం. ఇది కొరియా ద్వీపకల్పం చుట్టుపక్కల తీవ్రమైన సైనిక ఘర్షణకు దారితీయొచ్చు. కవ్వించేవారిపై చర్యలు తీసుకొనే మా చట్టబద్ధమైన హక్కును కచ్చితంగా వాడుకొంటాము' అని ఉత్తర కొరియా రక్షణ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. అమెరికా గుడ్డిగా తన బలాన్ని నమ్ముకొంటోందని వ్యాఖ్యానించింది.

అమెరికాకు చెందిన యుఎస్ఎస్ అలెగ్జాండ్రియా జలాంతర్గామిని బుసాన్ పోర్టులో నిలిపారు. ఇందులోని సిబ్బందికి అవసరమైన నిత్యావసరాలను సరఫరా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఈ విషయాన్ని దక్షిణకొరియాకూడా ధ్రువీకరించింది. కాకపోతే.. ఈ జలాంతర్గామి రాకతో.. దక్షిణ కొరియా, అమెరికా నౌకాదళాలు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే అవకాశం ఏర్పడుతుంది. అమెరికా పసిఫిక్ దళంలో యుఎస్ఎస్ అలెగ్జాండ్రియా అత్యంత కీలకమైంది. ఇది అత్యంత వేగంగా శత్రువుపై దాడి చేయగలదు. ఇందులో అమెరికాకు అత్యంత ఇష్టమైన తోమహాక్ క్షిపణులు ఉన్నాయి. మరోవైపు ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రకటనపై సియోల్ స్పందించలేదు. కొరియా ద్వీపకల్పానికి అమెరికా-దక్షిణ కొరియాల సైనిక చర్యలు ప్రమాదకరమని ఆరోపించింది.

ఉత్తర కొరియా సరిహద్దుకు కేవలం 25 కిలోమీటర్ల దూరంలో వాషింగ్టన్-సియోల్ యుద్ధ విన్యాసాలు నిర్వహించాయి. దీనిపై ఆదివారం ప్యాంగ్‌యాంగ్ స్పందిస్తూ.. ఇరు దేశాలు ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# రూ.72కోట్ల ఆస్తి రాసిచ్చిన సంజయ్‌దత్ వీరాభిమాని

**ముంబయి, ఫిబ్రవరి 11:** సినీ హీరోలకు విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుందన్నది మనందరికీ తెలిసిందే. అభిమాన హీరోలకోసం చావకొట్టుకోడంకూడా చూస్తున్నాం. కొందరు అభిమానులు ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. కానీ తాను అభిమానించే హీరోకు ఏకంగా కోట్ల రూపాయల విలువైన ఆస్తులను రాసివ్వడం ఎప్పుడూ లేదు. కానీ ఇది వాస్తవమే. ముంబయికిచెందిన నిషా పాటిల్‌కు బాలివుడ్ హీరో సంజయ్‌దత్ అంటే విపరీతమైన అభిమానం. ఆయన ప్రతిసినిమా లెక్కలేనన్ని సార్లుచూసింది. ఇటీవలే ఆమె కన్నుమూసింది. ఆమె వయసు 62 ఏళ్లుకాగా ఆమె పేరిట సుమారు 72 కోట్లరూపాయల విలువైన ఆస్తులున్నాయి. తనకు చివరిరోజులు దగ్గరపడుతున్నాయనే విషయం గ్రహించిన నిషా పాటిల్ 2018లోనే తన ఆస్తి బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బు సంజయ్‌దత్‌కు చెందేలా వీలునామా రాయించింది. ఆమె చనిపోయిన తర్వాత ఆమె వీలునామా దస్తావేజులు సంజయ్‌దత్ ఇంటికి వచ్చాయి. సంజయ్‌దత్ ఒక్కసారిగా షాక్‌కు దురయ్యాడు. పరిచయంలేని వ్యక్తి ఆస్తిరాసివ్వడంచూసి చలించిపోయారు. అయితే ఆ ఆస్తిని సంజయ్‌దత్ తీసుకోలేదు. ఆ ఆస్తి తిరిగి ఆమె కుటుంబానికి చెందేలా చూడాలని తన లీగల్‌టీమ్‌కు సూచించారు.

# బలహీనంగా ఉంటే అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి అసాధ్యం



## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**బెంగళూరు, ఫిబ్రవరి 11:** అభివృద్ధి చెందుతున్న ప్రపంచ భద్రత, వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారితీస్తాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఏరో ఇండియా 2025లో భాగంగా బెంగళూరులో ఏర్పాటు చేసిన 'బ్రిడ్జ్' కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన రక్షణ సామర్థ్యాల గురించి మాట్లాడారు. 'నానాటికి ప్రపంచంలో సంఘర్షణలు పెరిగిపోతున్నాయి. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియడం లేదు. కొత్తగా ఆయుధీకరణ, అభివృద్ధి చెందిన సాంకేతిక ఇలా ఎన్నో అంశాలు ప్రపంచాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రపంచ భద్రత వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారితీస్తుందని నా ప్రగాఢ విశ్వాసం. శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 'బలహీనంగా ఉంటే అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి సాధ్యం కాదు. కాబట్టి రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకుంటున్నాం. మరింత మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. హిందూ మహాసముద్రం ప్రాంతంలో మేమంతా సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ద రీజియన్) విధానాన్ని అనుసరిస్తున్నాం. మారిటైం సెక్యూరిటీ, ఆర్థికవృద్ధి, బ్లూ ఎకానమీపై దృష్టి సారించాం. మా నిబద్ధతకు బ్రిడ్జ్ ఓ ఉదాహరణ. ప్రస్తుతం రక్షణ రంగంలో అభివృద్ధి, పరిశోధనలకు భారత్ గ్లోబల్ హబ్‌గా మారడం శుభపరిణామం. ఇది మన సామర్థ్యాలకు, ఆకాంక్షలకు నిదర్శనం' అని ఆయన పేర్కొన్నారు.

# డాలరు వర్సెస్ రూపాయి

## 3.3శాతం తరుగుదల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** డాలరుతో రూపాయి మారకం విలువలు మరింత క్షీణించాయి. మంగళవారం కరెన్సీ మార్కెట్‌లో భారీగా తగ్గుదల కనిపించింది. లోక్‌సభలో సభ్యులు వేసిన ప్రశ్నలపై ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తూ గత ఏడాది అక్టోబరునుంచి 2025 జనవరి వరకూ 3.3శాతం క్షీణించిందని వివరించారు. కొన్ని ఆసియా కరెన్సీలకంటే తక్కువగా కూడా ఉందని మంత్రి వివరించారు. 2024 కేలండర్ సంవత్సరంలో చివరి త్రైమాసికం ప్రారంభంనుంచి కూడా ఇతర ఆసియా కరెన్సీలతోపాటు రూపాయి కూడా క్షీణిస్తోందని అమెరికా డాలర్ మరింత పటిష్టపడిందని ఆయన అన్నారు. ఇందుకు అమెరికా ఎన్నికలు కూడా ఒక కారణం అయిందని ఆయన అన్నారు.

అక్టోబరు ఒకటి నుంచి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ డాలర్ సూచీ ఏడుశాతం పెరిగిందని, ఇతర మేజర్ ఆసియా కరెన్సీలన్నింటికంటే డాలర్ పటిష్టంగా ఉందని ఆయన వివరించారు. ఇక భారత రూపాయి ఈ కాలంలోనే 3.3శాతం క్షీణించిందని దక్షిణకొరియా వన్, ఇండోనేసియా రూపాయిలు కూడా 8.1శాతం, 6.9శాతం చొప్పున క్షీణించాయన్నారు. ఇక అన్ని జి10 దేశాల కరెన్సీలు కూడా డాలరుతో బేరీజువేస్తే క్షీణించాయన్నారు. ఆరుశాతం కంటే ఎక్కువ క్షీణించినట్లుచెప్పారు. యూరో, బ్రిటన్ పౌండ్లతోపోలిస్తే 6.7శాతం 7.2శాతం చొప్పున క్షీణించాయని పంకజ్‌చౌదరి వివరించారు.

అమెరికా,భారత్‌లమధ్య వడ్డీరేట్లలో తేడాలుండటం కూడా రూపాయి ఒత్తిడి గురికావడానికి మరింతకారణం అని చెపుతున్నారు. అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు 74 బేసిస్ పాయింట్లకు మించాయి. భారత పదేళ్ల బాండ్లరాబడులు మాత్రం స్థిరంగానే కొనసాగుతున్నట్లు ఆర్థిక శాఖమంత్రి చెప్పారు. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు సుమారు 20 బిలియన్ డాలర్లవరకూ భారత మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసుకున్నారు గత ఏడాది అక్టోబరునుంచి ఈ ఏడాది జనవరివరకూ 20 బిలియన్ డాలర్లు వెనక్కిపోయినట్లు తేలింది. ఇక భారత వాణిజ్యలోటు కూడా 31.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక పిఎంజన్‌ధన్ యోజన ఖాతాలు 21.17శాతంగా భారత్‌లో ఉన్నాయన్నారు. కొవిడ్19 తర్వాతనుంచి కూడా భారత జిడిపి క్రమేపీ పెరుగుతూ వస్తోందని చెప్పారు. ఇక పన్నులు జిడిపి నిష్పత్తిపై మాట్లాడుతూ కొవిడ్ తర్వాత చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలు అమలుచేయడంతో ప్రభావం కనిపించలేదని, పన్నురేట్లను క్రమబద్దీకరించామన్నారు.





స్వర్ణముఖి నదిలో చలమ ఏర్పాటు చేసిన దృశ్యం

# త్రిశూల స్నానానికి విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవానికి వేలాది మంది మహిళా భక్తులు వస్తారు. కాబట్టి ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి, ఇఇ టి.బాపిరెడ్డిలు ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. శివరాత్రి ఉత్సవాలకు ముందు నిర్వహించే ఉత్సవం ఏటి ఉత్సవం, సద్యోముక్తి వ్రతం. ఈ ఉత్సవం బుధవారం నిర్వహించనున్నారు. భారీ ఎత్తున భక్తులు హాజరుతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టారు. ఎంఎల్ఏ పట్టుబట్టి శాశ్వత ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఉత్సవంతో పట్టణ వాసులకు శివరాత్రి సంకేతాలు వెళతాయి. ఈ ఏడాది శాసనసభ్యుని సూచనలతో అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న మహాశివరాత్రి కాబట్టి అధికారులు ముందుజాగ్రత్తగా చక చకా పనులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆలయానికి ఇఓ డి.బాపిరెడ్డి కొత్త అయినా ఉత్సవాల నిర్వహణలో ఎంతో అనుభవం ఉన్న ఇఇ మురళీకృష్ణారెడ్డి సేవల్ని చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అంతా సజావుగా చక చకా పనులు సాగిపోతున్నాయి. సద్యోముక్తి వ్రతానికి అ సారి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు 15 రోజులుగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక చలమను ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు సంబంధించి ఎప్పటి కప్పుడు శాసనసభ్యుడు సూచనలిస్తున్నారు.

**సద్యోముక్తి ఉత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం 'త్రిశూల స్నానం' ఈ ఉత్సవంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లే. సాధారణంగా ఈ ఉత్సవాన్ని సువర్ణముఖి నదిలో నిర్వహించటం ఆనవాయితి. ఈ ఉత్సవాల్ని ఆ రోజు నదిలో సద్యోముక్తి ప్రాధాన్యతను వివరిస్తారు. త్రిశూలాన్ని పవిత్ర సువర్ణముఖి నది జలాల్లో స్నానమాచరింపజేస్తారు. ఉత్సవర్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఏర్పాట్లు చేయుటకు ఇఓ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు. ఉత్సవం అనంతరం పురవీధుల్లో పంచమూర్తుల్ని ఊరేగిస్తారు.

# సినిమా ఫంక్షన్‌లో రాజకీయాలు.. ఇది మెగా వారి దగా రాజకీయం?

## కెవి.రమణ విమర్శ



**అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో:** నటుడు చిరంజీవి ఒక సినిమా ఫంక్షన్‌లో జై జనసేన అని అనడం, భావ్యం కాదని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. అలా రాజకీయాలు మాట్లాడాలనుకున్నప్పుడు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని గురించి మాట్లాడి ఉంటే అందరూ హర్షించేవారన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజం, తాను మెగా హీరో అయినా ప్రజారాజ్యాం పార్టీ పెట్టినప్పుడు కేవలం 18 సీట్లు వచ్చాయి, అదే జగన్ హీరో కాక పోయినా, కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి దగ్గ రగా 67 సీట్లు వచ్చాయి. ప్రతిపక్షంలో కూర్చు న్నాడేగాని, పిరికిపంద లాగా ఇంకో పార్టీలో విలీనం చేయలేదన్నారు. 150 మేకలున్న వైసిపి, 11 మేకలకు పడిపోయిందని ప్రజా ప్రతినిధులను జంతువులతో పోల్చడం, అంటే ప్రజారాజ్యం తర పున గెలిచిన 18 మంది ఎమ్మెల్యేలు సరాసరి ఇంకో పార్టీలోకి వెళ్లిపోవడం, అంటే వారు ఏ రకానికి చెందిన జంతువులో మెగా స్టారే చెప్పా లని కెవి.రమణ నిలదీశారు. ఇలాంటి దిగజా రుడు సెటైర్లు వేయడం బట్టి తన స్థాయిని తానే దిగజార్చుకుంటున్నట్లు అయింది అన్నారు.

# వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలి..

## తెలంగాణ కులగణనపై తప్పుడు నివేదిక ఇచ్చారు

### బిసివై అధినేత రామచంద్ర యాదవ్

**పుంగనూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న కులగణన పకడ్బందీగా నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణలో జరిగిన కులగణన పూర్తిగా అశాస్త్రీయం ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు, జనాభా శాతం ప్రకారం నిర్ణయించాలనీ ఆయన డిమాండ్ చేసారు. కులగణనపై నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి బీసీవై పార్టీ సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి 2023- 24లో కులగణన చేపడతాం అని చెప్పి తప్పుడు ప్రకటనలు ఇచ్చి దానిపైన ఎటువంటి



నిర్ణయం తీసుకోలేదనీ రామచంద్ర యాదవ్ దుయ్య బట్టారు.. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థల రిజర్వేషన్లు సంబంధించి ఎటువంటి శాస్త్రీయత లేకుండా 34 బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడము మోసగించడమే అవుతుందన్నారు.

# జెఇఇ మెయిన్-2025 సెషన్1 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

## సబ్జెక్టుల వారీగా 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 42 మంది

## మల్టిపుల్ సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 8 మంది

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి11:** ప్రాథమిక సమాచారం మేరకు ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్ సెషన్1 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు.

ఈసారి శ్రీచైతన్య విద్యాసంస్థలు జేఈఈ 2025లో సంచలనం సృష్టించాయి. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ సబ్జెక్టుల్లో అత్యధికంగా 42 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు.

అలాగే అత్యధికంగా మల్టిపుల్ సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్ 8 మంది విద్యార్థులచే సాధింపజేసే జెఈఈలో మరోసారి తన సత్తా చాటుకున్నారు. సబ్జెక్టుల్లోనూ పర్సెంటైల్‌లోనూ అత్యధికంగా 100 పర్సెంటైల్ సాధించిన ఘనత శ్రీచైతన్యదే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ నేటి పర్సంటైల్ మాత్రమే కాకుండా రాబోయే ర్యాంకుల్లో సైతం శ్రీచైతన్య విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటుతారని, ఇంతటి ఘన విజయాలను కారణం మా విద్యార్థుల నిరంతర కృషితో పాటు అనితర సాధ్యమైన ప్రోగ్రామలు, ప్రణాళికలు, మైక్రో షెడ్యూల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్ ఆన్‌లైన్ యాప్, దేశంలో టాప్ ఫ్యాక్టరీ శిక్షణ వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.

# బాటిళ్ల గరిష్ట ధర పెంపు రూ.10

## ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్

**విజయవాడ.ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్ మద్యం బాటిళ్ల ధర పెంపు గురించి వస్తున్న సమాచారంపై స్పష్టత ఇచ్చారు. అసలు ధర పెంపు కేవలం రూ.10మాత్రమే అని ఆయన తెలిపారు. అలాగే, బ్రాండ్ లేదాపరిమాణం (క్వార్టర్/హాఫ్/ ఫుల్ బాటిల్) అనేదానితో సంబంధం లేకుండా, అన్ని బాటిళ్లపై రూ.10 మాత్రమే పెరిగిందని స్పష్టం చేశారు. కొంతమంది రూ.15లేదా రూ.20 పెరిగిందని తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని, అది నిజంకాదని తెలిపారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకొని అపోహలకు గురి కాకూడదని విజ్ఞప్తిచేశారు.

తాజా ధరల వివరాలను అన్ని షాపుల్లో ప్రదర్శించాలని దుకాణదారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. బీరు, రూ 99 మద్యం సీసాలపై ఎటువంటి పెంపు లేదన్నారు.

### రసవత్తరంగా ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్

# ఉత్కంఠ మ్యాచ్‌లో ఆంధ్ర, తెలంగాణ జట్టుపై తమిళనాడు విజయం

## రెండో మ్యాచ్‌లో కేరళ జట్టుపై కర్ణాటక ఘన విజయం

### ప్రతి బంతిని బౌండరీకి తరలించాలన్న తపనతో పోటాపోటీగా పరుగులు చేస్తున్న యువ క్రీడాకారులు



ఆంధ్ర,తెలంగాణ సంయుక్త జట్టు,తమిళనాడు జట్ల మధ్య మ్యాచ్

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్.అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతోన్న ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025లో భాగంగా రెండో రోజు జరిగిన రెండు మ్యాచ్‌లు ఉత్కంఠభరింతగా సాగాయి. మంగళవారం ఉదయం 9 గం.లకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల జట్టు, తమిళనాడు రాష్ట్ర జట్టు మధ్య తొలి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన తమిళనాడు రాష్ట్ర జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకోగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా తెలంగాణ రాష్ట్ర జట్టు నిర్ధేశిత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. ఆంధ్రా తెలంగాణ రాష్ట్ర జట్టు బ్యాట్స్‌మెన్ యష్ కొటారి 57 బంతుల్లో మూడు సిక్స్ లు, ఏడు ఫోర్లతో 77 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. తరుణ్ 27 పరుగులు చేశారు. తమిళనాడు జట్టుకు చెందిన అశ్విన్ బాలాజీ 4 ఓవర్లలో 39 రన్స్ ఇచ్చి 2 వికెట్లు పడగొట్టగా రవితేజ డీబీ 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. రాహుల్ బుద్ధి 1 వికెట్ తీసి 12 పరుగులు ఇచ్చారు. అశ్వత్ శ్రీధర్ 3 ఓవర్లలో కేవలం 6 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసి స్కోర్ కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 155 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు జట్టు ఐదు వికెట్ల తేడాతో ఆంధ్రా, తెలంగాణ జట్టుపై విజయం సాధించింది. తమిళనాడు జట్టు 18 ఓవర్లు ముగిసే నాటికి నాలుగు వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. తమిళనాడు జట్టు లక్ష్యం చేరేందుకు చివరి రెండు ఓవర్లలో 12 బంతుల్లో 27 పరుగులు చేయాల్సి రాగా 19వ ఓవర్లో నాలుగు పరుగులు మాత్రమే చేయటంతో చివరి ఆరు బంతుల్లో 23 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆంధ్రా, తెలంగాణ జట్టు గెలుస్తుందనుకున్న తరుణంలో మొదటి రెండు బంతులు బాట్స్ మెన్ ఫ్రాన్సిస్ రోకిన్స్ వరుసగా సిక్స్ లు కొట్టడంతో లక్ష్యం క్రమంగా తగ్గింది. మూడో బంతికి క్యాచ్ అవుట్ కాగా చివరి మూడు బంతుల్లో 11 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాటింగ్ కు వచ్చిన విఘ్నేష్ సింగిల్ తీయగా వేదాంత్ భరద్వాజ్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టడంతో విజయం తమిళనాడు జట్టును వరించింది. తొలి మ్యాచ్ లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చిన వేదాంత్ భరద్వాజ్ రెండో మ్యాచ్ లోనూ తనదైన శైలిలో ఆడి కేవలం 53 బంతుల్లో 3 సిక్స్ లు, 4 ఫోర్లతో 62 పరుగులు సాధించారు. అబ్దుల్ బాజిత్ 24 బంతుల్లో 3 సిక్స్ లు, 2 ఫోర్లతో 33 పరుగులు చేశారు. మధ్యాహ్నం కర్ణాటక, కేరళ మధ్య జరిగిన మ్యాచ్ లో మొదట టాస్ గెలిచిన కర్ణాటక ఫీల్డింగ్ ఎంచుకొంది. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కేరళ నిర్ధేశిత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127పరుగులు చేసింది. కేరళబ్యాట్స్‌మెన్స్ సచిన్ 29 పరుగులు, శ్యామ్సన్ 24 పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 4 ఓవర్లలో 21 రన్స్ ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా అర్జున్ గౌడ 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. ఏఎం కిరణ్ 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కర్ణాటక కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 128 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో కర్ణాటక బ్యాట్స్ మెన్ అభిరాత్ రెడ్డి 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్ లతో 50 పరుగులు చేయగా అర్జున్ హుయసాలా 25 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 41 పరుగులు చేశారు. ఎస్ఎస్ 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 29 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కేరళ బౌలర్లలో మణుకృష్ణన్ 25 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టగా, మిథున్ 29 పరుగులు ఇచ్చి 1వికెట్ పడగొట్టారు. అంతి మంగా కర్ణాటక విజయాన్ని ఆపలేక పోయారు. బుధవారం ఉదయం 9 గం.లకు కేరళ మరియు తమిళనాడు జట్ల మధ్య, అనంతరం మధ్యాహ్నం 1 గం.లకు ఆంధ్రా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలమధ్య జరగనున్నాయి. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు అభినందించారు. మెరుగైన ఆటతీరు కనబర్చిన టీమ్ ను ప్రశంసించారు.

# 'కల్తీ నెయ్యి పాపం'లో అసలు సూత్రధారులెక్కడ!?

## డ్రైవర్లే డైరెక్టర్లుగా పాత్రధారులు

## మొత్తం తప్పిదాలకు కీలక టార్గెట్‌ల అరెస్టులేవి?





**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా తయారుచేసే లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేసినా టిటిడిలో పట్టించుకోని పాపంలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదుతున్నారు. ఇప్పటికే ఈ కల్తీనెయ్యి బాగోతంలో తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తర ప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కె బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక)సిఇఓ అపూర్వవినయ్‌కాంత్ చావ్డాలను సిబిఐ అధికారులు కటకటాల్లోనికి పంపారు. ఇంకా వైష్ణవీ డైరీకి సంబంధించి నెయ్యి సరఫరా కేసులో లారీ డ్రైవర్లే డైరెక్టర్లుగా కాగితాలపై చలామణి అయ్యి ఈ లోపాయికారి ఒప్పందం, తప్పిదాలు చేశారనేది సిబిఐ విస్తుపోయే నిజాలు సేకరించింది. గత ఐదేళ్లలో నాణ్యతలేని, కల్తీ నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేస్తామని డైరీల యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఆసక్తిచూపడం, కల్తీ నెయ్యేగాక ఏకంగా జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు , చేపనూనెతో బాటు ఇతరత్రా సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమబీన్, మొక్కజొన్న, పత్తిగింజలతో నూనె వినియోగించారనేది నిందితుల రిమాండ్ రిపోర్టులో చోటుచేసుకున్న అంశం. గత ఐదేళ్ళలో పనిచేసిన టిటిడి అధికారులు, గత ధర్మకర్తలమండలికి ఈ వాస్తవాలు తెలియవా?!తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేదిసిబిఐ సేకరించిన ఆధారాల్లో కీలకంగా మారాయి. 2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో తొలుత రెండుసంవత్సరాలు స్వయాన జగన్ బాబాయి ,మాజీ ఎంపి వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించారు. టిటిడిలో ఏకంగా జెఇఓ పోస్టును అప్‌గ్రేడ్ చేసి అదనపు ఇఓ పోస్టును సృష్టించి కేంద్రంలోని రక్షణ విభాగంలో ఉన్న ఏవి ధర్మారెడ్డిని తిరుమలకు తీసుకువచ్చారు. ఆ స్థానంలో ఏకంగా అదనపు ఇఓగా నియమించి పాలన సాగించారు. అప్పట్లో టిటిడి ఇఓగా డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి నియమితులై రెండేళ్ళు పాలన సాగించారు. ఇదంతా యధావిధిగా జరుగుతూ సామాన్యభక్తులకు సౌకర్యాలు కల్పించడంలో రాజీలేని ధోరణితో పనిచేశామని బాకా ఊదుకున్నారు. అయినా గత మూడేళ్ళలో భక్తులు లడ్డూల నాణ్యత, రుచిపై తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సుబ్బారెడ్డి హయాంలోనే టిటిడికి నెయ్యిసరఫరా చేసిన కర్నాటక కెఎంఎఫ్ నందిని డైరీ కూడా ఉంది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకున్నాయి. తిరుమలలో లడ్డూ తయారీకి ప్రతిరోజూ 500లీటర్ల వరకు నెయ్యిని వినియోగిస్తుంది. ఇ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యి సరఫరా చేసుకునే టిటిడి నెయ్యినాణ్యత పరీక్ష ల్యాబ్ తిరుమలలోనే ఉంది. అప్పట్లో కొంతవరకు లడ్డూల నాణ్యతపై దుమారం రేగుతూనే ఉన్నా చివరకు 2023లో ధర్మకర్తలమండలి మార్పు జరిగింది. ఈ మార్పుతో టిటిడిలో పూర్తిగా నెయ్యి సరఫరాలో నాణ్యతలేదని, దీనివెనుక టిటిడిలో ఓ ఉన్నతాధికారి హస్తం, తమిళనాడుకు చెందిన ఓ నేత ప్రమేయం కూడా ఉందని సిబిఐ దర్యాప్తు అధికారులకు విస్తుబోయే నిజాలు రాబట్టారు. అయినా కల్తీ నెయ్యి సరఫరా జరగడం, దానిని అలాగే తనిఖీలు చేయకుండా వినియోగించడంలో టిటిడిలో అసలు పాపం ఎవరిదనేది సిబిఐ సిట్ త్వరలోనే తేల్చి వారిని పట్టుకునే పనిలో నిమగ్నమైంది. బయటి మార్కెట్లో గత ఐదేళ్లలో కూడా నాణ్యమైన నెయ్యి కిలో వెయ్యిరూపాయల వరకు ధర పలికినా టిటిడికి కొన్ని డైరీలు కాంట్రాక్టర్లు కిలో 320రూపాయల నుండి 411రూపాయలకే ఎలా సరఫరా చేయగలిగారనేది ఇప్పుడు అరెస్టయిన నిందితుల నుండి కూడా వివరణ సమాధానం రాబట్టారు. ఇంకా ఇప్పుడు దేవుని లెక్కల్లో కల్తీనెయ్యి కేసులో కీలక సూత్రధారుల అరెస్టులు తప్పవనేది పెనుదుమారం రేపుతోంది.

# సీమ రైల్వేడివిజన్‌లో వందశాతం విద్యుద్దీకరణ పూర్తి

## డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా





విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో విద్యుదీకరణ వందశాతం పూర్తయిందని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా వెల్లడించారు. భారతీయ రైల్వేలో విద్యుదీకరణ ప్రస్థానం ప్రారంభమై శతాధిక వసంతాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ట్రాక్షన్ విభాగం మంగళవారం వందేళ్ల పండుగను స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల ఆవరణలో ఆనందోత్సహాల మధ్య ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ట్రాక్షన్ విభాగం సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి నివేదికను సమర్పించారు.

ఈ నెల 9న స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం, వక్తృత్వము, అబ్జెక్టీవ్, వ్యాసరచన పోటీలను నిర్వహించింది. వీటిలో మొత్తం 14పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా, ఏడు పాఠశాలలకు చెందిన 26మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారన్నారు. విజేతలకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఇఇలు సుదర్శన్‌రెడ్డి, సీనియర్ డిపిఓ క్యాప్రియల్ అరోరా, ప్రిన్సిపల్ మధుసూధన రావులు జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు వీరయ్య, యల్లయ్య, మనోజ్, శ్రావణ్ కుమార్, రామిరెడ్డి, అభిరామ్, ముఖేష్ కుమార్ నగార్, మణికంఠ, మంగాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో విద్యుదీకరణ వందేళ్ల ప్రస్థానం, రాబోయే కాలంలో విద్యుత్ రైళ్ల అవసరాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు మీడియాతో మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో వంద నుంచి 250విద్యుత్ రైలు ఇంజన్‌లకు మరమత్తులు నిర్వహించేందుకు అనువుగా విద్యుత్ లోకో షెడ్డు నిర్మాణపు పనులు 85శాతం మేర పూర్తి అయ్యాయన్నారు. మిగిలిన పనులు సైతం వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

# వాట్సప్‌ద్వారా దుర్గమ్మ భక్తులకు సేవా సౌకర్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** దుర్గమ్మ భక్తులు ఇకపై వాట్సప్‌ద్వారా తమకు కావాల్సిన సేవలు బుకింగ్, విరాళాలు అందించవచ్చని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. 9552300 009 వాట్సప్ నెంబర్‌కు హాయ్ అనే మెసేజ్ పంపితే భక్తులకు కావాల్సిన సేవలను బుక్ చేసుకోవచ్చున్నారు.

### నేడు గిరి ప్రదక్షణ

నేడు మాఘశుద్ధ పౌర్ణమి పర్వదినాన గిరి ప్రదక్షణను నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.55 గంటలకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసి యున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమవుతుందని భక్తులు విశేషంగా పాల్గొని దుర్గమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఇఓ తెలిపారు.

# జెఇఇ మెయిన్-2025 (సెషన్ 1)లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

### 300 మార్కులకుగాను 300 మార్కులతోపాటు.. 100 పర్సంటైల్ సాధించిన నారాయణ విద్యార్థి బణి బ్రత మాజి

### దేశవ్యాప్తంగా 14 మంది 100 పర్సంటైల్ సాధించగా వారిలో ఐదుగురు నారాయణ విద్యార్థులే





**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్-2025 తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వెల్లడించింది. యావత్ భారతదేశం నుండి మరి ఏ ఇతర విద్యాసంస్థ సాధించనటువంటి అరుదైన ఘనతను నారాయణ తన పేరున లిఖించుకుంది. 300 మార్కులకుగాను 300 మార్కులతో 100 పర్సంటైల్లో నారాయణ విద్యార్థి బణి బ్రత మాజి ఆల్‌టైమ్ రికార్డుతో చరిత్ర సృష్టించాడు. అంతే కాకుండా ఆయుష్ సింఘాల్, కుషాగ్ర గుప్తా, విషద్ జైన్, షివిన్ వికాష్.. 100 పర్సంటైల్ సాధించి పూర్తి అధిపత్యం ప్రదర్శించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా వారిలో ఐదు మంది నారాయణ విద్యార్థులు కావటం గమనార్హం అని తెలిపారు. అలాగే 8 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, చత్తీస్‌ఘడ్, తమిళనాడు, గుజరాత్) స్టేట్ టాపర్స్‌గా నిలిచారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలియజేశారు. వీరిలో ఎక్కువ మంది నారాయణ స్కూల్స్‌లో చదివిన విద్యార్థులే కావటం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలియజేశారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్‌లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జెఈఈమెయిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితర సాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్, పటిష్ట ప్రణాళిక, స్టడీమెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా ఎన్‌లెర్న్ యాప్‌ను రూపొందించటం జరిగిందన్నారు. దీని ద్వారానే ప్రాక్టీస్ మరియు అనాలసిస్ జరుగుతోందన్నారు. వీటి కోసం ప్రతి క్యాంపస్‌లో ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. ప్రతిష్టాత్మక ఐఐటిలలో ప్రవేశం కొరకు నిర్వహించే జెఈఈ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యాసంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జెఈఈ మెయిన్ నుండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు పత్రికా ముఖంగా తెలిపారు. అందుకే ఐఐటీకి కేరాఫ్ అడ్రస్ నారాయణే అని మరోసారి నిరూపించామన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధికి ఐగోట్ కర్మయోగి పోర్టల్

## గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అమలు కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధికి ఐగోట్ కర్మయోగి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాధనలో భాగంగా నైపుణ్యాభివృద్ధికి, మానవ వనరుల అభివృద్ధికి ఇది ఒక వ్యూహాత్మక సాధనంగా ఉపయోగపడుతుంది. ఇటీవల, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (దితీది) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. దీనిలో భాగంగా ఐగోట్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ అందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ సొసైటీ మరియు కెపాసిటీ బిల్డింగ్ పాలసీ 2025ను మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలోని వివిధ శాఖల నుండి సుమారు 8.2 లక్షల మంది ఉద్యోగులు ఇప్పటికే ఐగోట్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఐగోట్ కర్మయోగి అనేక కీలక లక్షణాలను కలిగి ఉంది. ఇది ఆన్‌లైన్, ఫ్లెక్సిబుల్ మరియు స్వీయవేగ అభ్యాసానికి అవకాశం కల్పిస్తుంది. పనితీరు మెరుగుదల మరియు ఏఐతో నడిచే ప్రొఫైల్ ఆధారిత సిఫార్సులకు అనుసంధానించబడిన నైపుణ్యంఆధారిత అభ్యాస విధానాన్ని అనుసరిస్తుంది. ఈ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు కోసం ఒక ప్రత్యేక కమిటీని కూడా




నియమించారు. ఈ కమిటీలో మంత్రులు నారా లోకేష్,పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ సభ్యులుగా ఉన్నారు. కర్మయోగి ఉద్యమంలో చేరి 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మంచి పరిపాలన ఆవిష్కరణ కేంద్రంగా మార్చే కార్యక్రమంలో భాగస్వాములు అవ్వండి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించే నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని వ్యవసాయ శాఖ అధికారులను సిఎం ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రులు మరియు కార్యదర్శుల సదస్సులో భాగంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి మరియు మిగిలిన రెండు మాసాల్లో అమలుపరచాల్సిన కార్యాచరణ ప్రణాళికలను ఆ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నకిలీ విత్తనాల సమస్య జటిలంగా మారిందని వ్యవసాయ శాఖ , పౌర సరఫరాల శాఖ మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన తీవ్రంగా స్పందించారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాలను విక్రయించే వారిని గుర్తించి వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు పెద్ద మొత్తంలోజరిమానాలు విధించాలని ఆదేశించారు.

**ప్రజా ఫిర్యాదుల విషయంలో అలసత్వం వద్దు**


ప్రజల నుంచి అందిన అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించరాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. **శ్రీకాకుళం, పార్వతీపురం, చిత్తూరు జిల్లాల నుంచే ఎక్కువ..**

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల నుంచే అత్యధికంగా అర్జీలు ఉన్నాయి. పల్నాడు, కృష్ణా జిల్లాల నుంచి అతి తక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పీజీఆర్ ఎస్ గ్రీవెన్స్‌పైన ప్రజెంటేషన్ ఇచ్చారు. పీజీఆర్ ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల్లో టాప్ ఫైవ్‌లో ఉన్నవన్నీ కూడా రెవెన్యూ సంబంధిత అర్జీలే ఎక్కువ ఉన్నాయని ఆయన తెలిపారు.

ఇప్పటి వరకు మొత్తం 7,42,301 అర్జీలు వస్తే అందులో 60.7 శాతం పరిష్కారమయ్యాయని, 38.6 శాతం పరిష్కార క్రమంలో ఉన్నాయని, 0.87 శాతం ఫిర్యాదులు సమీక్షించాల్సి ఉందని చెప్పారు. రెవెన్యూలో మ్యుటేషన్లపైనే ఎక్కువగా 94,324 ఫిర్యాదులు వచ్చాయి. తర్వాత సర్వేసెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డులకు సంబంధించి 88,758, రెవెన్యూ రికార్డుల కరెక్షన్‌ల కోసం 71,059, పట్టాదారు పాసుపుస్తకాల కోసం 29,948 అర్జీలు వచ్చాయని చెప్పారు.

# పెళ్లితో ఒక్కటైన ఆంధ్ర అబ్బాయి, అమెరికా అమ్మాయి

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రేమ చిగురిస్తే చిరకాలం పరిమళిస్తోంది.ఎల్లల హద్దులు దాటిమరి రెక్కలు కట్టుకుని ఎగిరి వచ్చిన మరి రెండు హృదయాలకు తెగని మూడు ముళ్ళ బంధం వేస్తోంది.ఆంధ్రకు చెందిన అబ్బాయిని అమెరికాకు చెందిన అమ్మాయికి నడుమ వివాహబంధాన్ని వలపే వేసింది.ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన డాక్టర్ పగిడపల్లి మణి ఆనంద్ గత 15 సంవత్సరాలుగా అమెరికాలోని నశ్విలేలో ఉంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గా పని చేస్తూ పలు వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. అక్కడ టీచర్‌గా పని చేస్తున్న అంబర్ తో ఆయనకు పరిచయం ఏర్పడింది. అలా ఏర్పడిన స్నేహం కాస్తా కొన్ని రోజులకు ప్రేమగా మారింది. ఒకరికొకరు తమ ఇష్టాయిష్టాలను తెలుసుకుని ఇద్దరు ప్రేమించుకున్నారు. ఇక పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనికి ఇరు కుటుంబాలు కూడా అంగీకారం తెలిపాయి. దీంతో నందిగామ శివారులోని ఓ కళాశాల ప్రాంగణంలో గత రాత్రి వీరి వివాహం జరిగింది. దీనిని క్రైస్తవ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.పెళ్ళిలో వధువు బంధులంతా సంప్రదాయక ఆంధ్రా దుస్తులు ధరించారు.అమెరికా



అమ్మాయి ఆంధ్ర అబ్బాయి వివాహ వేడుకను చూసేందుకు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఈ వేడుకకు అమెరికా నుంచి పెళ్లి కుమార్తె తల్లిదండ్రులు వారి బంధువులు కూడా హాజయ్యారు. ప్రేమను గెలిపించుకొని బంధంతో ఒక్కటవ్వడంతో ఆ జంట ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. వరుడు నందిగామ ప్రాంతంలో విస్తారంగా విద్యా. వైద్యసేవలను అందిస్తున్న పగిడిపల్లి దేవసాయం కుమారుడు.

# మద్యం డిపోల తాకట్టు అప్పు రూ.13వేల కోట్లు

## ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**విజయవాడ, ఫిబ్రవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.13 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఏపీ ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. వైఎస్సార్సీపీ హాయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు చేశారని మండిపడ్డారు. మద్యంలో జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నామని అన్నారు. గతంలో మద్యం నకిలీ బ్రాండ్లతోనూ రాష్ట్రంలో విక్రయాలు జరిపారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నట్లు వివరించారు.

**ప్రభుత్వానికి రూ.100- 150 కోట్ల ఆదాయం:** మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని మంత్రి కొల్లు తేల్చిచెప్పారు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్ కు రూ.10 రూపాయలు మాత్రమే పెంచామని మంత్రి వెల్లడించారు. ఈ పెంపు




ద్వారా ప్రభుత్వానికి 100 నుంచి 150 కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తుందని, అదే సమయంలో రీటైలర్లకు కూడా మార్జిన్ పెరుగుతుందని అన్నారు. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. వచ్చే ఏడాది నాటికి అక్రమ మద్య రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# బాధలున్నా... బకాయిలు చెల్లిస్తాం..

## ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలివ్వాల్సిందే, త్వరలోనే మెగా డీఎస్సీ: ఆర్థిక శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి: గత ప్రభుత్వం వల్ల ఏర్పడ్డ నష్టాలు వెంటాడుతున్నా, ఆర్థిక ఇబ్బందులు, బాధలున్నప్పటికీ కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఎనిమిది నెలల్లోనే రూ.22,507 కోట్ల పాత బకాయిలను చెల్లించగలిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇది ఈ ప్రభుత్వ నిబద్ధకు నిదర్శనమన్నారు. చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఏర్పడిందని, ఎన్నో సవాళ్లు ఇబ్బందులు ఎదురయ్యాయని, అయినప్పటికీ క్రమశిక్షణతో పాత బకాయిలను కూడా తీర్చగలిగేలా ఆర్థిక శాఖ పనిచేయడం సంతోషదాయకమని ఆ శాఖ అధికారులను ప్రశంసించారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఇచ్చిన ప్రజంటేషన్‌పైన సీఎం స్పందించారు. గత పాలకుల నిర్వాకం వల్ల ఇంకా చెల్లించాల్సి పాత బకాయిలు చాలా ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన పనికి ఆ ఇబ్బందులు ఇప్పటికీ మనల్ని వెంటాడుతన్నాయి, అయినప్పటికీ మనం ఇంకా మన పనితీరు పెంచుకుని వాటిని అధిగమించాలన్నారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ మనం ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులోనూ ఎన్ని కష్టాలున్నా సరే, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర సహకారంత అమరావతి, పోలవరం లాంటి పనులు కూడా చేపడుతున్నామని, క్యాపిటల్ ఎక్స్‌పిండిచర్ కింద, నీటిపారుదల, రహదారులు తదితర పనులకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేశామన్నారు. త్వరలోనే డీఎస్సీ నిర్వహిస్తాం త్వరలోనే డీఎస్సీ నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపడతామని సీఎం చంద్రబాబు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రావాల్సిన నిధులు ఎంతమేర రాబట్టగలుగుతామో ఆ మేర రాబట్టేలా పని చేయాలన్నారు. ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో గాడిలో పడాలంటే మరికొంత సమయం పడుతుందన్నారు. వేతనాలకు రూ.85 వేల కోట్లుప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని, ఇప్పటి వరకు ఈ పద్దు కింద రూ.85,445 కోట్లు చెల్లించామని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0 పథకాలకు ఇప్పటి వరకు రూ.31,613 కోట్లు ఖర్చు చేశామన్నారు.

స్థానిక సంస్థల బలోపేతం కొరకు పంచాయతీలకు రూ.2,488 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మొత్తం 95 సెంట్రల్ స్పాన్సర్డ్ పథకాల్లో 74 పథకాలను రివైవ్ చేశామని వెల్లడించారు.

# త్వరలో మెట్రో రైలుకు భూసేకరణ

## కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 91 ఎకరాలు అవసరమని ప్రతిపాదనలు

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రజలకు మెట్రో రైలు ప్రాజెక్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఇందుకు అనుగుణంగా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సన్నద్ధమవుతున్నారు.కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మొత్తం 91 ఎకరాల భూమి అవసరమనే ప్రతిపాదనలను ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు తాజాగా సమర్పించారు. తొలి దశలో భాగంగా గన్నవరం నుంచి పీఎన్‌బీఎస్, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు.దీనికి సంబంధించి ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమనే ప్రతిపాదనలను మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేశారు. తాజాగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశను కలిసి వీటిని అందజేశారు. ప్రస్తుతం భూసేకరణకు సంబం ధించిన అంశాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. త్వరలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు, మెట్రో రైల్ అధికారులు కలిసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి భూకరణ ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లనున్నట్లు సమాచారం.

**26 కిలోమీటర్లలో 1వ కారిడార్**

పీఎన్‌బీఎస్ నుంచి ఆరంభమై విజయవాడ రైల్వేస్టేషన్‌ను కలుపుతూ ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు వద్ద జాతీయ రహదారిపైకి వచ్చి, అక్కడి నుంచి గన్నవరం వరకూ వెళుతుంది. ఈ ప్రాంతాలను కలుపుతూ వెళ్తుంది గన్నవరం, యోగాశ్రమం, విమానాశ్రయం, వేల్పూరు, గూడవల్లి, చైతన్య కళాశాల, నిడమానూరు, ఎంబీటీ సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు చౌరస్తా వరకూ జాతీయ రహదారి మీదుగా వస్తుంది. ఆ తర్వాత ఏలూరు రోడ్డులోకి వంపు తిరిగి గుణదల, పడవలరేవు, మాచవరండౌన్, సీతారాంపురం సిగ్నల్, బీసెంట్‌రోడ్డు, రైల్వేస్టేషన్, పీఎన్‌బీఎస్‌కు చేరుతుంది.

**రెండు కారిడార్లకు భూసేకరణ**

తొలుత నాలుగు కారిడార్లుగా విజయవాడ మెట్రో రైల్ నిర్మాణం చేపట్టాలనుకున్నప్పటికీ, ప్రస్తుతానికి రెండింటిపైనే దృష్టి పెట్టారు. విజయవాడలోని పీఎన్‌బీఎస్ వద్ద ఈ రెండు కారిడార్లు కలిసేలా గతంలో రూపొందించిన ప్రతిపాదనల ప్రకారమే భూసేకరణ చేయనున్నారు.

**12.5 కిలోమీటర్లు 2వ కారిడార్ :** పీఎన్‌బీఎస్ నుంచి ఆరంభమై బందరు రోడ్డు మీదుగా బెంజిసర్కిల్, ఆటోనగర్, కానూరు, పోరంకి మీదుగా పెనమలూరు వరకూ వెళుతుంది.

# నేటి నుంచే మేడారం మినీజాతర

### 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం

### అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నేటి నుంచి మేడారంలో జరగనున్న మినీమేడారం జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ములుగు జిల్లాలో జరిగే మేడారం మహాజాతరకు దేశ నలుమూలల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి కూడా భక్తులు తరలి వచ్చి కోర్కెలు తీర్చమని మొక్కులు చెల్లించుకుంటారు.అందుకే ఈ జాతరను తెలంగాణ కుంభమేళా అని కూడా పిలు స్తారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో నిర్వహించే జాతర సమయంలో వనదేవతలు అయిన సమ్మక్క, సారమ్మలను పూజించేందుకు కోట్లాది భక్తుల తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ మేడారం జాతర మధ్యలో యేడాది మినీమేడారం జాతరను నిర్వహిస్తుంటారు. 2024లో మేడారం జాతర పూర్తవ్వడంతో బుధవారం నుంచి శనివారం వరకు మినీ జాతర మేడారంలో జరనున్న నేపథ్యంలో నేటి నుంచి మినీజాతర ఘట్టం మొదలు కానుంది. మినీ జాతర నేపథ్యంలో ఈ నాలుగు రోజులు ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం సమ్మక్క పుట్టిన గ్రామమైన బయ్యక్కపేటలో జాతర నిర్వహించడంతోపాటు ఏటూరు నాగారం మండలం ఐలాపురం గ్రామంలోని గోవింద రావుపేట మండలంలోని ఫ్రూట్ పారంలోనూ సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహిస్తారు. మినీజాతర పేరుతో జరిగే ఈ జాతర మహాజాతరకు భిన్నంగా జరుగుతుంది. సమ్మక్క సారలమ్మలను పూజారులు గద్దెలను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్లను కొలిచే పండగలను మినీజాతరగా పేర్కొంటారు.

బుధవారం సారలమ్మ పండుగ నేపథ్యంలో కొండాయి లోని గోవింద రాజులు గుడిలో, పూనగల్లులోని పగిడిద్దరాజులు గుడితోపాటు కన్నెపెల్లిలోని సారలమ్మ ఆలయాన్ని శుద్ధిచేసి పూజలు నిర్వహిస్తారు. అనంతరం పూజారులు మేడారం ఆలయానికి చేరుకుని సారలమ్మగద్దెను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేస్తూ అక్కడే జాగారం చేస్తూ అమ్మవార్లను కొలుస్తారు. బుధవారం సారలమ్మ అమ్మవారి గద్దె, గురువారం సమ్మక్క గద్దెను శుద్ధిచేసి సమ్మక్క, సారలమ్మలకు భక్తులు మొక్కుల సమర్పించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ పూజలు నిర్వహిస్తారు. మేడారం మినీ జాతర నిర్వహిస్తున్న నేపథ్యంలో 20 లక్షలకుపైగా భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. జాతర ప్రాగణంలో 24 గంటలు, విద్యుత్ సరఫరా, వైద్యసేవలు, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక క్యూలైన్లు, మేడారం పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణతోపాటు శాంతిభద్రతల నిర్వహణ కోసం పోలీసు శాఖ దృష్టి సారించగా, హనుమకొండ బస్టాండ్ నుంచి నిరంతరం ఆర్‌టిసి అధికారులు బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు.

శుక్రవారం సమ్మక్క దేవతను అధికారికంగా ఇద్దరు మంత్రులు కొండా సురేఖ, సీతక్క దర్శించుకోనున్న దృష్ట్యా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరీష్ డిఎస్పీ రవీందర్ ఎండోమెంట్ ఇఒ రాజేందర్ వారి వెంట ఉంటారు.

# ప్రతి మహిళకు రూ.34,000 బాకీపడిన సర్కార్

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

మహిళా దినోత్సవంలోపు హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని చేయాలని అల్టిమేటం జారీ చేశారు. మంగళవారం నాడు తెలంగాణ జాగృతి మహిళా విభాగం కార్యకర్తలతో తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. మహిళలకు ఇచ్చిన హామీల పై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం విషయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో మహిళలకు పెద్దపీట వేశామని, కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలను చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. మాయ మాటలు చెప్పి, అబద్ధపు హామీలు ఇచ్చి మహిళలను రేవంత్ రెడ్డి మోసం చేశారని విరుచుకుపడ్డారు. ప్రతి మహిళకు నెలకు 2500 చొప్పున డబ్బులు అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే 14 నెలలు గెలిచినా కూడా అమలు చేయకపోవడం దారుణం. 14 నెలల డబ్బు రూ. 34,000 కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బాకీ పడింది.

మహిళా దినోత్సవం లోపు ఈ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ, ఆడపిల్లలందరికీ ఉచితంగా స్కూటీలు అందిస్తామన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు.

మహిళలకు ఉచిత బస్సు పెట్టి మిగతా పథకాలను తుస్సుమనిపించారని ఎద్దేవా చేశారు. తాము మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ప్రభుత్వం మరిన్ని బస్సులు పెంచి ప్రజా రవాణను సులభతరం చేయాలని సూచించారు.

కేవలం మహిళలనే కాకుండా అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆ ప్రక్రియనే మొదలుపెట్టలేదని ఆరోపించారు.

# డిగ్రీ అధ్యాపకుల పదవీవిరమణ వయస్సు 65 యేళ్లకు పెంచాలి

## తెలంగాణ న్నత విద్యామండలి ఛైర్మన్‌కు టిజిసిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలని తెలంగాణ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీటీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నేతలు మంగళశారం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. యూజీసీ పే స్కేల్ తీసుకుంటున్న డిగ్రీ అధ్యాపకులకు కూడా యూనివర్సిటీ అధ్యాపకులతో సమానంగా పదవీ విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచాలని సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ కోరారు. రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్ల కొరకు నిర్వహిస్తున్న ఆన్‌లైన్ అడ్మిషన్ సర్వీస్ దోస్త్‌ను కొనసాగించాలని కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంఘ అధ్యక్షులు సంఘీ రమేష్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్‌తోపాటు తమ సంఘం నాయకులు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ దృష్టికి ఈ సమస్యలను తీసుకొచ్చినట్టు వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న డిగ్రీ కళాశాలల బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల సంఖ్య పెరగడానికి తాము కృషి చేస్తామన్నారు.

# మహాశివరాత్రికివిస్తృత ఏర్పాట్లు చేయండి: తెలంగాణ మంత్రి సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని రాష్ట్రంలోని అన్ని శివాలయాల్లో విస్తృత ఏర్పాట్లు చేయాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత అధికా రులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత అధికారులతో సచివా లయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తుల తాకిడి అధికంగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, భద్రకాళి దేవస్థానాల్లో తాము చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. గత యేడాది నిర్వహించిన ఉత్సవాల అనుభవం ఆధారంగా ఈ సంవత్సరం కూడా తగుఏర్పాట్లు చేయాలని మంత్రి వారికి సూచించారు. ప్రధానంగా క్యూ మేనేజ్‌మెంట్, మంచి నీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, ఆరుబయట విద్యుత్ దీపాల అలంకరణ, చలువ పం దిళ్ల ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు తదితర ఏర్పాట్లకు సంబం ధించిన పూర్తి వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఉత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆయా జిల్లాల యంత్రాంగం సహాయంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీసు శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు తగుచర్యలు చేపట్టాలన్నారు.

# సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మంగళవారం ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తోంది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్‌లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

# డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

## విద్యుత్ అంతరాయం ఉండొద్దు: తెలంగాణ డిప్యూటీ సిఎం విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఈ వేసవిలో ఎంత డిమాండ్ అయినా ఎక్కడా నిముషం పాటు కూడా అవాంతరం లేకుం డా విద్యుత్ సరఫరా చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెస్తామన్నారు. గత వేసవి డిమాండ్, వచ్చే వేసవిలో పెరిగే విద్యుత్ వినియోగాన్ని బేరీజు వేసుకుని అందుకు తగిన విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ నుండి ఉన్నతాధికారుల వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి, అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. అలాగే హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ వాహనాలతో అందిస్తున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని చెప్పారు. అన్ని అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో మార్చి నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం, ఇతర పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షి ంచారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన దయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్‌కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని పేర్కొన్నారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్‌కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లతో పాటు, గత ఏడాది వచ్చిన ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కొ సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 2,480

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 2,480 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 139, విద్యుత్‌శాఖకు సంబంధించి 110, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 36, ఇందిరమ్మ ఇళ్ల కోసం 2,130 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణిలో 1 దరఖాస్తు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

12-2pg10.qxd:12-2pg10.qxd 01/01/01 6:47 AM Page 1



## జాతీయ క్రీడలు: తెలంగాణ ఖాతాలో

# మరో పతకం

### టేబుల్ టెన్నిస్‌లో కాంస్యం



**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో పదో పతకం వచ్చి చేరింది. ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన ఈ జాతీయ క్రీడలకు సంబంధించి టేబుల్ టెన్నిస్ విభాగంలోని టీమ్ ఈవెంట్లో తెలంగాణపురుషుల జట్టుకు పోరాడి ఓడి మూడో స్థానంలో సరిపెట్టుకోవడంతో ఎట్టకేలకు కాంస్య పతకం లభించింది. సూరావజ్జుల స్నేహిత్, అలీ మొహమ్మద్, మొహమ్మద్ అలీ, స్వర్ణేందు చౌధురీ, సంతోష్ రమేశ్ కుమార్లతో కూడిన తెలంగాణ జట్టు సెమీఫైనల్లో ఓడిపోయింది. మహారాష్ట్రతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ 0-3తో పరాజయం పాలైంది. తొలి మ్యాచ్‌లో స్నేహిత్ 6-11, 7-11, 9-11తో జశ్ మోదీ చేతిలోను, రెండో మ్యాచ్‌లో మొహమ్మద్ అలీ 9-11, 9-11, 6-11తో రీగన్ చేతిలో, మూడో మ్యాచ్‌లో స్వర్ణేందు చౌధురీ 12-10, 1-11, 9-11, 3-11తో చిన్మయ సోమయ్య చేతిలో ఓడిపోయారు. కాగా మరో సెమీఫైనల్లో తమిళనాడు 2-3తో పశ్చిమ బెంగాల్ చేతిలో పరాజయం చూవిచూసి కాంస్యంతో సరిపెట్టుకుంది. ఫైనల్లో పశ్చిమ బెంగాల్ 3-0తో మహారాష్ట్రపై నెగ్గి పసిడి పతకం సొంతం చేసుకుంది. మహిళల విభాగంలోనూ పశిమ బెంగాల్ జట్టుకే స్వర్ణ పతకం లభించింది. సుతీర్థ ముఖర్జీ, ఐహిక ముఖర్జీ, పొయ్మంతీ బైస్యా, మోమా దాస్, మోహిత దత్తాలతో కూడిన పశ్చిమ బెంగాల్ ఫైనల్లో 3-0తో మహారాష్ట్రపై గెలిచింది. ఈ జాతీయ క్రీడల్లో ఇప్పటి వరకూ తెలంగాణ 10 పతకాలతో (1 స్వర్ణం, 2 రజతాలు, 7 కాంస్యాలు) 29వ స్థానంలో ఉంది.

## ప్రపంచకప్ ట్రయల్స్‌లో

# మెరిసిన తెలంగాణ షూటర్ ఇషా

### అగ్రస్థానాల్లో రుద్రాంక్ష్, సిఫ్ట్‌కౌర్



**న్యూఢిల్లీ:** కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్ వేదికగా జరుగుతున్న షూటింగ్ ప్రపంచ కప్ ట్రయల్స్ 1లో తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్ మెరిసింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ట్రయల్స్‌లో ఒలింపియన్ ఇషా సత్తాచాటింది. తన గురికి తిరుగులేదని నిరూపిస్తూ ఈ యువ షూటర్ 35 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. పంజాబ్‌కు చెందిన సిమ్రన్ ప్రీత్ కౌర్‌బ్రార్ (36), ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్ మనుభాకర్ (31) వరుసగా ఒకటి, మూడు స్థానాలు దక్కిం చుకున్నారు. మరోవైపు పురుషుల 10 మీటర్ల ఎయిర్‌రైఫిల్‌లో మహారాష్ట్ర షూటర్‌రుద్రాంక్ష్ పాటిల్, మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో సిఫ్ట్‌కౌర్ సమ్రా అగ్రస్థానాల్లో నిలిచారు.

# 'రంజీ'లో.. సౌరాష్ట్ర విఫలం

### 98 పరుగుల తేడాతో గుజరాత్ గెలుపు

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ నాలుగో క్వార్టర్ ఫైనల్లో సౌరాష్ట్రపై గుజరాత్ ఇన్నింగ్స్ 98 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర ప్లేయర్లు రెండు ఇన్నింగ్స్‌లో దారుణంగా విఫలమయ్యారు. తొలిఇన్నింగ్స్‌లో చిరాగ్‌జానీ(69), రెండో ఇన్నింగ్స్లో హార్విక్ దేశాయ్ (54) మాత్రమే అర్ధ సెంచరీలతో పర్వాలేదనిపించారు. ఈమ్యాచ్‌లో టీమిండియా నయావాల్ చతేశ్వర్ పుజారా రెండు ఇన్నింగ్స్‌ల్లో విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగులు చేసిన పుజారా, రెండో ఇన్నింగ్స్‌లో 2 పరుగులకే ఔటయ్యాడు. ఇక మంగళవారం తొలుత బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 216 పరుగులకే ఆలౌటైంది. చింతన్‌గజా 4, జయ్‌మిత్ పటేల్, సిద్ధార్థ్ దేశాయ్‌తలో 2, నగస్వల్లా, రవి బిష్ణోయ్ చెరోవికెట్ పడగొట్టారు. సౌరాష్ట్ర బ్యాటర్లలో చిరాగ్ జానీ హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించగా,





హార్విక్‌దేశాయ్(22), పుజారా, షెల్డన్‌జాక్సన్ (14), వసవద (39నాటౌట్), ధర్మేంద్రజడేజా (22), ఉనద్కత్ (14) రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం బరిలోకిదిగిన గుజరాత్ బ్యాటర్లు చెలరేగి ఆడారు. జయ్మిత్ పటేల్ (103), ఉర్విల్ పటేల్ (140) సెంచరీలతో కదంతొక్కగా, మనన్ హింగ్ రజియా (81) భారీఅర్ధ సెంచరీతో రాణించాడు. వీరికి తోడు రవి బిష్ణోయ్ (45), చింతన్ గజా (39), విశాల్ జేస్వాల్ (28), ప్రియాంక్ పంచల్ (25) ఓమోస్తరు స్కోర్లు చేయడంతో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగుల భారీ స్కోర్ చేసింది. సౌరాష్ట్ర బౌలర్లలో ధర్మేంద్ర జడేజా ఐదు, చిరాగ్ జానీ 4, జయదేశ్ ఉనద్కత్ ఓ వికెట్ పడగొట్టారు. 295 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌరాష్ట్ర ఈ ఇన్నింగ్స్‌లో ఇంకా దారుణమైన ప్రదర్శన చేసింది. గుజరాత్ బౌలర్లు పిజడేజా (4 వికెట్లు), నగస్వల్లా (3), బిష్ణోయ్ (2), చింతన్ గజా (1) ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో 197 పరుగులకే చాప చుట్టేసింది. ఫలితంగా గుజరాత్ ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయం సాధించింది. సౌరాష్ట్ర సెకెండ్ ఇన్నింగ్స్‌లో హార్విక్ దేశాయ్ (54) టాప్ స్కోరర్గా నిలిచాడు. చిరాగ్ జానీ (26), షెల్డన్ జాక్సన్ (27), వసవద (11), డిజడేజా (19), ఉనద్కత్ (29) రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా మూడు క్వార్టర్ ఫైనల్స్‌లో ముంబై, హర్యానా, విదర్భ, తమిళనాడు.. జమ్మూ అండ్ కశ్మీర్, కేరళ జట్లు తలపడుతున్నాయి.



## అంతర్జాతీయ క్రికెట్‌లో..

# సెంచరీల హీరోలు

### 100 సెంచరీలతో వరల్డ్ హీరో సచిన్

### రెండు, మూడు స్థానాల్లో కోహ్లీ, రోహిత్

**న్యూఢిల్లీ:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్‌ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన మూడో వన్డేలో ఎన్నో రికార్డులను సృష్టించాడు. తన తుఫాన్ వన్డే సెంచరీ ద్వారా అనేక రికార్డులు బద్దలు కొట్టాడు. ద్రవిడ్ రికార్డును అధిగమించిన రోహిత్, 30 ఏళ్ల లోపు అత్యధిక సెంచరీలు చేసిన భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన భారతదేశానికి విజయాన్ని అందించింది. రోహిత్ తనవన్డే కెరీర్‌లో 32వసెంచరీ సాధించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అనేక గొప్ప సెంచరీలు సాధించాడు. భారతదేశం తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ముగ్గురు భారతీయ బ్యాట్స్‌మెన్ల జాబితాలో రోహిత్ ఒకడిగా చేరాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారత్ ప్లేయర్లలో సచిన్ టెండూల్కర్ తన పేరు లిఖించుకున్నాడు. ప్రపంచంలో 100 సెంచరీలు చేసిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ రికార్డును ఇప్పటివరకు ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. సచిన్ టెండూల్కర్ టెస్ట్, వన్డేలలో చాలా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడాడు. విరాట్ కోహ్లీ 81 సెంచరీలు: ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను ఇప్పటివరకు తన కెరీర్‌లో భారతదేశం తరపున మొత్తం 81 అంతర్జాతీయ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీల రికార్డును బద్దలు కొట్టగల ఏకైక బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ. అయితే, గత కొంతకాలంగా కోహ్లీ మంచి ఫామ్‌లో లేడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు కొట్టిన టీమిండియా జాబితాలో కెప్టెన్ రోహిత్ శర్మ తదుపరి స్థానంలో ఉన్నాడు. ఇప్పటి వరకూ అతడు 49 సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో టీమిండియా ప్రస్తుత టెస్ట్, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానానికి చేరుకున్నాడు. అతను భారతదేశం తరపున మొత్తం 49 సెంచరీలు చేశాడు. రోహిత్ ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టులు, వన్డేలు, టీ20లతో సహా మొత్తం 49 సెంచరీలు సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే రోహిత్ శర్మ కూడా తన కెరీర్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్ అతను. అతని ఈ రికార్డును ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు.

# గుకేశ్‌కు షాక్

### ఫాబియానో చేతిలో ఓటమి

**న్యూఢిల్లీ:** భారత యువ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్‌కు ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టోర్నీలో షాక్ తగిలింది. వరుసగా రెండో క్వార్టర్స్ మ్యాచ్‌లోనూ అతడు అమెరికా ఆటగాడు ఫాబియానో కరువానా చేతిలో ఓడిపోయాడు. ఈ టోర్నీ బరిలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుకేశ్ 18 ఎత్తుల్లో చిత్తయ్యాడు. టైటిల్ పోరు నుంచి నిష్క్రమించిన గుకేశ్. ఇక చివరి నాలుగు స్థానాల కోసం ఆడనున్నాడు. అంతకు ముందు ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టూర్‌లో క్వాలిఫయర్స్ చివరి మ్యాచ్‌లో స్టార్



ప్లేయర్ మాగ్నస్ కార్లసన్ చేతిలో ఓటమి పాలైనప్పటికీ గుకేశ్ ముందంజ వేశాడు. ఈ టోర్నీ మొత్తంలో 9 మ్యాచ్‌లు ఆడిన గుకేశ్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయాడు. ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించని భారత గ్రాండ్‌మాస్టర్ ఏడు మ్యాచ్‌లను డ్రా చేసుకొని మరో రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయ్యాడు. ఫలితంగా గుకేశ్ ఖాతాలో 3.5 పాయింట్లు చేరాయి. పది మంది ప్లేయర్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో ఎనిమిదో స్థానంలో నిలవడం ద్వారా గుకేశ్ నాకౌట్లో అడుగుపెట్టాడు.

క్వాలిఫయింగ్ దశ ముగిసే సరికి ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ అలిరెజా ఫిరౌజా, ఉజ్బేకిస్తాన్‌కు చెందిన జవోకిర్ సిందరోవ్ చెరో 6.5 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో నిలిచారు. అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరున (6 పాయింట్లు) మూడో స్థానం దక్కించుకోగా మాగ్నస్ కార్లసన్ (నార్వే), హికారు నకమురా (అమెరికా) చెరో 5.5 పాయింట్లతో వరుసగా నాలుగో, ఐదో స్థానాల్లో నిలిచారు. జర్మనీకి చెందిన విన్సెంట్ క్రైమెర్ 4 పాయింట్లతో ఆరవ ప్లేస్ దక్కించుకున్నాడు. ఉజ్బేకిస్తాన్‌కు చెందిన నొదిర్బెక్ అబ్దుసత్తోరోవ్, గుకేశ్ చెరో 3.5 పాయింట్లతో వరుసగా ఏడు, ఎనిమిదోస్థానాల్లో నిలిచారు.

## వాణిజ్యం

# రూ.9లక్షల కోట్లు ఇన్వెస్టర్లకు లాస్!

**ముంబై, ఫిబ్రవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా ఐదో రోజూ సూచీలు భారీ నష్టాలు ఎదుర్కొన్నాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవన్న ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో కూడా అమ్మకాలు వెల్లువెత్తాయి. ఓ దశలో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ 23వేల దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1080.20 పాయింట్ల నష్టంతో 76,293.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 309.80 పాయింట్లు నష్టపోయి 23,071.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 60పైసలు పెరిగి రూ.86.85 వద్ద ముగిసింది. ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లోనే ముగిసాయి. జొమాటో, టాటా స్టీల్, టాటామోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్‌ఇలో నమో దిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9 లక్షల కోట్లు లావిరైరూ.408 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద కొన సాగింది. స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధించడంతో పాటు రానున్న రెండ్రోజుల్లో తమపై సుంకాలువేస్తున్న వారిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వాణిజ్య భయాలను పెంచుతున్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొన సాగుతున్నాయి. ఫిబ్రవరి 10న కూడా రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయంగా రూపాయి మరింత బలహీన పడుతుండడం కూడా విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.




## రాబడులపై భయాలు వద్దు: రాధికా గుప్తా

**ముంబై, ఫిబ్రవరి 11:** అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాల నడుమ స్టాక్ మార్కెట్లు గత కొన్ని రోజులుగా వరుసగా నష్టాల్లోకి జారుకుంటున్నాయి. దీంతో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సిప్‌ల రాబడులపై ఇన్వెస్టర్లలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా ఇన్వెస్టర్లకు కొన్ని విలువైన సూచనలు చేశారు. సిస్టమాటిక్ వెస్ట్‌మెంట్‌ప్లాన్‌లపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. మిడ్, స్మాల్ క్యాప్ సిప్‌లకు కేటాయింపుల్లో సమతౌల్యం పాటించాలని ఎక్స్ వేదికగా ఆమె సూచించారు. మిడ్, స్మాల్ క్యాప్ సిప్‌లలో పెట్టుబడి పెట్టేవారు ముఖ్యంగా ఈ కింద విషయాలను గుర్తుంచుకోవాలని రాధికా గుప్తా తెలిపారు. అందులో మొదటిది మిడ్, స్మాల్‌క్యాప్ సిప్‌లలో అనుగుణంగా ముఖ్యమన్నారు. మొత్తం పెట్టుబడుల్లో 30శాతం ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లలో పెట్టాలని సూచించింది. మార్కెట్లలో ఉంటే అస్థిరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుప్త అన్నారు. దీనికోసం ఓ ఉదాహరణను తెలిపారు. 2006 నుంచి 2013 వరకు రాబడుల్ని ఓసారి గుర్తించేంత ఆసక్తికరమైన రిటర్నులు ఉండవు. స్వల్పకాలంలో వచ్చేమార్కెట్ భయాలను పట్టించుకోవద్దని రాధిక.. సిప్‌లలో లాభాలు రావాలంటే దీర్ఘకాలం మదుపు చేయాలని సూచించారు. ఈ విషయంతో ఎవరూ రావాలంటే దీర్ఘకాలం మదుపు లాభాలు రావాలంటే ఈ విషయంతో ఎవరూ విభేదించలేరు. సిప్‌లలో మంచి రాబడులు రావాలంటే కనీసం 10 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువసంవత్సరాలు సహనంతో వేచిఉండాలి. మానుగత పెట్టుబడుల ప్రణాళిక అనేది సామాన్యులకు ఓ సాధారణ పొదుపు పెట్టుబడి సాధనం అని గుప్త అన్నారు. క్రమశిక్షణతో కూడిన ఈ దీర్ఘకాలిక వ్యూహాలపై దృష్టిసారిం చాలన్నారు. స్వల్పకాలిక ఆందోళనలతో భయపడుతున్నారు.



## రూ.2,600 కోట్ల ఐపిఒకు సడెన్ బ్రేక్..

**ముంబై, ఫిబ్రవరి 11:** ఇటీవలి కాలంలో ఐపీవోల మార్కెట్లో వస్తున్న కంపెనీల సంఖ్య కొంత నెమ్మదించింది. థర్డ్ పార్టీ లాజిస్టిక్స్ ప్రొవైడింగ్ కంపెనీ ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ త్వరలోనే దేశీయ స్టాక్ మార్కెట్లోకి తన ఐపీవోను తీసుకురావాలని ప్లాన్ చేసిన కంపెనీ, అకస్మాత్తుగా యూటర్న్ తీసుకుంది. కంపెనీ తన ఐపీవో ప్రణాళికను వెనక్కి తీసుకోవటంతో పాటు దాదాపు కంపెనీ నుంచి 500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి కంపెనీ ఐపీవో కోసం దరఖాస్తుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి డిసెంబర్ 2024లోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ తన ఖర్చులను తగ్గించుకోవటానికి ముఖ్య ప్రాధాన్యతను ఇవ్వటంతోనే ఐపీవోకు బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. కానీ కంపెనీ ఇందులో భాగంగా దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తోందని వెల్లడైంది. ఈ క్రమంలోనే కంపెనీహెచ్‌ఆర్ ఉద్యోగులకు ఫోన్ చేసి రాజీనామా చేయమని కోరినట్లు తేలింది. గురుగ్రామ్ కేంద్రంగా పని చేస్తున్న కంపెనీ తన ఐపీవో ప్రణాళికలో భాగంగా మూలధన అవసరాల కోసం దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2,600 కోట్లను సమీకరించేందుకు ఐపీవోను ఫ్లోట్ చేసే ప్రణాళికతో ముందుకు వచ్చింది. కంపెనీ వ్యాపారం



ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ దేశంలో 3,000కి పైగా పిన్ కోడ్‌లను, 1,000 డెలివరీ సెంటర్లను మూసివేసిన సంగతి తెలిసిందే. కంపెనీ 20ప్రధానకేంద్రాల మూసివేత ప్రక్రియ కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా 27,000 కంటే ఎక్కువ పిన్‌కోడ్‌లకు డెలివరీలు చేయగలమని కంపెనీ చెబుతోంది. దీని ద్వారా జనాభాలోదాదాపు 97శాతం మందికిసేవలను అందిస్తున్నట్లు ఈలాజిస్టిక్స్ చెబుతోంది. దేశంలో ఇ-కామర్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ కంపెనీ సేవలకు డిమాండ్ పెరిగింది. వాస్తవానికి కంపెనీ 2022లో కూడా రూ.4860 కోట్ల ఐపీవోను ప్రారంభించటానికి సెబీ నుంచి అనుమతి పొందింది.

## పిఎఫ్ వడ్డీరేట్లపై కీలక సమీక్ష

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు గుడ్‌న్యూస్. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రావిడెంట్ ఫండ్ వడ్డీరేటు పెంపుపై ఫిబ్రవరి 28న జరగనున్న ఇపిఎఫ్ఒ బోర్డు సమావేశంలో చర్చించనున్నారు. మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. 2025 బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అనేక ప్రకటనలు, హామీలు ఇచ్చింది. వీటిలో ముఖ్యమైంది రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై పన్ను మినహాయింపు. ఇప్పుడు ప్రభుత్వం త్వరలోనే ఉద్యోగస్థులైన మధ్యతరగతి వారికి మరో గుడ్‌న్యూస్ చెప్పనుంది. పిఎఫ్ వడ్డీరేటును ప్రభుత్వం పెంచుతున్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడంపై ఫోకస్ పెట్టింది. డిమాండ్, వినియోగాన్ని పెంచడం అవసరం ఉంటుంది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచిన తర్వాత ఇప్పుడు పిఎఫ్ వడ్డీరేటును పెంచడాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది. దీని వల్ల మధ్య తరగతి ఉద్యోగుల పిఎఫ్ పొదుపుపై ఎక్కువ రాబడి వస్తుంది. దీంతో వారు ఇతర ఖర్చులను కూడా పెంచుకోవచ్చు.



## రూ.6వేల కోట్లతో 'అదానీ హెల్త్ సిటీస్'

**ముంబై, ఫిబ్రవరి 11:** అదానీ గ్రూప్ రూ.6,000 కోట్లతో మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ముంబయి, అహ్మదాబాద్‌లో రెండు అత్యాధునిక 1,000 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు అదానీ గ్రూప్ ప్రదర్శన. మాయో క్లినిక్ సహకారం తీసుకోబోతున్నట్లు చెప్పింది. అన్ని సామాజిక ఆర్థిక నేపథ్యాలు కలిగిన ప్రజలకు సరసమైన, ప్రపంచ స్థాయి వైద్యాన్ని అందించే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేసింది. అదానీ హెల్త్ సిటీస్‌గా పిలుస్తున్న ఈ రెండు ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపస్‌లో 150 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 80 మందికి పైగా రెసిడెంట్ డాక్టర్లు, 40 మందికి పైగా ఫెలోషిప్ డాక్టర్లు పని చేస్తున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్యాంపస్‌లో మెడికల్ కాలేజీలతో సహా అధు నాతన వైద్య సదుపాయాలు అందిస్తారని తెలి పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయో మెడికల్ ఇన్ఫర్మేటిక్స్, వైద్య రీసెర్చ్ వంటి అత్యాధునిక రంగాలపై దృష్టి సారించే ట్రాన్సి షనల్ కేర్ యూనిట్లు, రీసెర్చ్ సెంటర్లు కూడా ఈ క్యాంపస్‌లో ఉంటాయని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధిని అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ. మాయో క్లినిక్తో తమ భాగస్వామ్యం దేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను పెంచడానికి సహాయపడుతుంది. అదానీ హెల్త్ సిటీస్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడానికి రూపొందించబడుతుందని చెప్పారు. అధిక నాణ్యత కలిగిన ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా పెట్టుకున్నట్లు చెప్పారు.



## 10వేల కాగ్నిజెంట్ ఉద్యోగులు రాజీనామా

**ముంబై, ఫిబ్రవరి 11:** కరోనా లాక్ డౌన్ సమయంలో ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఈ ఉద్యోగాల కోత ఐటి పరిశ్రమను కూడా తాకింది. పరిస్థితులు కోవిడ్‌నుండి సాధారణ స్థాయికి వచ్చాక కూడా ఉద్యోగాల కోతలు వెంటాడుతూనే ఉన్నాయని తెలుస్తుంది. అంతేకాదు మరోవైపు గతఏడాది కాలంలో కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో 10,000మందికి పైగా ఉద్యోగులు వారి ఉద్యోగాలకు రాజీనామా చేసినట్లు వెల్లడైంది. నివేదిక ప్రకారం, అమెరికాకు చెందిన కాగ్నిజెంట్ టెక్నా లజీ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీని విడిచి పెట్టిన ఉద్యోగుల సంఖ్య 10,700 అని తెలిపింది. మరోవైపు కాగ్నిజెంట్ ఉద్యోగుల సంఖ్యను పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి కాగ్నిజెంట్ ఈ సంవత్సరం అంతా కొత్త ఉద్యోగులను నియమించుకుంటుందని ఓ ముఖ్య ఆర్థిక అధికారి తెలిపారు. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,36,800. గత 12 నెలల్లో పోల్చి చూస్తే కాగ్నిజెంట్ నుండి రాజీనామా చేసిన వారి సంఖ్య 15.9శాతం. అంతేకాదు కంపెనీ యుటిలైజేషన్ రేటు 2శాతం పాయింట్లు తగ్గి 82శాతానికి చేరుకుంది. అయితే, 2024 అంతటా యుటిలైజేషన్ మెరుగుదలలు బలంగా ఉన్నాయని యాజమాన్యం హైలైట్ చేసింది. కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ మాట్లాడుతూ, గతంలో కంపెనీని విడిచి పెట్టిన చాలా మంది ఉద్యోగులు తిరిగి కంపెనీకి వస్తున్నారని అన్నారు. గత ఏడాది 2024లోనే కాగ్నిజెంట్‌ను విడిచి పెట్టిన దాదాపు 13,000 మంది ఉద్యోగులు తిరిగి కంపెనీలో చేరారని ఆయన పేర్కొన్నారు. మరో 10,000 మంది కాగ్నిజెంట్‌లో మళ్ళీ చేరడానికి ఆసక్తిగా ఉన్నారని ఆయన చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14